
అందరికీ విద్య
భౌగోళిక పర్యవేక్షణా నివేదిక

2012

అందరికీ విద్య



# యువత మరియు నైపుణ్యాలు
## విద్యను పనికి ఉపయోగించడం







సారాంశము

UNESCO
United Nations
Educational, Scientific and
Cultural Organization

# యువత మరియు నైపుణ్యాలు
## పనికి విద్యను ఉపయోగించడం

# సారాంశము

United Nations
Educational, Scientific and
Cultural Organization

యునెస్కో
ప్రచురణ

ఈ నివేదిక, అంతర్జాతీయ సమాజం తరఫున యునెస్కో ఏర్పాటు చేసిన ఒక స్వతంత్ర ప్రతిపత్తి గలిగిన సంస్థచే ప్రచురితమైన అంతర్జాతీయ ప్రచురణ. ఇది, వివిధ సంస్థల సభ్యులు, ప్రభుత్వాలు, చాలామంది ఇతర వ్యక్తులు కలసి సమన్వయంతో కూర్చిన ఒక ఉత్పాదన.

ఈ నివేదిక తయారీకోసం నియమితులైన హోదాలు మరియు ఈ ప్రచురణలోని ప్రదర్శిత రచనా వస్తువులు, యునెస్కో ద్వారా గానీ, తరఫున గానీ, ఏదేశముయొక్క న్యాయపరమైన స్థితికి గానీ, ప్రాంతపరమైన, నగర సంబంధిత లేదా అధికార సంబంధిత విధానాలకుగానీ, పరిధి పరిమితులకు లేదా ఎల్లలు లేదా సరిహద్దు పరిమితులకు గానీ ప్రభావితమైనట్టివి కావు.

ఈ నివేదిక యందు వెలిబుచ్చిన అభిప్రాయాలకు గానీ, వాస్తవ చిత్రణకు గానీ, ఎంచుకొన్న విధానాలకు గానీ 'అందరికీ విద్య భౌగోళిక పర్యవేక్షణా నివేదిక' తయారీ బృందమే పూర్తి బాధ్యత వహిస్తుంది, అంతే తప్ప, వాటితో యునెస్కో తప్పనిసరిగా ఏకీభవించాలని నియమమేమీ లేదు. ఈ నివేదికలో వెలిబుచ్చిన అభిప్రాయాలకూ, పేర్కొన్న ఆలోచనలకూ ఆ సంస్థ నిర్దేశకులే పూర్తి జవాబుదారీ వహిస్తారు.

**అందరికీ విద్య భౌగోళిక పర్యవేక్షణా నివేదిక తయారీ బృందము**

నిర్దేశకులు: పౌలిన్ రోజ్

క్వామె అక్యీమ్ పాంగ్, మనోస్ అంటోనినిస్, మాడలీన్ బ్యారీ, నికోల్ బెల్లా, స్టువార్ట్ కామెరాన్, ఎరిన్ చెమెరీ, డివెడెరిక్ డి జోన్స్, మార్కోస్ డెల్ప్రాటో, హన్స్ బోట్స్నెన్ ఏఇడె, జోఅన్నా హర్మా, ఆండ్ర్యూ జాన్సన్, లీనా క్రిచెవ్స్కీ, ఫ్రాంకోయిస్ లెక్లెర్క్, ఎలిస్ లిగాల్ట్, లీలా లూపిస్, అలస్టర్ మక్ విలియం, పాట్రిక్ మోన్ట్ జోరైడ్స్, కరెన్ మూరే, క్లాడిన్ ముకిజ్వా, జుడిత్ రంద్రియానా తొయావినా, కాట్ రెడ్మన్, మరియా రోజ్నోవ్ –పెటిట్, మరిసోల్ సంజైన్స్, మార్టినా సిమేటి, ఆస్మా జుబైరి.

అందరికీ విద్య భౌగోళిక పర్యవేక్షణా నివేదిక ఒక స్వతంత్ర వార్షిక ప్రచురణ. ఇది యునెస్కో ద్వారా మద్దతు నివ్వబడి సానుకూలపరచబడింది.

ఈ నివేదిక గురించి మరింత సమాచారమునకై సంప్రదించండి:
అందరికీ విద్య భౌగోళిక పర్యవేక్షణా నివేదిక తయారీ బృందము
కేరాఫ్ యునెస్కో , 7, ప్లేస్ డి ఫోన్టినోయ్
75352 పారిస్ 07 ఎస్ పి, ఫ్రాన్స్
ఇ మెయిల్: efareport@unesco.org
ఫోన్: +33 1 45 68 07 41
www.efareport.unesco.org

గత ఇఎఫ్ ఎ భౌగోళిక పర్యవేక్షణా నివేదికలు
2011. ది హిడన్ క్రైసిస్: ఆర్మ్డ్ కాన్ఫ్లిక్ట్ అండ్ ఎజుకేషన్
2010. రీచింగ్ ది మార్జినలైజ్డ్
2009. ఓవర్ కమింగ్ ఇనీక్వాలిటీ: వై గవర్నెన్స్ మ్యాటర్స్
2008. ఎజుకేషన్ ఫర్ ఆల్ బై 2015 – విల్ వి మేక ఇట్ ?
2007. స్ట్రాంగ్ ఫౌండేషన్స్ – అర్లీ చైల్డ్ హుడ్ కేర్ అండ్ ఎజుకేషన్
2006. లిటరసీ ఫర్ లైఫ్
2005. ఎజుకేషన్ ఫర్ ఆల్ — ది క్వాలిటీ ఇంపెరటివ్
2003/4. జెండర్ అండ్ ఎజుకేషన్ ఫర్ ఆల్ — ది లీప్ టు ఈక్వాలిటీ
2002. ఎజుకేషన్ ఫర్ ఆల్ – ఈజ్ ది వరల్డ్ ఆన్ ట్రాక్?

ముద్రణకు సంబంధించి ఏవైనా పొరపాట్లు లేదా తొలగింపులు కనిపిస్తే, వాటిని ఆన్ లైన్ www.efareport.unesco.org యందు సరిదిద్దడం జరుగుతుంది.

© UNESCO, 2012
అన్ని హక్కులూ రిజర్వు చేయబడ్డాయి
ప్రథమ ముద్రణ
ఐక్యరాజ్య సమితి విద్యా, శాస్త్రీయ మరియు సాంస్కృతిక సంస్థ,
ద్వారా 2012 లో ప్రచురితం
7, ప్లేస్ డి ఫోన్టినోయ్ 75352 పారిస్ 07 ఎస్ పి
ఇడి-2012/డబ్ల్యుఎస్/13
ఎఫ్ హెచ్ ఐ 360 ద్వారా గ్రాఫిక్ డిజైన్ చేయబడినది
ఎఫ్ హెచ్ ఐ 360 ద్వారా లే అవుట్ చేయబడినది

డేటా ప్రచురణ కేటలాగింగ్ లో లైబ్రరీ ఆఫ్ కాంగ్రెస్
డేటా అందుబాటు
యునెస్కో ద్వారా ముద్రణ కూర్పు
ISBN 978-92-3-104240-9

కవర్ ప్రదర్శితం
© యునెస్కో /సారా విల్కిన్స్

# ముందుమాట

అందరికీ విద్య భౌగోళిక పర్యవేక్షణా నివేదిక పదియవ ప్రచురణ సరయిన సమయానికి రాలేకపోయింది. యువత అందరూ తగు నేర్పులను పొందడానికి అవకాశం ఉండాలన్నది 'అందరికీ విద్య' యొక్క మూడో లక్ష్యం. ఈ లక్ష్యాన్ని త్వరితంగా చేరుకోవాలనే తాపత్రయానికి వాస్తవంగా 2000 నుంచే పదును పెట్టడం జరిగింది.

ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక మాంద్యం నిరుద్యోగంపై తీవ్ర ప్రభావాన్ని చూపింది. ప్రపంచములో ప్రతి ఎనిమిది మంది యువతలో ఒకరు పనికోసం ఎదురు చూస్తున్నారు. యువ జనాభా ఎక్కువ సంఖ్యలో ఉంది, పెరుగుతూనే ఉంది. చదువు మరియు శిక్షణ అందించే నేర్పులు మరియు కుశలతల పైననే ఇంతకు మునుపటికంటే ఇప్పుడు ఎక్కువగా యువత సంక్షేమం ఆధారపడి ఉంది. ఈ అవసరాన్ని పొందడంలో అపజయం పాలైతే, అది మానవ శక్తి మరియు ఆర్థిక వనరులనూ వృథా చేసుకోవడమే అవుతుంది. యువత కుశలతలు ఎప్పుడూ అతి ప్రాముఖ్యాన్ని పొందలేదు.

విద్య అంటే పిల్లలందరూ కేవలం బడికి హాజరయ్యేలా నిర్ధారించుకోవడం ఒక్కటే కాదు. అనువైన పనిని ఎంచుకోవడానికి యువతకు తగు అవకాశాలు ఇచ్చి, సంపాదనకు మార్గం చేస్తూ, వారి సమాజాలకూ సంఘానికీ సేవ చేసే పరిస్థితి కల్పించి, వారి స్థోమతను పెంచుతూ యువతను జీవితగమనంలో స్థిరపరచాలి అని ఈ భౌగోళిక పర్యవేక్షణా నివేదిక మనకు గుర్తుచేస్తోంది. విశాల దృక్పథంతో చూస్తే, ఇది, భౌగోళిక ఆర్థిక విధానాల్లో ప్రగతిని కోరుకొనే దేశాలలో వారి శ్రమజీవులకు సహాయం చేయడం గురించేనని అర్థమవుతుంది.

బాల్య సంరక్షణ మరియు విద్య మరియు ప్రాథమిక స్థాయిలో లింగ అసమానత్వాల తగ్గింపులో మెరుగుదలతో సహా 'అందరికీ విద్య' యొక్క ఆరు లక్ష్యాలలో గణనీయమైన ప్రగతి సాధించబడింది. అయినప్పటికీ, గడువు వ్యవధి 2015 కు ఇంకా మూడేళ్ళే ఉన్నప్పటికీ, ప్రపంచం ఇంకా ఆ గాడిలో పడలేదు. కొన్ని లక్ష్యాల విషయంలో పురోగతి తడబడుతూనే ఉంది. 2000సం. తర్వాత మొదటిసారిగా బడి బయట ఉన్న పిల్లల సంఖ్య నిలకడగా ఉంది. వయోజన విద్య మరియు విద్యలో నాణ్యత ఇప్పటికీ ఇంకా వేగం పుంజుకోవాల్సిన పరిస్థితి ఉంది.


యువత, తమకు సరిపడు నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలను సమానత్వ స్థాయిలో అందుకోవాలనే అవసరాన్ని ఇటీవలి పరిణామాలు మునుపటికంటే ఎక్కువగా సూచిస్తున్నాయి. ప్రత్యేకంగా స్వల్ప ఆదాయం గల దేశాల్లో, పట్టణ జనాభాలు వేగంగా పెరుగుతూ ఉండడం వల్ల, పేదరికం నుండి బయట పడాలంటే, యువతకు వారి పనిలో మరింత నైపుణ్యాలు అవసరమౌతున్నాయి. గ్రామీణ ప్రాంతాలలో, వాతావరణ మార్పులవల్ల వ్యవసాయక్షేత్రాలు కుంచించుకుపోవడంతో, వ్యవసాయేతర కొత్త పరిజ్ఞానాలను పొందే అవకాశాలకై యువజనులు ఎదురు చూస్తున్నారు. దాదాపు 200 మిలియన్ల యువజనులు, తమ పనిలో నైపుణ్యాన్నిపెంచుకోవడానికి, ప్రాథమిక అక్షరాస్యత మరియు సంఖ్యా నైపుణ్యాలను నేర్చుకొనేందుకై తమకు రెండో అవకాశం కావాలనే ఆసక్తిని కనబరుస్తున్నారని ఈ నివేదిక తెలియజేస్తోంది. ఈ మొత్తం వ్యవహారంలో మహిళలు మరియు పిల్లలే ఎక్కువఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

2015 నాటికి వారి అవసరాలను తీర్చుకోవడానికి మరియు ఆ తర్వాతినుండి దూసుకు వెళ్ళడానికై, నిరుద్యోగము మరియు పేదరికపు వలలో చిక్కుకొని, పురోగమన సంఖ్యలో ఉన్న యువజనులను, ఆ పిలుపుకు స్పందించేటట్లుగా చూడాల్సిన అవసరం ఉంది.  అలా ఐతేనే 2030 నాటికి మనం సార్వత్రిక ప్రాథమిక విద్యను సాధించగలుగుతాము, సాధించాలి కూడా.

విద్య పట్ల దాతల అంకితభావం క్షీణిస్తూ ఉండవచ్చు, ఇది చాలా ఆందోళనకరం కూడా. ప్రభుత్వాల బడ్జెట్లు కూడా ఒత్తిడిలోనే ఉన్నాయి. అయితే మనం మన కృషిని తగ్గించి 2000 సం. నుండీ సాధించిన ప్రయోజనాలను ఇప్పుడు పణంగా పెట్టకూడదు. ఒక మనిషి,తన జీవితకాలంలో చదువుకు వెచ్చించిన నిధులతో అంతకంటే పది నుండి పదిహేను రెట్లు ఎక్కువగా ఆర్జించగలిగాడని ఈ నివేదికలోని సాక్ష్యాలు చూపెడుతున్నాయి. ఇప్పుడు భవిష్యత్తుకు పెట్టుబడి పెట్టాల్సిన సమయం వచ్చింది.

మనం చాలా క్రియాశీలకంగా ఆలోచించి మన వద్ద ఉన్న వనరులను వినియోగించుకోవాలి. ప్రభుత్వాలు మరియు దాతలూ విద్యకు ప్రాముఖ్యత ఇవ్వడాన్ని కొనసాగించాలి. మిలియన్లకొద్దీ పిల్లలు మరియు యువజనుల జీవితాలలో నైపుణ్యాలను పెంచడానికి ఆయా దేశాలు తమ స్వంత వనరుల్ని తాము చూసుకోవాలి. నిధుల వనరుల మార్గం ఏదైనప్పటికీ, తాము అవలంబించే ప్రతి వ్యూహములోనూ అణగారిని వర్గాల వారి అవసరాలకు హెచ్చు ప్రాధాన్యత నివ్వాలి.

ప్రతి చోటా యువజనులకు అత్యంత శక్తి సామర్థ్యాలు ఉన్నాయి. ఇది ఇంకా వృద్ధి కావాలి. ఈ నివేదిక ప్రపంచవ్యాప్తంగా, పిల్లల మరియు యువజనులను విద్యావంతులను చేసి, తద్వారా వారు ఆత్మ స్థైర్యముతో తమ ఆశయాలు ఆకాంక్షలకూ అనుగుణంగా తాము ఎంచుకొన్న మార్గంలో జీవిస్తూ ప్రపంచానికి నిత్య నూతనోత్తేజాన్ని అందించగలిగేలా తోడ్పడగలదని నేను విశ్వసిస్తున్నాను.



ఇరినా బొకోవా
డైరెక్టర్-జనరల్, యునెస్కో

# ఉపోద్ఘాతము

సెనెగల్ లోని డాకర్ నందు నిర్దేశించుకొన్న అందరికీ విద్య లక్ష్యాల సాధనకు గడువు కేవలం మూడేళ్ళే ఉండడంతో, 2000 సం. లో 164 దేశాలు సంయుక్తంగా తీసుకొన్న కట్టుబాటు అమలును నిర్ధారపరచుకోవడం చాలా ముఖ్యమైన అత్యవసర అంశం అయింది. భావి అంతర్జాతీయ విద్యా లక్ష్యాల నిర్వచనాన్ని మరియు అందరు భాగస్వాములూ తాము తీసుకొన్న నిర్ణయాలకు కట్టుబడి వారు చేసిన వాగ్దానాలను నిలబెట్టుకోవాల్సిన అవసరాన్ని తెలియజేసేందుకై తగు పాఠాలను కూడా రూపొందించుకోవాల్సిన అవసరం ఉంది.

దురదృష్టవశాత్తూ, ఈ ఏడాది *అందరికీ విద్య భౌగోళిక పర్యవేక్షణా నివేదిక*, అందరికీ విద్య లక్ష్యాలలో చాలావాటి పురోగతి నత్తనడకన ఉందనీ, చాలా లక్ష్యాలను ఇంకా చేరుకోవాల్సి ఉందని మనకు తెలియజేస్తోంది. అంతటా మసక వాతావరణం ఉన్నప్పటికీ, కొన్ని అతి పేద దేశాలలోని పురోగతి, పెద్ద సంఖ్యలో పిల్లల ప్రీ స్కూల్ హాజరు, వారుప్రాథమిక విద్యను పూర్తి చేసుకొని మాధ్యమిక విద్యలోనికి అడుగు పెట్టడానికి సిద్ధంగా ఉండడంతో సహా ఇంకా ఏమేమి చేయవచ్చుననే ప్రశ్నలను మనముందు ఉంచుతోంది.

*ఈ అందరికీ విద్య భౌగోళిక పర్యవేక్షణా నివేదిక* 2012 రెండు భాగాలుగా విభజించబడింది. మొదటి భాగం, అందరికీ విద్య యొక్క ఆరు లక్ష్యాల ప్రగతి చిత్రణను మనముందు ఉంచుతూ ఆ లక్ష్యాల సాధనకై విద్యకోసం జరిగిన ఖర్చును చూపుతుంది. రెండవ భాగము, మూడవ లక్ష్యమైన, యువజనుల నైపుణ్యతా అవసరాల గురించి తీసుకోవాల్సిన శ్రద్ధ గురించి దృష్టి పెడుతుంది.

## ముఖ్యాంశాలు

- లక్ష్యం 1: *బాల్యము గురించిన శ్రద్ధలో మెరుగుదల మరియు విద్య చాలా మంద గమనముతో ఉన్నాయి.* 2010లో, ఐదేళ్ళలోపు పిల్లలలో దాదాపు 28% మంది ఎదుగుదలలేమితో బాధపడ్డారు. మరియు ప్రపంచములోని పిల్లల సంఖ్యలో సగం కంటే తక్కువ మంది పూర్వ ప్రాథమిక విద్యను అందుకోగలిగారు.

- లక్ష్యం 2: *సార్వత్రిక ప్రాథమిక విద్యలో పురోగతి నిలకడగా ఉంది.* బడి బయట ఉన్న పిల్లల సంఖ్య విశ్వ వ్యాప్తంగా 2010 లో 61 మిలియన్లకు నిలిచిపోయింది. వారిలో 100 మందికి గాను 47 మంది ఎప్పటికీ బడిలో చేరే అవకాశం లేదు.

- లక్ష్యం 3: *చాలా మంది యువజనులు పనిలో ప్రాథమిక నైపుణ్యాలు లేకుండా ఉన్నారు.* తక్కువ మరియు మధ్యరకం ఆదాయం ఉన్న 123 దేశాలలో 15 నుండి 24 ఏళ్ళమధ్య వయస్కులు ప్రతి అయిదుమందిలో ఒకరు చొప్పున దాదాపు 200 మిలియన్ల మంది కనీసం ప్రాథమిక విద్యను కూడా పూర్తి చేసుకోలేదు.

- లక్ష్యం 4 -. *వయోజన విద్య అనేది సాధించజాలని లక్ష్యంగా మిగిలి పోయింది.* 1990 మరియు 2010 మధ్యకాలంలో నిరక్షరాస్యులైన వయోజనుల సంఖ్య కేవలం 12% మాత్రమే తగ్గింది. 2010లో సుమారు 775 మిలియన్ల నిరక్షరాస్యులు ఉండగా అందులో మూడింట రెండు వంతుల మంది మహిళలే.

- లక్ష్యం 5: *లింగ వివక్ష వివిధ రూపాలను సంతరించుకొంది.* 2010 లో, ప్రాథమిక పాఠశాలల్లో ప్రతి పది మంది బాలుర సంఖ్యకూ తొమ్మిది కంటే తక్కువగా బాలికలు ఉన్న పాఠశాలలు ఇంకా పదిహేడు దేశాలలో ఉన్నాయి. తొంభై ఆరు దేశాలలో సగం కంటే ఎక్కువ సంఖ్యలోని దేశాల్లో సెకండరీ పాఠశాలల్లో లింగ సమానత్వం సాధించలేదు. ఇక్కడ బాలురు తక్కువ సంఖ్యలో ఉండడం గమనార్హం.

- లక్ష్యం 6: *నేర్చుకోవడంలో ప్రపంచవ్యాప్తంగా సాధించింది శుష్క శూన్యమే.* 250 మిలియన్లకంటే ఎక్కువ మంది పిల్లలు వారు 4 వ గ్రేడుకు చేరాల్సిన సమయానికి చదవడానికి లేదా వ్రాయడానికి చేతకాని స్థితిలో ఉంటున్నారు.



# భాగము 1. అందరికీ విద్య లక్ష్యాల పర్యవేక్షణ



**171 మిలియన్ల ఐదేళ్ళలోపు పిల్లలు 2010లో ఒక మాదిరి, లేదా తీవ్రమైన పెరుగుదల లోపానికి గురయ్యారు.**

## అందరికీ విద్య లక్ష్యాలు ఆరు

### *చిన్నారి బాల్యములో శ్రద్ధ మరియు విద్యావిషయాల విస్తరణ*

చిన్నారి బాల్యము అనేది విద్యకు సంబంధించి అంతకంటే ముందు జీవితానికి గెలుపు పునాదులు వేసుకోవాల్సిన కీలకమైన సమయము. కాబట్టి, చిన్నారి బాల్యము అనేది అందరికీ విద్యకు మరియు విశాల అభివృద్ధి అంశాలకు కేంద్ర బిందువుగా ఉండాలి.

ఆకలితో, పోషకాహార లోపముతో, లేదా అనారోగ్యముతోనున్న పిల్లలు, బాల్యము తరువాతి చదువుకూ మరియు ఉపాధికీ అవసరమైన నైపుణ్యాలను పొందలేని స్థితిలో ఉన్నారు. చిన్నారి బాల్యము మెరుగుపడుతున్నట్లుగా కొన్ని చిహ్నాలు ఉన్నాయి. అయితే కొన్ని దేశాల్లో చాలాతక్కువ స్థాయిలో ఉండగా, మరికొన్ని దేశాల్లో అంతర్జాతీయ అభివృద్ధి లక్ష్యాలను చేరుకొనగలిగేటంత వేగంగా మెరుగుదల లేదు. శిశు మరణాల్లో వార్షికతగ్గుదల రేటు 1990-2000 మధ్యలో 1.9% ఉండగా అది 2000-2010 మధ్యకాలంలో 2.5% శాతానికి పెరిగింది. పునరుత్పత్తి వయసులోఉన్న మహిళలను మరింతగా విద్యావంతులను చేస్తే, శిశుమరణాలను సగం మేర తగ్గించవచ్చునని ఇటీవలి అంచనాలు సూచిస్తున్నాయి.

1990 లో కంటే ఇప్పుడు పుట్టిన ప్రతి 100 మందిలో 3గురు అదనంగా బతగ్గలుగుతున్నారంటే అది ప్రోత్సాహకరంగా ఉన్నప్పటికీ, నేటికి కూడా 28 దేశాలలో, అందులో25 ఆఫ్రికాలోని సహారా ప్రాంతానికి చెందినవి, పుట్టిన ప్రతి 100 మందిలో10 మంది ఐదేళ్ళలోపు మరణిస్తున్నారు.

శిశు మరణాల వెనుకనున్న ముఖ్యమైన కారణం పోషకాహార లోపం కాగా, ఇది శిశువుల శారీరక అభివృద్ధినే కాక నేర్చుకొనే సామర్థ్యాన్ని కూడా దెబ్బ తీస్తోంది. గిడసబారటం లేదా వయసుకు తగ్గట్టుగా పెరగకపోవడం అనేవి పోషకాహార లోపానికి స్పష్టమైన సంకేతాలు. ప్రపంచ వ్యాప్తంగా, 2010 నాటికి 171 మిలియన్ల ఐదేళ్ళలోపు పిల్లలు ఒక మోస్తరు లేదా తీవ్ర గిడసబారుతనానికి గురయ్యారు. 2015 నాటికి, ప్రస్తుత పోకడలను బట్టి, ఎక్కువమంది అంటే 157 మిలియన్ల మంది, లేదా ప్రతి నలుగురిలో ఒకరు ఐదేళ్ళలోపు పిల్లలు గిడసబారుతనంతో బాధపడే అవకాశముంది.

గ్రామీణ ప్రాంతాల్లోని పిల్లలు మరియు పేద కుటుంబాల పిల్లలు మరింతగా పోషకాహార లోపముతో బాధపడుతున్నారు, ఎందుకంటే, పోషకాహారము అనేది కేవలం ఆహారము ఉండడం మాత్రమే గాదు. అది నిరుపేదలకు సహజంగా అందుబాటులో లేని ఆహారం, మంచి ఆరోగ్య పోషణ, నీరు మరియు పారిశుధ్య సేవలు కూడా. ఉదాహరణకు, నేపాల్ లో పెరుగుదల లేమి రేటు అత్యంత ధనిక పిల్లలలో 26% మరియు నిరుపేద పిల్లలలో 56% ఉండి, పట్టణ మరియు గ్రామీణప్రాంతాల్లో వరుసగా 27% మరియు 42% గా ఉంది. కొనసాగుతున్న ఆహారపదార్థాల ధరల అస్థిరత, వాతావరణ మార్పులు, మెరుగైన పోషకాహార తయారీలో సంక్షోభము మొదలైన పరిస్థితులు ప్రపంచములోని చాలా చోట్ల సవాళ్ళుగా ఉన్నాయి.

అయితే, రాజకీయ నిబద్ధత పోషకాహారాన్ని గణనీయంగా మెరుగుపరచగలదని పలు దేశాల పరస్పర వైరుధ్య అనుభవాలు తెలియజెబుతున్నాయి. రెండు దశాబ్దాల లోపల, తల్లులకు మెరుగైన విద్యనుఅందించడంతో పాటుగా బాలింతల మరియు పిల్లల ఆరోగ్యసేవల అందుబాటు, నీరు మరియు పారిశుధ్య సౌకర్యాల కల్పన, మరియు లక్ష్య నిర్దేశిత సామాజిక బదిలీలతోడ్పాటుతో పోషకాహార లోపానికి సంబంధించి పట్టణ మరియు గ్రామీణప్రాంతాల మధ్యగల వ్యత్యాసాన్ని బ్రెజిల్ చెరిపివేయగలిగింది. అదే సమయంలో ప్లూరినేషనల్ స్టేట్ ఆఫ్ బొలీవియా, గ్వాటెమాలా మరియు పెరూ వంటి దేశాలలో, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో వారి ఆదాయ అంచనాలకు మించి ఎక్కువ స్థాయిలో పోషకాహారలేమి రేటు అలాగే నిలిచి ఉంది.

యుక్తవయసు పిల్లలను బడికి వెళ్ళేందుకు సిద్ధం చేయాలంటే, మంచి నాణ్యత గల ప్రీ స్కూల్ కార్యక్రమాలు కూడా ఎంతో ముఖ్యం. ఆస్ట్రేలియా, ఇండియా, మొజాంబిక్, టర్కీ మరియు ఉరుగ్వే లాంటి దేశాలు పూర్వ ప్రాథమిక విద్య వల్ల స్వల్పకాలిక మరియు దీర్ఘకాలిక ప్రయోజనాలు పొందినట్లుగా వైవిధ్యమైన ఋజువులు ఉన్నాయి. అక్షరాస్యత మరియు సాంఖ్యిక నైపుణ్యాలతో ప్రారంభించి, మెరుగైన శ్రద్ధ, గట్టి ప్రయత్నాలు మరియు చొరవలు అన్నీ కలగలిసి మెరుగైన విద్యకు మరియు ఉపాధి ఫలితాలకూ దారి తీస్తాయి.

ఓ ఇ సి డి లో 2009 లో జరిగిన అంతర్జాతీయ విద్యార్థి విశ్లేషణ కార్యక్రమం పై ఇటీవలి అధ్యయన సాక్ష్యాన్నిబట్టి, 65 దేశాలపైకి,58 దేశాలలో వారి సామాజిక, ఆర్థిక నేపథ్యాన్ని లెక్కలోనికి తీసుకొన్నప్పటికీ, కనీసం ఒక ఏడాది పూర్వ ప్రాథమిక విద్యకు హాజరైన విద్యార్థులే మెరుగైన ప్రదర్శనను చూపగలిగారని తెలుస్తోంది. ఆస్ట్రేలియా,బ్రెజిల్ దేశాల్లో సామాజిక, ఆర్థిక నేపథ్యాన్ని నియంత్రించిన తర్వాత సగటు ప్రయోజనం ఒక్క ఏడాది బడికి వెళ్ళడానికి సరిసమానమని తేలింది.

1999 నుండీ, ప్రీ స్కూల్ నందు చేరుతున్న పిల్లల సంఖ్య దాదాపుగా సగం పెరిగింది. అయినప్పటికీ, ఇది ప్రతి ఇద్దరిలో ఒకరిని బడికి రానీయకుండా చేస్తుండగా, అతి పేద దేశాల్లో ప్రతి ఆరుగురిలో ఐదుమంది బడి బయటనే ఉంటున్న పరిస్థితి ఉంది. ప్రీ స్కూల్ వల్ల లబ్ధి పొందాల్సిన వారే దానిని అందుకోలేకపోతున్నారు. నైజీరియాలో అత్యంత ధనికుల్లో 20%కుటుంబాల నుండి ప్రతి ముగ్గురిలోనూ ఇద్దరు పిల్లలు ప్రీ స్కూల్ కు హాజరవుతుండగా, 20%నిరుపేద కుటుంబాల్లోని పిల్లల్లో పదిమందికి గానూ ఒకరికంటే తక్కువగా హాజరవుతున్నారు. (చిత్రం 1)

ప్రీ స్కూల్ కవరేజి తక్కువ కావడానికి ప్రధాన కారణం దానిపై ఖర్చు తక్కువగా చేయడమే. చాలా దేశాల్లోని విద్యాబడ్జెట్లలో దీనికి 10% కంటే తక్కువస్థాయిలో ఖర్చు పెడుతుండగా, పేద దేశాల్లో ఇంతకంటే కూడా చాలా తక్కువ వ్యయం చేస్తున్నారు. నేపాల్ మరియు నైజీరియాలు తమ జి ఎన్ పి లో ప్రీ స్కూల్ కోసం 0.1% ఖర్చు చేస్తుండగా, మడగాస్కర్ మరియు సెనెగల్ లు 0.02% కంటే కూడా తక్కువగా వ్యయం చేస్తున్నాయి.

ఈ విధమైన ప్రభుత్వాల తక్కువ పెట్టుబడుల పరిణామం ప్రైవేటు బడుల ప్రీ స్కూల్ లో చేరిక సగటు భాగస్వామ్యాన్ని 33% కు చేర్చింది. సిరియా అరబ్ రిపబ్లిక్ లో పూర్వ విద్యా చేరిక నిష్పత్తి 10% ఉంటే, అందులో 72% ప్రైవేటు భాగస్వామ్యంగా ఉంది. పబ్లిక్ రంగము ద్వారా డిమాండు తీరడం లేదని ఇది సూచిస్తోంది.

రుసుములు వసూలు చేసే ప్రైవేటు ప్రీ స్కూళ్ళను పెంచడం వల్ల ఎక్కువ పేద కుటుంబాలను ప్రీ స్కూల్ విద్య చేరగలుగుతుందనేది సందేహంగానే ఉంది. ఎందుకంటే, వాళ్ళ పిల్లలు ఆ ప్రీ స్కూళ్ళయందు చేరలేకపోతున్నారు.ఇండియా లోని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో గ్రామీణ ప్రాంతాల్లోని 20% అత్యంత ధనిక కుటుంబాలకు చెందిన పిల్లల ప్రీ స్కూల్ చేరిక అత్యధికంగా ఉండగా, వారిలో మూడో వంతు పిల్లలు ప్రైవేటు సంస్థల్లో చేరుతున్నారు. నిరుపేద కుటుంబాల్లోని మొత్తం పిల్లలూ ప్రభుత్వ పాఠశాలల్లోనే పూర్వప్రాథమిక విద్యను పొందుతున్నారు.

పిల్లలు ఎక్కడైతే జీవిస్తుంటారో అక్కడే నాణ్యమైన సేవలను అందుకోవాలని కూడా అనుకొంటారు. చైనా, పెరూ మరియు టాంజానియా యునైటెడ్ రిపబ్లిక్ లలోని గ్రామీణ ప్రాంతాల్లోని ప్రీస్కూల్ బడులు, పట్టణ పిల్లల బడులకంటే, కొద్దిపాటి అర్హతగల ఉపాధ్యాయులు, తక్కువ సౌకర్యాలు, తక్కువగా నేర్చుకొనే వనరులూ ఉన్నప్పటికీ, తరగతి గదులు క్రిక్కిరిసి ఉంటున్నాయి.

పిల్లలందరూ పూర్వ పాఠశాల ఫలాలను పొందాలంటే, వసతుల విస్తరణతో సహా అవి అందుబాటులో ఉండడం, ప్రీస్కూళ్ళను ప్రాథమిక పాఠశాలలతో అనుసంధానంచేసే మార్గాలను గుర్తించడం మరియు చిన్నారి బాల్యపు విస్తృత కార్యక్రమాలను ప్రీస్కూళ్ళతో సమన్వయం చేయడం వంటి సంస్కరణలు అవసరం.


చిన్న పిల్లల పరిస్థితులను మెరుగు పరచడానికి తులనాత్మక ప్రయత్నాలు చేయాల్సిన ప్రాధాన్యతను ముున్ముందు ఎత్తి చూపడానికి ఒక కొత్త సూచికను ఈ సంవత్సరం నివేదికలో అభివృద్ధి పరచడం జరిగింది. అది ఈ లక్ష్యం యొక్క ప్రగతిని మదింపు చేస్తుంది. దాని ముఖ్య భాగాలు: ఆరోగ్యము, పౌష్టికాహారము మరియు విద్య.

కొన్ని దేశాలు దాదాపు మూడు సూచికలన్నింటిమీదా మంచి స్కోరు చేయగలిగాయి ( చిలీ లాంటివి) లేదా తక్కువస్కోరు చేయగలిగాయి

**సెనెగల్ తన జి ఎస్ పి లో కేవలం 0.02% కంటే తక్కువ మొత్తాన్ని ప్రీ స్కూల్ విద్య కోసం ఖర్చు చేస్తోంది**

**చిత్రం1: ఆయా దేశాలలో పూర్వప్రాథమిక విద్య యందు గల గణనీయమైన వ్యత్యాసాలు**

36 నుండి 59 నెలల వయసులో ఉన్న పిల్లల ప్రీ స్కూల్ హాజరు రేటు; వారి ఆర్థిక స్థితి, స్థానము మరియు లింగముల ననుసరించి.




గమనిక : పూర్వ ప్రాథమిక విద్యకు మూడు దేశాల్లో అధికారిక వయో నిబంధన 3 నుండి ఐదు సంవత్సరాలు. నైజీరియాలో నిరుపేదలు 40% పట్టణ ప్రాంతాల్లో చూపబడ్డారు.
మూలము: అందరికీ విద్య భౌగోళిక పర్యవేక్షణా నివేదిక బృందపు గణనలు (20121 బహుముఖ సూచికా క్లస్టర్ సర్వే సమాచారం ఆధారితం.

**2008 మరియు 2010 ల మధ్య, సబ్-సహారన్ ఆఫ్రికా దేశాల్లో బడి బయట ఉన్న పిల్లల సంఖ్య 1.6 మిలియన్లు పెరిగింది.**

( నైజర్ వంటివి). ఇతర దేశాలు తమ సాధారణ నిర్ధారిత సూచీ స్కేలునందు ఒక కోణంలో ఒక దానికి మరోదానికీ పోల్చి చూస్తే చాలా ఎక్కువ స్కోరు లేదా చాలా తక్కువ స్కోరునూ పొంది కొన్ని ప్రత్యేక సవాళ్ళను ముందు నిలిపాయి. ఉదాహరణకు, జమైకా మరియు ఫిలిప్పైన్స్ లు రెండూ శిశు మరణాల రేటును ప్రతి వెయ్యి మంది సజీవ శిశువులకూ 30 కలిగియుండగా, వాటి విద్యా గణాంకాలు మాత్రం భిన్నంగా ఉన్నాయి. ఫిలిప్పైన్స్ నందు 3 నుండి ఏడేళ్ళలోపు పిల్లల్లో కేవలం 38% మంది ప్రీ స్కూల్ లేదా ప్రైమరీ బడుల్లో నమోదు కాగా, జమైకాలో 90 % మంది నమోదయ్యారు. ఇది, చిన్నారి బాల్యము అభివృద్ధికి సంబంధించిన అన్ని అంశాలకూ సరిసమాన ప్రాధాన్యనిచ్చే ఒక సమగ్ర విధానానికి పెట్టుబడిపెట్టాలనే ఆవశ్యకతను ఎత్తి చూపుతోంది.


## సార్వత్రిక ప్రాథమిక విద్యను సాధించడం

ప్రస్తుత పోకడలను బట్టి, సార్వత్రిక ప్రాథమిక విద్యా సాధనా(యుపి ఇ) లక్ష్యాన్ని భారీ వ్యత్యాసములో కోల్పోవడం జరుగుతోంది. 2000 సం. లో డాకర్ లో జరిగినప్రపంచ విద్యా సదస్సులో అట్టహాసంగా ప్రారంభించిన ' మరింత మంది పిల్లల్ని బడికి తీసుకురావడం' అనే గొప్ప ఆశయం మధ్యలోనే నిలిచిపోయింది. 1999 నుండి బడి బయటనే ఉంటున్నప్రాథమిక విద్యావయసులోని పిల్లల సంఖ్య 108 మిలియన్ల నుంచి 61 మిలియన్లకు పడిపోయినప్పటికీ, ఈ సాధనలో నాలుగింట మూడు వంతుల భాగం 1999-2004 మధ్యలోనే జరిగింది. 2008 మరియు 2010 మధ్యకాలంలో, పురోగతి నిలిచిపోయింది. (చిత్రం 2).

దక్షిణ మరియు పశ్చిమ ఆసియా మరియు సబ్-సహారన్ ఆఫ్రికా లు 1999లో అలాంటి స్థితినుంచే బడి బయటనే ఉంటున్న ప్రాథమిక విద్యావయసులోని దాదాపు 40 మిలియన్ల పిల్లలతో మొదలుపెట్టినప్పటికీ, చాలా విభిన్నమైన వేగముతో పురోగతిని సాధించాయి. 1999 మరియు 2008 మధ్యకాలంలో, దక్షిణ మరియు పశ్చిమ ఆసియా దేశాల్లో బడి బయటనే ఉంటున్న పిల్లల సంఖ్య 29 మిలియన్లకు పడిపోగా, సబ్-సహారన్ ఆఫ్రికా దేశాల్లో అది మరింత ముందుకు 11 మిలియన్ల స్థాయికి చేరుకొంది.

**చిత్రం 2: డకార్ సదస్సు తర్వాత బయటనే ఉంటున్న పిల్లల సంఖ్య మొదట్లో బాగాతగ్గి, తర్వాత స్థిరంగా నిలిచియుండడం**

బడి బయటనే ఉంటున్నప్రాథమిక విద్యావయసులోని పిల్లల సంఖ్య, 1993-2010




మూలం: అనెక్స్ గణాంకాల పట్టిక 5; యు ఐ ఎస్ డేటా బేస్.

2008 మరియు 2010 మధ్యకాలంలో, సబ్-సహారన్ ఆఫ్రికాలో బడి బయటనే ఉంటున్న పిల్లల సంఖ్య 1.6 మిలియన్లు పెరగగా, దక్షిణ మరియు పశ్చిమ ఆసియాలలో 0.6 మిలియన్లు తగ్గిపోయింది. ప్రస్తుతం ప్రపంచంలో బడి బయటనే ఉంటున్న పిల్లల సంఖ్యలో సగం మంది సబ్-సహారన్ ఆఫ్రికాలోనే ఉన్నారు.

సమాచారము అందుబాటులో ఉన్న దేశాలపైకి, ప్రపంచములో బడి బయటనే ఉంటున్న పిల్లల సంఖ్యలో దాదాపు సగం మంది లెక్క 12 దేశాలలోనే తేలుతుంది. జాబితాలో నైజీరియా, ప్రపంచములో బడి బయటనే ఉంటున్న ప్రతిఆరుమంది పిల్లలలో ఒకరిని కలిగి 10.5 మిలియన్లతో (చిత్రం3) అగ్ర స్థానంలో ఉంది. 2000 సం.లో అక్కడ బడి బయట ఉంటున్న పిల్లల సంఖ్యకు తోడు 2010లో మరో 3.6 మిలియన్ల మంది చేరారు. గుడ్డిలోమెల్ల అన్నట్టుగా ఇథియోపియా మరియు ఇండియాలు బడి బయట ఉంటున్న పిల్లల సంఖ్యను నాటకీయంగా తగ్గించుకోగలిగాయి. ఇండియాలో 2001లో కంటే 2008లో 18 మిలియన్ల మంది తక్కువగా బడి బయట ఉంటున్న పిల్లలు ఉన్నారు.

బడి బయట ఉంటున్న ఆ పిల్లల పైకి, కొందరు ఆలస్యంగా బడిలో చేరవచ్చు, మరికొందరు మధ్యలో బడి మానేయవచ్చు గానీ చాలామంది చేరనే చేరకపోవచ్చు. 2010లో, 47% మంది పిల్లలు బహుశ: మళ్ళీ చేరకపోవచ్చుననే తేలింది. అల్పాదాయ దేశాలలో ఈ నిష్పత్తి హెచ్చుగా ఉండి, దాదాపు57% మంది బడి బయట ఉంటున్న పిల్లలు ఎప్పటికీ బడిలో చేరనట్లు స్పష్టమైంది. వీరిలో బాలుర కంటే బాలికలే అధిక సంఖ్యాకులుగా ఉన్నారు.

2015కు కేవలం ఐదేళ్ళ ముందు, ఇరవై తొమ్మిది దేశాలు 85% కంటే తక్కువ స్థూల చేరికా నిష్పత్తిని కలిగియున్నాయి. ఈ దేశాలు నిర్ణీత గడువు లోగా సార్వత్రిక ప్రాథమిక విద్యా సాధన (యుపి ఇ) లక్ష్యాన్ని బహుశ: చేరుకోజాలవు.


2010నాటికి ప్రామాణిక బడి వయసులో ఉండి, బడిలో చేరని పిల్లలు 2015 నాటికి తమ ప్రాథమిక విద్యా చక్రాన్ని పూర్తి చేసుకోజాలరు. 2010లో, స్థూల చేరికా రేటు కంటే 80% దిగువన 70 దేశాలు ఉన్నాయి.

సరియైన వయసులో పిల్లల్ని బడిలోనికి చేర్పించి,వాళ్ళు వ్యవస్థలో సక్రమంగా పురోగమించి వారి విద్యా చక్రాన్ని పూర్తి చేసుకొనేట్లు చేయడమనేది యు పి ఇ యొక్క పెద్ద సవాలుగా ఉంది. 2005 మరియు 2010 మధ్య కుటుంబ సర్వే నిర్వహించి, ఆ గణాంకాలు కలిగియున్న ఇరవై రెండు దేశాలలో బడిలో చేరుతున్న విద్యార్థుల్లో 38% మంది నిర్ణీత బడి వయసు కంటే రెండు లేదా అంతకంటే ఎక్కువ ఏళ్ళ వయసులో చేరుతున్నారని ఈ నివేదిక యొక్క విశ్లేషణ తెలియజేస్తోంది. ఈ విశ్లేషణలో చేర్చిన సబ్ సహారన్ ఆఫ్రికా దేశాల్లో 41% మంది పిల్లలు తాము బడిలో నిర్ణీత వయసు కంటే రెండు లేదా అంతకంటే ఎక్కువ ఏళ్ళ వయసులో ప్రాథమిక విద్యాభ్యాసాన్ని ప్రారంభిస్తున్నారు.

పేద కుటుంబాలకు చెందిన ఎక్కువమంది పిల్లలు తాము బడికి చాలా దూరంగా నివాసముంటున్నందు వల్లనూ, వారి ఆరోగ్యమూ మరియు పౌష్టికాహార స్థితి అధ్వాన్నంగా ఉంటున్నందువల్లనూ, లేదా వారి తల్లిదండ్రులలో సరియైన సమయములో బడికి పంపాలనే అవగాహన లేకపోవడం వల్లనూ ఆలస్యంగా బడిలో చేరుతున్నారు. కొలంబియాలో నిరుపేద కుటుంబాల పిల్లలు 42% మంది రెండు లేదా అంతకంటే ఎక్కువ ఏళ్ళ ఆలస్యంగా చేరుతుండగా, ధనిక కుటుంబాల్లో అది 11% ఉంది.

**చిత్రం 3: నైజీరియాలో బడి బయట ఉంటున్న పిల్లల సంఖ్య ఎక్కువగానూ, పెరుగుతూనూ ఉంది**

బడి బయట ఉన్న పిల్లల రేటు మరియు ప్రాథమిక విద్య వయసులో ఉన్న పిల్లల సంఖ్య, 2001 to 2010




*గమనిక:* చూపిన వృత్తము సైజు బడి బయట ఉన్న పిల్లల సంఖ్యకు నిష్పత్తిలో ఉంది. వృత్తాలలో ఇచ్చిన సంఖ్యలు బడి బయట ఉన్న పిల్లల సంఖ్య. ఈ 2001 అంకెలు 2000నుండి తీసుకొన్నవి. ఇండియాకు తీసుకొన్న 2010 అంకెలు 2008 నుండి తీసుకొన్నవి. మూలము: యు ఐ ఎస్ డేటా బేస్.

ఆలస్యంగా చేరడం, పిల్లలు తమ విద్యాచక్రాన్ని పూర్తి చేయడాన్ని ప్రభావితం చేస్తుంది. గ్రేడు 3నాటికి, ఆలస్యంగా చేరిన పిల్లలు, సరైన వయసులో చేరిన వారికంటే నాలుగు రెట్లు అధికంగా మధ్యలో మానేస్తున్నారు.

పిల్లలు త్వరగా బడి మానివేయడానికి పేదరికము కూడా ఒక వ్యతిరేక ప్రభావిత అంశమవుతోంది. ఉగాండాలో, ధనిక వర్గాలకు చెందిన పిల్లలు ప్రతి 100 మందిలో 97 మంది ప్రాథమిక విద్యలో ప్రవేశిస్తే, 80 మంది 2006 లో చివరి గ్రేడుకు చేరుకొన్నారు; అట్టడుగు వర్గాల పిల్లలు ప్రతి 100 మందిలో 90 మంది ప్రాథమిక విద్యలో ప్రవేశిస్తే, కేవలం 49 మంది మాత్రమే చివరి గ్రేడుకు చేరుకొన్నారు.

ప్రతికూల పరిస్థితుల్లో ఉన్న పిల్లలు సరైన సమయానికి బడిలో ప్రవేశించి బడి ద్వారా పురోగతి సాధించకుండా నిరోధించే అవరోధాలను ఎదుర్కోవడానికి,వ్యవస్థీకృత సంస్కరణల అవసరం ఎంతైనా ఉంది. చాలా దేశాల్లో, తల్లిదండ్రులు తమ పిల్లలను బడిలో చేర్చేందుకు గానీ లేదా బయటికి తీసుకెళ్ళేందుకు గానీ వ్యయమే ప్రాథమిక కారణమవుతోంది. పాఠశాలల్లో రుసుములు రద్దు చేసిన ప్పటికీ, ఈ నివేదిక విశ్లేషణ ప్రకారము ఎనిమిది దేశాల్లో అధికారిక లేదా అనధికారిక రుసుములు ఇప్పటికీ దాదాపు 15% ఖర్చును మించి ఉంటున్నాయి.

ధనిక కుటుంబాలు తమ పిల్లల విద్య మరియు వారు బడికి వెళ్ళే అవకాశాల్ని మెరుగుపరచడానికి, నాణ్యమైన విద్యను అందించడానికీ గణనీయంగా ఖర్చు చేస్తున్నాయి. ప్రైవేటు స్కూళ్ళలో చేర్పించడానికీ, ప్రైవేటు ట్యూషన్లు చెప్పించడానికీ చేసే ఖర్చులు ఇందులో ఉన్నాయి. నైజీరియాలో20%బాగా ధనిక కుటుంబాలు, పేదవాళ్ళు తమ పిల్లల్ని ప్రాథమిక విద్యలో చేర్చడానికి చేస్తున్న ఖర్చుకంటే పదిరెట్లు ఎక్కువగా ఇందుకోసంఖర్చు చేస్తున్నారు. తక్కువ రుసుములు వసూలుచేసే ప్రైవేటు బడుల విద్య కూడా పేద కుటుంబాలవారికి అందుబాటులో లేనంత దూరంలో ఉంటోంది. లాగోస్ మురికివాడల్లోనిపేదలు తమ ముగ్గురు పిల్లల్ని బడికి పంపాలంటే, తమ కనీస వేతనములో46% ఖర్చు చేయాల్సి వస్తోంది. బంగ్లా దేశ్ మరియు ఈజిప్ట్ లలో, అత్యంత ధనిక కుటుంబాలు, నిరుపేద కుటుంబాలు చేస్తున్న ఖర్చుకంటే నాలుగురెట్లు ఎక్కువగా అనుబంధ ట్యూషన్లకు ఖర్చు పెడుతూ అటువంటి ట్యూషన్ల వారిని ప్రథమస్థానములో నిలుపుతున్నారు.

బడి రుసుములను రద్దు చేయడం,సార్వత్రిక ప్రాథమిక విద్యయొక్క ప్రాముఖ్యతను గుర్తించడానికి సంబంధించి మొదటి మెట్టు అయింది. అయితే, అనధికారికంగా తల్లిదండ్రులపై భారం వేయకుండా వారి ఖర్చుల నిర్వహణ కొరకు స్కూళ్ళకు గ్రాంటుల కేటాయింపు వంటి తగిన ప్రోత్సాహక చర్యలను చేపట్టడం కూడా ప్రభుత్వాలకు చాలా ముఖ్యం. తమ ఇతర ప్రాథమిక అవసరాలతో రాజీపడకుండానే, తమ స్కూలు ఖర్చులను భరించడానికి ఆర్థిక సహాయచర్యలుగా నగదు బదిలీ వంటి సాంఘిక సంరక్షణ చర్యలు చేపట్టడం వల్ల పేద కుటుంబాలకు భద్రత చేకూరుతుంది. ధనికుల్లో ప్రైవేటు స్కూళ్ళకు మరియు ట్యూషన్లకు బాగా ఎక్కువ ఖర్చు చేయగల సామర్థ్యం, అసమానతలు విస్తృతం అయ్యేందుకు దారి తీయకుండా తగు నిర్ధారిత చర్యలను చేపట్టాల్సిన అవసరం కూడా ఎంతగానో ఉంది.

**బంగ్లా దేశ్ మరియు ఈజిప్ట్ లలో, అత్యంత ధనిక కుటుంబాలు, నిరుపేద కుటుంబాలు చేస్తున్న ఖర్చుకంటే నాలుగురెట్లు ఎక్కువగా ప్రైవేటు ట్యూషన్లకు ఖర్చు పెడుతున్నారు.**

### యువజనులు మరియు పెద్ద వారిలో నేర్పులనూ మరియు జీవన నైపుణ్యాలను పెంపొందించడం

ఇటీవలి సంవత్సరాలలోని సామాజిక, ఆర్థిక సవాళ్ళు, యువతలో నేర్పుకు మరియు నైపుణ్యాల అందుబాటుకు తగిన అవకాశాలను కల్పించడం పట్ల దృష్టి సారించేలా చేశాయి. ఈ నివేదిక యొక్క విషయాంశాల విభాగము వివరించిన ప్రకారము, ఈ సవాళ్ళు ఇంతవరకూ శ్రద్ధ వహించని లక్ష్యం పట్ల ఒక విధమైన ఆతృతను వ్యక్తపరచాయి. 2000 సంవత్సరంలో అందరికీ విద్య కొరకై నిర్దేశించుకొన్న లక్ష్యాల సాధనకై ప్రారంభించిన నిబద్ధత, సందిగ్ధంలో పడకుండా చూడాల్సిన అవసరాన్ని ఇది నొక్కి చెబుతోంది.

ఉపాధికీ,పనికీ, జీవనానికీ అవసరమైన నైపుణ్యాల అభివృద్ధికి వ్యవస్థాగత సెకండరీ పాఠశాల విద్య చాలా సమర్ధవంతమైన మార్గము. ప్రపంచ వ్యాప్తంగా సెకండరీ పాఠశాలల్లో చేరే పిల్లల సంఖ్య పెరుగుతున్నప్పటికీ, అల్పాదాయదేశాలలో 2010లో దిగువ సెకండరీ పాఠశాల విద్యకు స్థూల చేరికా నిష్పత్తి కేవలం 52% మాత్రమే ఉండి, తమ జీవనాన్ని చక్కగా సాగించేందుకు అవసరమైన ప్రాథమిక నైపుణ్యాలు లేకుండానే జీవితాన్ని ఎదుర్కోవాల్సిన పరిస్థితిని మిలియన్ల కొద్దీ యువజనులకు మిగిల్చింది. ప్రపంచం మొత్తం మీద 2010 లో, 71 మిలియన్ల దిగువ సెకండరీ పాఠశాల వయసులోని యుక్తవయస్కులు బడి బయటే ఉన్నారు. ఈసంఖ్య2007 నుండీ నిలకడగానే ఉంది. బడి బయట ఉన్న యుక్తవయస్కుల్లో ప్రతి నలుగురిలోనూ ముగ్గురు దక్షిణ మరియు పశ్చిమాసియాలలో మరియు సబ్-సహారన్ ఆఫ్రికాలో నివశిస్తున్నారు.



© Giacomo Pirozzi/PANOS

1999 నాటితో పోల్చి చూస్తే, నేడు 25% ఎక్కువ మంది పిల్లలు సెకండరీ పాఠశాలల్లో ఉన్నారు. సబ్-సహారన్ ఆఫ్రికా దేశాలు ఈ వ్యవధిలో రెట్టింపు సంఖ్యలో విద్యార్థుల్ని బళ్ళలో చేర్చగలిగాయి. అయినా 2010లో మొత్తం సెకండరీ పాఠశాలల్లో చేరిక ఇంకనూ 40% నిష్పత్తితో ప్రపంచములో అతి తక్కువస్థాయిగా ఉంది.

కొందరు యువజనులు సాంకేతిక మరియు వృత్తిపరమైన విద్య ద్వారా నైపుణ్యాలను అభివృద్ధి పరచుకోగలిగారు. అటువంటి కార్యక్రమాల్లో నమోదయిన సెకండరీ పాఠశాల విద్యార్థుల నిష్పత్తి 11 %తో 1999 నుండీ ఇప్పటి వరకూ అలాగే నిలిచియుంది.

నైపుణ్యాలు బడుల్లో ఏర్పడేవి కాదు. అంతర్జాతీయ సంస్థలు నైపుణ్యాల విభాగీకరణకూ నైపుణ్యాల అభివృద్ధి కార్యక్రమాలకూ ఒక విధమైన చట్రాన్ని కలిగియున్నాయి. అయితే, డాకర్ లో అందరికీ విద్యకై లక్ష్యాలను రూపొందించుకొన్న పన్నెండేళ్ళ తర్వాత, అంతర్జాతీయ సమాజం ' సరైన జీవన నైపుణ్యాల సాధనలో సమానత్వం' (మూడోలక్ష్యం), అనే అంశము యొక్క ప్రగతి సూచికలను బట్టి పోల్చదగ్గ ప్రగతి సాధించబడలేదని అంగీకరించడానికి ఇప్పటికీ చాలా దూరంలో ఉంది. పరిస్థితిలో మార్పు రావచ్చు అనే గట్టి సంకేతాలు ఉన్నాయి. అయితే ఇటీవలి పరిణామాలు లక్ష్యం 3 ను కొలవడానికి కావలసినంత సమాచారాన్ని గడువు ముగిసే లోపు సరియైన సమయానికి ఇవ్వడం లేదు.

నైపుణ్యాల అభివృద్ధికై 2015 కు తర్వాత ఏ అంతర్జాతీయ లక్ష్యాలయినా చాలా స్పష్టంగా నిర్దేశించబడి, వాటి పురోగతికి కొలమానాల గురించి కూడా వివరంగా నిర్వచించబడాలి. ఇది, లక్ష్యం 3 ను పర్యవేక్షించే ప్రయత్నాలకు అడ్డుపడే సమస్యల నివారణకై సేకరించే సమాచారము యొక్క వాస్తవ విశ్లేషణ ఆధారితంగా ఉండాలి.

డాకర్ చర్యల ఫ్రేమ్ వర్క్ స్పష్టపరచినటువంటి కొన్నిరకాల ప్రమాదాలనుండి రక్షణకై సంబంధిత జీవన నైపుణ్యాలను యువత పెంచుకోవాల్సిన అవసరముంది. ఇటువంటి ప్రమాదాల్లో నొకటి హెచ్ఐవి మరియు ఎయిడ్స్. హెచ్ఐవి సంబంధిత పరిజ్ఞానము చాలా తక్కువగా ఉండిపోయింది. 119దేశాలలో ఇటీవలి ప్రాపంచిక అంచనాలను బట్టి 15నుండి 24 ఏళ్ళవయసు గల యువతలో కేవలం 24% యువతులు మరియు 36% యువకులే లైంగిక చర్యల ద్వారా హెచ్ ఐ వి వ్యాప్తి కాకుండా నివారించే మార్గాలను గుర్తించి, వ్యాప్తి గురించిన అపోహలను తిరస్కరించ గలుగుతున్నారు.

హెచ్ఐవి వ్యాప్తి రేటు ఎక్కువగా ఉన్నదేశాలలో కూడా హెచ్ఐవి మరియు ఎయిడ్స్ గురించిన అవగాహన తక్కువగానే ఉంది. 2007 లో దక్షిణ మరియు తూర్పు ఆఫ్రికాలోని 15 దేశాలకు చెందిన 60,000 మంది ఆరవ గ్రేడు (సుమారు 13 సం. వయసు)విద్యార్థులలో హెచ్ఐవి మరియు ఎయిడ్స్ కు సంబంధించిన పరిజ్ఞానం పై అధ్యయనం చేయడం జరిగింది. హెచ్ఐ వి అవగాహనపై ఆయా దేశాల మంత్రిత్వ శాఖలు అనుసరిస్తున్న అధికారిక పాఠ్యాంశాలపై ఈ విశ్లేషణ తన దృష్టిని సారించింది. ఆయా అధికారిక పాఠ్యాంశాల రూపకల్పన చాలా నాసి రకంగా ఉండడమే గాక వాటి అమలు కూడా అసమర్థవంతమైన రీతిలో నడచినట్లుగా ఫలితాలు సూచించాయి. సగటున 36% మంది విద్యార్థులు కనీస అవగాహన స్థాయికి చేరినట్లుగానూ,కేవలం 7% విద్యార్థులే ఆశించిన అవగాహన స్థాయికి చేరినట్లుగానూ తేలింది.

ఉదాహరణకు, సరియైన సమయములో సరియైన చర్య తీసుకోవడానికి తగ్గట్టుగా సాధికారత పొందితే తప్ప, యువత తమ ఆరోగ్యాన్నితాము రక్షించుకొని, ఇతరుల ఆరోగ్యాన్ని రక్షించడాన్ని నిర్ధారించుకోవడం వల్ల కలిగే ప్రయోజనం ఆశించినంతగా ఉండబోదు.

హెచ్ఐవి మరియు ఎయిడ్స్ కేంద్రీకృత జీవన నైపుణ్యాల విద్య, తమ ఆరోగ్యాన్ని పరిరక్షించుకొనే స్వభావమూ మరియు ప్రవర్తనలను అలవరచుకొనేట్లుగా ఉదాహరణకు లైంగిక సంబంధాలను నెలకొల్పుకొనే విషయంలో తగు విధంగా బేరసారాలాడగల సాధికారతను పొందేట్లుగా యువతను ప్రోత్సహిస్తుంది. స్థిర భాషణ, ఆత్మ గౌరవం, నిర్ణయాధికారం మరియు బేరసారాలాడగలసామర్థ్యము వంటి మానసిక మరియు పరస్పర వ్యక్తిగత నైపుణ్యాల గురించి వారితో మాట్లాడడం వల్ల ఇది సాధ్యమవుతుంది. సున్నితమైన సమస్యలను చర్చించగల మార్గాలను అనుసరించడానికి అనుమతించే జీవన నైపుణ్యాలను పరిచయంచేస్తూ, ఆరోగ్యవిద్య మరియు హెచ్ఐవి, ఎయిడ్స్ కు సంబంధించిన విస్తృత విద్యాపాఠ్యాంశాలను చేర్చడానికి ప్రయత్నించాల్సియుంది.

**119 దేశాలలో, కేవలం 24% మంది యుక్త మహిళలు మాత్రమే హెచ్ ఐ వి వ్యాప్తిని ఎలా నివారించవచ్చునో తెలిసిన వారుగా ఉన్నారు.**

### వయోజనుల నిరక్షరాస్యతను 50% కు తగ్గించడం

అక్షరాస్యత అనేది వయోజనులకు చాలా కీలకమైనది. ఇది వారికే కాదు, వారి పిల్లల సామాజిక మరియు ఆర్థిక సంక్షేమానికి కూడా. ఇంకా ఈ లక్ష్యంపై పురోగతి చాలా పరిమితంగా ఉన్నప్పటికీ, ఇందుకు ప్రభుత్వాల మరియు దాతల మధ్య గల అభిప్రాయ భేదాలు చాలా ప్రభావం చూపిస్తున్నాయి. 2010 నాటికి చదవడం లేదా వ్రాయడం చేతకాని వాళ్ళు 775 మిలియన్ల మంది ఉన్నారు. అందులో సగం మంది దక్షిణ మరియు పశ్చిమాసియా కు చెందిన వారు, ఐదో వంతు సబ్-సహారన్ ఆఫ్రికాకు చెందిన వారూ ఉన్నారు.

2005-2010మధ్యకాలానికి డేటా ఉన్న 146 దేశాలపైకి 81 దేశాలలో పురుషులకంటే మహిళలే నిరక్షరాస్యులు ఎక్కువగా ఉన్నారు. ఈ దేశాలలో 21 దేశాలు పదిమంది అక్షరాస్య పురుషులకు ఏడుకంటే తక్కువమంది అక్షరాస్య స్త్రీలతో విపరీతమైన లింగ వివక్షతను ప్రదర్శిస్తున్నాయి.

ప్రపంచవ్యాప్తంగా గతరెండు దశాబ్దాలుగా వయోజన విద్యా రేటు వృద్ధి చెందుతోంది. 1985-1994మధ్యకాలంలో అది 76%ఉండగా 2005-2010మధ్యనాటికి 84%కు చేరుకొంది. అయితే, 1998-2001 మధ్యలో వయోజన విద్యా రేటు 90%కి తక్కువగా ఉన్న నలభై మూడు దేశాలపైకీ, 2015నాటికి నిరక్షరాస్యతను 50%కు తగ్గించాలనే లక్ష్యాన్ని కేవలం మూడు దేశాలు మాత్రమే చేరుకోగలుగుతాయి. కొన్ని దేశాలయితే భారీ వ్యత్యాసముతో ఈ లక్ష్యాన్ని చేజార్చుకొంటున్నాయి. (చిత్రం 4).

మరియు మాలి లాంటి కొన్ని వెనుకటి గ్రూపులోని దేశాలు తన అక్షరాస్యతా రేటును రెట్టింపు చేసుకోవడం, మడగాస్కర్ లాంటి ఇతర దేశాలు గత దశాబ్దములో దానిని తగ్గించుకో వడం వంటి గమనించదగ్గ ప్రయోజనాలు పొందాయి.

నాలుగింట మూడొంతుల మంది నిరక్షరాస్యులైన వయోజనులు కేవలం పది దేశాల్లోనే నివశిస్తున్నారు. ప్రపంచపు మొత్తం సంఖ్యలో 37% మంది ఇండియాలోనే ఉన్నారు. గత రెండు దశాబ్దాలలో నైజీరియాలో నిరక్షరాస్య వయోజనుల సంఖ్య 10 మిలియన్లు పెరిగి మొత్తం 35 మిలియన్లకు చేరుకొంది.


ఇంతకీ ఈ సమాచారము, వాస్తవంగా ఉన్నటువంటి సమస్యను పూర్తి స్థాయిలో ప్రతిబింబింపచేస్తున్నదా అనేదే ముఖ్యమైన ప్రశ్న. వయోజనులను, మీకు చదవడం మరియు వ్రాయడం వచ్చా అని అడుగుతున్నారే తప్ప వారి సామర్థ్యాలను పరీక్షించడం లేదు. వయోజనుల నైపుణ్యాలను ప్రత్యక్షంగా పరిశీలిస్తే, అక్షరాస్యతా నైపుణ్యాలకు మించిన ప్రభావవంతమైన నైపుణ్యాలు వెలుగులోనికి వస్తున్నాయి.

పిల్లలకు చదవడం, వ్రాయడం మరియు లెక్కలు చేయడం సులువుగా రావాలంటే నాలుగు లేదా ఐదు సంవత్సరాల బడి చదువు అవసరమవుతుందనేది సర్వ సాధారణంగా అందరూ

**నాలుగింట మూడొంతుల మంది నిరక్షరాస్యులైన వయోజనులు కేవలం 10 దేశాల్లోనే నివశిస్తున్నారు**

**చిత్రం 4: చాలా దేశాలు వయోజన విద్య లక్ష్యాలను కోల్పోతున్నాయి, కొన్ని చాలా తేడాతో**

వయోజన విద్యా రేటు, 1998-2001 నుండి 2015 వరకు (గురి)




గమనిక: పట్టికలో చూపిన దేశాలు 2015 కు సాధ్యతా గురి చూపెట్టిన వయోజన అక్షరాస్యతా రేటు 1998-2001లో 10% కంటే ఎక్కువ.
వనరు/అనెక్స్, గణాంకాల పట్టిక 2; యు ఐ ఎస్ డేటా బేస్.

ఊహిస్తున్నదే. ఈ నివేదిక కోసం చేసిన కుటుంబ సర్వేల కొత్త విశ్లేషణను బట్టి చూస్తే, అల్పాదాయము, మధ్యస్థాయి ఆదాయము గల దేశాల్లో ఊహకందనంత మంది పిల్లలు అక్షరాస్యులు కాకుండానే ప్రాథమిక పాఠశాలల విద్యను పూర్తి చేస్తున్నారు. దాహరణకు ఘనాలో తమ ఆరేళ్ళ పాఠశాల విద్యను పూర్తి చేసుకొన్న 15-29 ఏళ్ళ వయసులోని సగం మంది స్త్రీలు మరియు మూడింట ఒక వంతు పురుషులు 2008 లో కనీసం ఒకటంటే ఒక వాక్యాన్ని చదవలేకపోయారు. 28% యువతులు మరియు 33% యువకులు మాత్రం ఒక వాక్యం లోని కొంత భాగాన్ని మాత్రం చదవగలిగారు. (చిత్రం 5)

ప్రజలు నివసిస్తున్న వాతావరణము, ఆ ప్రజలు అక్షరాస్యతా నైపుణ్యాలను సంపాదించుకొని వాటిని నిర్వహించుకోగల సామర్థ్యాలపై ప్రభావాన్ని చూపిస్తుంది. వయోజనుల అభ్యాసాలు, వారు ఉంటున్న వాతావరణమూ వారి నైపుణ్యాలను మలచి, అక్షరాస్యతా రేట్లలోని చాలా పెద్ద తేడాలను కూడా మరుగున పెట్టగలిగాయని జోర్డాన్, మంగోలియా, పాలస్తీన్ మరియు పెరుగ్వే దేశాలలో నిర్వహించిన అక్షరాస్యతా విశ్లేషణ మరియు పర్యవేక్షణా కార్యక్రమములో ప్రాథమికంగా గుర్తించబడింది.

**60 దేశాలలో బాలికలు ప్రాథమిక విద్యలో ప్రతికూలతను ఎదుర్కొంటున్నారు**

అధికాదాయం గల దేశాల్లో సార్వత్రికంగా విస్తరించిన పాఠశాల విద్య ఉన్నత స్థాయి అక్షరాస్యతను గతంలో అప్పగించింది. ఇంకా ఈ దేశాల్లో చాలామంది, అంటే దాదాపుగా 160 మిలియన్లతో సమానమైన సంఖ్యలో ప్రతి ఐదుగురు వయోజనుల్లో ఒకరు అతి తక్కువ అక్షరాస్యతా నైపుణ్యతలు కలిగి, వ్రాయడానికి గానీ, చదవడానికి గానీ, లెక్కింపులు చేయడానికి గానీ ఉదాహరణకు ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకొనేందుకు గానీ లేదా ఔషధం డబ్బాల మీద సమాచారాన్ని తెలుసుకొనేందుకు గానీ చేతకాని స్థితిలో ఉన్నారని ప్రత్యక్ష విశ్లేషణలు సూచిస్తున్నాయి. పేదవారు, వలసదారులు మరియు మతపర మైనారిటీలతో సహా సామాజిక ప్రతికూలతల నెదుర్కొనేవారు దీనివల్ల ప్రభావితులవుతున్నారు.

చదివే మరియు వ్రాసే నైపుణ్యాలు తక్కువగా ఉన్నవారు తరచుగా చిన్నచూపుకు గురై, ఆత్మ విశ్వాసలోపముతో బాధపడుతూ ఉంటారు. ఇది వయోజన విద్యా చొరవలకు ఒక పెద్ద సవాలును విసురుతోంది. నిత్య జీవితములో లాభించేటట్లుగా తమ అక్షరాస్యతా నైపుణ్యాలను వినియోగించుకోగల కార్యక్రమాలను వారికోసం ప్రవేశపెట్టగలిగితే చిన్నచూపును తప్పించుకొని వారి భాగస్వామ్యాన్ని పంచే వీలు ఉంటుంది. ఈ సమస్యను పరిష్కరించడానికి అత్యున్నత స్థాయి దీర్ఘకాలిక రాజకీయ నిబద్ధత, పొందికైన విధాన దృష్టి, సమృద్ధి అయినవనరుల వెన్నుదన్ను అవసరమవుతాయి.

### *లింగ సామ్యము మరియు సమానత్వాన్ని సాధించడం*

విద్య విషయంలో లింగ సామ్యము మరియు లింగ సమానత్వము ఒక మానవ హక్కునూ అదేవిధంగా ఇతర సామాజిక,ఆర్థిక ప్రయోజనాలను మెరుగుపరచుకోగల పొందగల ముఖ్యమైన అవకాశాన్నీ కల్పిస్తుంది. ప్రాథమిక పాఠశాలల చేరికల్లో లింగ భేదాన్ని కుదించగలగడం 2000 సంవత్సరం నుండీ అందరికీ విద్య సాధించిన విజయాల్లో ఒకటి. అయినప్పటికీ,ఇంకా చాలా దేశాలు తమ ప్రాథమిక మరియు సెకండరీ పాఠశాలల్లో లింగ సామ్యమును 2015 నాటికి కూడా సాధించజాలని ప్రమాదంలో ఉంటున్నాయి. విద్యావకాశాలు మరియు ప్రయోజనాలలో లింగ సమానత్వాన్ని నిర్ధారపరచుకోవడానికి ఇంకా చాలా చేయాల్సియుంది.


అరవై ఎనిమిది దేశాలు ప్రాథమిక విద్యలో ఇంకా జెండర్ సామ్యమును సాధించలేదు; వాటిలోని అరవై దేశాల్లో బాలికలు ఎక్కువ ప్రతికూలమైన పరిస్థితిలో ఉన్నారు. ఇథియోపియా మరియు సెనెగల్ దేశాలు ఇందులో అద్భుతమైన పురోగమనం సాధించగా, అంగోలా మరియు ఎరిత్రియా లతో సహా ఇతర దేశాలు తిరోగమనం వైపు వెళ్ళాయి.

బాలికలు అత్యంత ప్రతికూలతను ఎదుర్కొంటున్న లేదా జెండర్ సామ్య సూచీ 0.70కి దిగువన దేశాల సంఖ్య 1990లో 16 ఉండగా 2000 నాటికి పదకొండుకు పడిపోయి 2010 నాటికి కేవలం ఆఫ్ఘనిస్థాన్ ఒకటే నిలిచిపోయింది (చిత్రం 6). ర్యాంకింగ్ లో అట్టడుగు స్థానంలో ఉన్నప్పటికీ, ఇటీవలి సంవత్సరాల్లో ఆఫ్ఘనిస్థాన్ గొప్ప ప్రగతిని సాధించింది.

జెండర్ సామ్యములో తీవ్ర ప్రతికూలతగా భావించబడే సూచీ <0.90 కూడా పదేళ్ళ క్రితంకంటే తక్కువే. 1999 మరియు 2010 ల డేటా ఉన్న 167 దేశాల పైకి, 21 సబ్-సహారన్ ఆఫ్రికా దేశాలతో సహా ముప్పై మూడు దేశాలు జెండర్ సామ్య సూచీ 0.90కి దిగువన నమోదు చేసుకొన్నాయి.

**చిత్రం 5: చాలామంది యువజనులకు, అక్షరాస్యతా నైపుణ్యాలను ఏర్పరచడానికి ఆరేళ్ళ పాఠశాల విద్య చాలదు**

అక్షరాస్యత స్థితి, ఆరేళ్ళ పాఠశాల విద్యను పూర్తి చేసుకొన్న 15 నుండి 29 ఏళ్ళ స్త్రీ పురుషులు , ఎంపిక చేసిన దేశాలు, 2005 నుండి 2011 (%)





గమనిక: అందరికీ విద్య భౌగోళిక పర్యవేక్షణా నివేదిక బృంద విశ్లేషణ (2012) నివాసిత మరియు ఆరోగ్య సర్వే డేటా ఆధారితం.

2010 నాటికి, ఈ గ్రూపులో పన్నెండు సబ్-సహారన్ ఆఫ్రికా దేశాలతో సహా కేవలం పదిహేడు దేశాలు మాత్రమే ఉండేవి. కావలసినంత పురోగతి పొంది ఇప్పుడు లింగ సామ్యాన్ని సాధించిన బురుండీ,ఇండియా మరియు ఉగాండా వంటి దేశాలు, కమ్యూనిటీలను సమూహీకరించడం ద్వారా పాఠశాలల్లో బాలికల భాగస్వామ్యాన్ని మెరుగుపరచడం, బాలికలకు ఆర్థిక తోడ్పాటును లక్ష్యంగా చేసుకోవడం, లింగ వివక్షకు తావులేని సున్నితాంశాల బోధనా పద్ధతులు మరియు సామగ్రి వాడకాన్ని నిర్ధారపరచు కోవడం మరియు రక్షిత ఆరోగ్యకర పాఠశాల వాతావరణాన్ని కల్పించడం వంటి వ్యూహాలను అమలు చేసి ఇంకా ఏమి చేయవచ్చునో చూపగలిగాయి.

జెండర్ సామ్యమును సాధించాలంటే, బాలికల చేర్పు తక్కువగా ఉండడానికి గల కారణాలను అర్థం చేసుకోవడం అవసరం.

ప్రాథమిక పాఠశాలలో చేరాలంటే బాలికలు, బాలుర కంటే చాలా ఎక్కువ అడ్డంకులను ఎదుర్కొంటున్నారనీ, అయితే ఒకసారి చేరితే మాత్రం దానిని పూర్తి చేసేందుకు బాలురితో సమానమైన అవకాశాలున్నాయనీ ఈ నివేదిక కొరకు తొమ్మిది దేశాలలో నిర్వహించిన కుటుంబ సర్వే విశ్లేషణ చెబుతోంది. ఉదాహరణకు, గినియాలో నిరుపేద కుటుంబాలకు చెందిన వందమంది బాలికలు ప్రాథమిక పాఠశాలలో చేరితే, ప్రాథమిక విద్య చివరిదాకా బాలురు 52 మంది చేరుకుంటే, బాలికలు 40 మంది చేరగలుగుతున్నారు. చాలా మటుకు కుటుంబములోని మొదటి పిల్లలు మొదటగా బడిలో చేరడం ప్రారంభించడమే: పేద కుటుంబాల్లో 100 మంది బాలికలకు గాను 44 మంది బడిలో చేరుతున్నారు, బాలురైతే 57 మంది చేరుతున్నారు.

**చిత్రం6: జెండర్ వివక్షతను తగ్గించుటలో పురోగతి ఉన్నప్పటికీ, బడికి వెళ్ళేందుకు బాలికలు ఇంకా పెద్ద అడ్డంకులను ఎదుర్కొంటున్నారు.**
స్థూల చేరికా నిష్పత్తి యొక్క జెండర్ సామ్య సూచీ , ఆ సూచీతో దేశాలు 1990లో 0.90కి దిగువన; 1990 నుండి 2000 మరియు 2000 నుండి 2010.




గమనిక: 1990,2000 మరియు 2010ల డేటా కలిగియున్న దేశాలను మాత్రమే గుర్తించడం జరిగింది. ఏదేని ఒక్క సంవత్సరానికి సమాచారం లేకపోయినా తర్వాతి లేదా వెనుకటి రెండేళ్ళ డేటాతో పోల్చడం జరిగింది. ఆఫ్ఘనిస్థాన్ మరియు ఒమెన్ లను మినహాయించడమైనది. ఎందుకంటే అవి వ్యతిరేక పోకడలను అనుభవించాయి. మూలం/ఐ ఎం ఎస్ డేటా బేస్.

**మాధ్యమిక బడుల్లో లింగ తారతమ్యాలున్న సగం దేశాల్లో బాలికలకంటే బాలురే కొద్దిమంది బడిలో ఉన్నారు**

తొంభై ఏడు దేశాల్లో దాదాపు సగం దేశాలు సెకండరీ విద్య స్థాయిలో లింగ వివక్షతను కలిగియుంటూ బాలికలకంటే కొద్దిమంది బాలురు బడిలో ఉంటున్నారు. ఈ దేశాలు కొంతవరకూ ధనిక దేశాలయినందువల్ల మొత్తం మీద ఎక్కువ చేరికలు ఉంటున్నాయి. అవి లాటిన్ అమెరికా మరియు కరీబియన్, తూర్పుఆసియా మరియు పసిఫిక్ దేశాలు. అయితే మూడు అల్పాదాయ దేశాలు కూడా ఇందులో ఉన్నాయి. అక్కడ బాలురు ప్రతికూల పరిస్థితుల్లో ఉన్నారు. అవి : బంగ్లా దేశ్, మియన్మార్ మరియు రువాండా.

లాటిన్ అమెరికా మరియు కరీబియన్ లలో చూస్తున్నట్లుగా బాలురను బడినుండి బయటకు పంపేసే ప్రధాన కారణాలుగా పేదరికము మరియు లేబర్ మార్కెట్లు లాగుతుండడం అనేవి తోస్తున్నాయి. ఉదాహరణకు, హోండురస్ లో, 15 నుండి 17 ఏళ్ళ వయసు బాలురు పది మందిలో ఆరుమంది కూలిచేసే పనిలో ఉన్నారు, ఇద్దరు మాత్రమే బడిలో ఉన్నారు. గుడ్డిలో మెల్లగా పదిమంది బాలికల్లో ఇద్దరు మాత్రమే కూలిచేసే పనిలో ఉన్నారు.

ఉపాధ్యాయుల స్వభావాలతో సహా బడి వాతావరణము వల్ల కూడా బాలురు బడి మానివేయవచ్చు. నేర్చుకొనే పద్ధతుల్లో బాలురకూ మరియు బాలికలకూ మధ్య సారూప్యతల కంటే వ్యత్యాసాలు తక్కువగా ఉన్నప్పటికీ, తేడాలు ఉన్నచోట్ల బోధకులు వాటిపట్ల అవగాహన కలిగియుండి, తదనుగుణంగా వారి బోధనా మరియు విశ్లేషణా పద్ధతులను మార్చుకోవాల్సినఅవసరం ఉంది. కొన్ని సందర్భాల్లో ఏకలింగ పాఠశాలలు మరియు పనితీరు ప్రామాణిక తరగతుల నిర్వహణ అనే రెండు పద్ధతులను ప్రయత్నించడం జరిగింది కానీ అవి సరికానివిగా తేలింది.

బాలురు కూడా నేర్చుకొనే ప్రయోజనాలను పొందడంలో, ముఖ్యంగా చడవడంలో ప్రతికూలతల నెదుర్కొంటున్నారు. కాలక్రమేణా, ఈ జెండర్ వ్యత్యాసం బాలికలకు అనుకూలంగా ఎక్కువవుతోంది. గణితంలో బాలురు అనుకూలతను కొనసాగిస్తున్నారు. అయితే ఈ తేడా క్రమంగా తగ్గుతోందనడానికి కొన్నినిదర్శనాలున్నాయి.

బడిలో పరస్పరం ఒకరితో మరొకరు సమానంగా ప్రతిభను ప్రదర్శించడంలో బాలురకూ బాలికలకూ మధ్య స్వాభావికమైన తేడాలు ఏమీ లేవు. చదవడంలో తేడాలను రూపుమాపడానికి, బాలురు చక్కగా చదవడానికీ, వారికి ఇష్టమైన డిజిటల్ పాఠాలనూ, పరికరాలను అందించడం వంటి సృజనాత్మక పద్ధతులను తల్లిదండ్రులూ, ఉపాధ్యాయులూ, విధాన నిర్ణేతలూ, కనుక్కోవాల్సి యుంటుంది. గణితంలో తేడాలను మాపాలంటే, తరగతి గది బయట లింగ సమానత్వంలో, ముఖ్యంగా ఉద్యోగావకాశాలలో పురోగతి ఈ జెండర్ వ్యత్యాసాలను తగ్గించడంలో ప్రధాన పాత్ర వహించగలదు.

## విద్యలో నాణ్యత మెరుగుదల


ప్రపంచములో ఉన్న650 మిలియన్ల ప్రాథమిక పాఠశాల వయసు పిల్లల పైకి, నాలుగవ గ్రేడుకు చేరుకోని 120 మిలియన్ల మంది పిల్లలపై పడటమే కాకుండా, బడిలో ఉండీ, ప్రాథమిక పాఠాలను నేర్చుకోవడంలో కూడా విఫలమవుతున్న మరో 130 మిలియన్ల పిల్లలపై కూడా పడే గట్టి ప్రయత్నాలను చేయాల్సిన సమయం ఇది.

నేర్చుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను పొందడంలో

అసమానత లను విశ్లేషించే పోకడలు, వాటిని నడిపే పద్ధతులూ, పేదరికపు నేపధ్యాలు గల పిల్లలు అడ్డంకులను ఎదుర్కొనే ధైర్యాన్ని ప్రదర్శించే విధంగా ప్రభుత్వ విధానాలను మలచడంలో దోహదపడగలవు. 2009 పిసా సర్వేలో పాల్గొన్నడెబ్బై నాలుగు దేశాలూ మరియు ఎకానమీలలో (చిత్రం 7).

**చిత్రం 7: నేర్చుట విద్యార్థుల శాతము మరియు సాంస్కృతిక స్థితి సామాజిక-ఆర్థిక స్థితుల వల్ల సాధనలో తేడా ఉంటుంది .**

గణితంలో 2 వ స్థాయి , అంతకంటే ఎక్కువ స్కో రింగ్ , ఆర్థిక, సామాజిక, మరియు జెండర్, 2009 PISA




గమనికలు: 2009 పి ఐ ఎస్ ఎ లో పాల్గొన్న దేశాలు, వాటిఆర్థిక స్థితులు, అజర్ బైజాన్, హిమాచల్ ప్రదేశ్, (ఇండియా) మరియు లీచెన్టెంస్టీన్ లను చేర్చలేదు. పేద/ధనిక, పీసా ఆర్థిక, సామాజిక,సాంస్కృతిక స్థితి సూచీ ప్రకారము అడుగు/పైన . మూలం:అల్టినోక్ (2012బి), 2009పీసా డేటా, వాకర్ (2011).

ఈ విశ్లేషణలో పాల్గొన్న మధ్యాదాయ దేశాల్లో విద్యార్థి పనితీరు చాలా తక్కువగా ఉంది: సగటున, కనీసం సగం మంది గణితంలో రెండో స్థాయికంటే తక్కువ స్కోరు చేశారు. అయినా, కాలక్రమేణా, కొన్ని మధ్యాదాయ దేశాలు సగటు స్కోరుల్ని పెంచుకొని నేర్చుకొనడం వల్ల కలిగే ప్రయోజనాలలో అసమానతల్ని తగ్గించుకోగలిగాయి. ఒక్కో సామాజిక-ఆర్థిక స్థితి విభాగములోనూ తక్కువ పనితీరు గలవారి శాతము బ్రెజిల్ మరియు మెక్సికోలలో 2003 మరియు 2009 మధ్యకాలంలో పడిపోయింది. ఈ కాలంలో సెకండరీ విద్య గణనీయంగా పెరగడం ప్రత్యేకంగా మనసుకు హత్తుకొనే అంశం. 1990 తర్వాతినుండి ఈ దేశాల్లో అమలు చేసిన లక్షిత సామాజిక రక్షణ విధాన నిర్ణయాలు బహుశః ప్రతికూలతల్లో ఉన్న విద్యార్థులకు ప్రయోజనం కలిగించే వనరులయ్యాయి.

నేర్చుకొనే ప్రక్రియ మెరుగుదలకు ఉపాధ్యాయులే అతి ముఖ్యమైన వనరులు. చాలా ప్రాంతాల్లో, ఉపాధ్యాయుల కొరత, ముఖ్యంగా శిక్షణ పొందిన ఉపాధ్యాయుల కొరత అందరికీ విద్య లక్ష్యాల సాధనకు ఒక పెద్ద అడ్డంకిగా మారుతోంది. 2015 నాటికి 112 దేశాలు మొత్తం 5.4 మిలియన్ల మంది ఉపాధ్యాయుల్ని నియమించుకోవాల్సిన అవసరముందని ఇటీవలి అంచనాలు సూచిస్తున్నాయి. సార్వత్రిక ప్రాథమిక విద్యను చేరుకొనేందుకు అదనంగా 2మిలియన్ల పోస్టులు, వృత్తినుండి తప్పుకొనేవారి స్థానంలో 3.4 మిలియన్ల పోస్టులూ కొత్త నియుక్తుల అవసరం ఉంది. అందరికీ విద్యను సాధించడానికై సబ్-సహారన్ ఆఫ్రికా దేశాలు మాత్రమే 2మిలియన్ల ఉపాధ్యాయులను నియమించు కోవలసిన అవసరం ఉంది.

ఎంతమంది ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఒక్కో ఉపాధ్యాయుడు ఉంటున్నాడనేది నాణ్యమైన విద్యకు ఒక కొలబద్ద. ప్రాపంచిక విద్యార్థులు/ఉపాధ్యాయుల నిష్పత్తిలో, 1999లో ఉన్న 26:1 నుండి 2010లో 24:1కి స్వల్ప తగ్గుదల కనిపిస్తోంది. సబ్-సహారన్ ఆఫ్రికాలో మరో 1.1 మిలియన్ల ఉపాధ్యాయులను కొత్తగా నియమించుకొన్నప్పటికీ, బడుల్లో విద్యార్థుల చేరికల వేగం వడిగా పుంజుకోవడం ఫలితంగా విద్యార్థులు/ఉపాధ్యాయుల నిష్పత్తి 42:1 నుండి 43:1 కి స్వల్పంగా పెరిగింది.

ప్రాథమిక విద్య సమాచారాన్ని కలిగియున్న 100 దేశాల పైకీ ముప్పై మూడు దేశాలలో 75% కంటే తక్కువగా ఉపాధ్యాయులకు జాతీయ ప్రమాణాల ప్రకారము శిక్షణ నివ్వడం జరిగింది. ఉపాధ్యాయులు వారి కార్యాన్ని సమర్థవంతంగా నిర్వహించాలంటే, వారికి అందుకు అనుగుణమైన శిక్షణ నివ్వాల్సిన అవసరం ఉంటుంది. ప్రపంచములోని అతి పేద దేశాలలోని విద్యార్థులు ఏళ్ళకొద్దీ బడుల్లో గడిపినా, కనీసం ఒక్క పదాన్ని చదవడం కూడా నేర్చుకోలేకుండా ఉంటున్నారని విశ్లేషణలు తెలియజేస్తున్నాయి. మాలీలో, ఉదాహరణకు, గ్రేడు 2 లోని పదిమంది విద్యార్థుల్లో ఎనిమిది మంది తమ జాతీయ భాషలో కనీసం ఒక్క పదాన్నికూడా చదవలేక పోతున్నారు. సంభ్రమానికి గురిచేసే ఇలాంటి ఫలితాలు, తాము ఎలాంటి శిక్షణ పొందారో, తరగతి గదిలోకి ప్రవేశించేముందు వాళ్ళకు ఎటువంటి మద్దతు లభిస్తున్నదోనని ఉపాధ్యాయులను వేలెత్తి చూపించేలా చేస్తున్నాయి.

ఉపాధ్యాయులు బోధనా కళాశాలల్లోనికి చేరేముందు వారికి ఆయా విషయాల మీద పరిజ్ఞానం ఉండకపోవచ్చు కాబట్టి, వారికి అందించే కోర్సులు తరచుగా, ఎలా సమర్థవంతంగా బోధించాలి అనే దానిమీద కాకుండా, ఉపాధ్యాయులు తమ విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించు కోవడానికి సంబంధించే ఎక్కువగా దృష్టి కేంద్రీకరిస్తుంటాయి. దీనితో పాటు, ఉపాధ్యాయులు తరగతి గదికి చేరుకోగానే, వారి వృత్తిపరమైన అభివృద్ధి ఆగిపోతున్నది.

తొలి గ్రేడ్ల లో బోధనా పద్ధతిని పటిష్టపరచడానికి ప్రభుత్వాలు క్రియాశీలక చర్యలను తీసుకోవాలి. సమర్థవంతమైన తరగతి గది బోధన నైపుణ్యాలను మరింతగా పెంచేందుకు, సేవకు ముందు శిక్షణను అందించే పద్ధతులను విస్తృతపరచాలి. సేవ చేసే సమయములోని శిక్షణా కార్యక్రమాలు, వాటి ద్వారా పొందిన పరిజ్ఞానాన్ని, తరగతి గది అభ్యాసాలకు మార్పుచేసే మెరుగైన ప్రక్రియల వైపు ఉపాధ్యాయులను మరింతగా పురిగొల్పగలుగు తాయి. సూచనా సామగ్రిని మెరుగుపరచడం లాంటి ఇతర కార్యక్రమాలను శిక్షణతో పాటుగా కలిపి అందించడం వల్ల గమనించదగ్గ ప్రయోజనాలు కలుగుతాయి.

### అందరికీ విద్య అభివృద్ధి సూచీ

అందరికీ విద్య అభివృద్ధి సూచీ, 'అందరికీ విద్య' వైపు జరుగుతున్న జాతీయ విద్యా పద్ధతుల గురించిన మొత్తము పురోగతి మీద ఒక సంక్షిప్త వివరణనిస్తుంది. డాకర్ నందు ప్రపంచ విద్యా సదస్సు జరిగిన నాటి నుండి విద్యాభివృద్ధి సూచీని గమనించడానికి యాభై రెండు దేశాల ఉప సంఘటనకు సాధ్యపడింది. 1999 మరియు 2010 మధ్య కాలం లో యాభై రెండు దేశాల పైకీ నలభై ఒక్క దేశాల్లో విద్యాభివృద్ధి సూచీ మెరుగుపడింది. ఇథియోపియా మరియు మొజాంబిక్ లు గొప్ప పెరుగుదలలను నమోదు చేసుకోవడంతో పన్నెండు సబ్-సహారన్ ఆఫ్రికా దేశాల గ్రూపునందు ఒక ప్రత్యేక భారీ పెరుగుదల చోటు చేసుకొంది.

'అందరికీ విద్య' కోసం ఒక దేశం చేస్తున్న కృషిలోని వ్యత్యాసాలను అలాంటి స్కోరులు మరుగున పెట్టగలుగుతాయి. ఉదాహరణకు కొలంబియా మరియు తునీషియాలు, అలాంటి విద్యాభివృద్ధి సూచీనే కలిగిఉన్నాయి. తునీషియా అధిక ప్రాథమిక చేరికలు మరియు స్థిరత్వ రేట్లతో ఉంది, అయితే వయోజన అక్షరాస్యతా రేటు తక్కువగా ఉంది. కొలంబియా ఎంతో ఎక్కువ వయోజన అక్షరాస్యతా రేటుతో ఉన్నా, ప్రాథమిక విద్యలో సవరించిన స్థిర చేరికా నిష్పత్తిలో తక్కువగానూ మరియు ప్రత్యేకించి తక్కువ నిలకడ రేటుతోనూ ఉంది. తునీషియా యొక్క తక్కువ వయోజన అక్షరాస్యత రేటు, తప్పనిసరిగా ప్రస్తుత ప్రయత్నాలనే పరిస్థితిని ప్రతిబింబించాలని లేదు కానీ చారిత్రిక పారంపర్యతను ప్రతిబింబిస్తోంది. అదే సమయం లో ప్రాథమిక పాఠశాల వయసు పిల్లలతో అనుసంధానించిన సూచికలపై కొలంబియా యొక్క తక్కువ స్కోరులు, భవిష్యత్తులో ఆ దేశం అతి తక్కువ వయోజన అక్షరాస్యత రేట్లను ఎదుర్కో వచ్చునని సూచిస్తున్నాయి.

ఈ నివేదిక కోసం అభివృద్ధి పరచిన ఇసిసిఇ సూచీని కలుపుకోవడా నికి విస్తరించిన విద్యాభివృద్ధి సూచీ, ఏయే దేశాలు చిన్నారి బాల్యము రక్షణ కొరకు ఎక్కువ ప్రయత్నాలు చేశారో తెలియజేస్తోంది. కొన్ని దేశాలు – గమనించదగిన రీతిలో మధ్య ఆసియాలో కిర్గిజిస్థాన్ మరియు ఉజ్బెకిస్థాన్ లు, అలాగే తూర్పు ఆసియాలోని ఇండొనేషియా మరియు ఫిలిప్పైన్స్ లు ర్యాంకింగ్ లో పడిపోగా, జమైకా మరియు మెక్సికో లాంటి దేశాలు తమ ర్యాకింగులను మెరుగుపరచుకొన్నాయి.


అన్ని లక్ష్యాలకూ సమానమైన శ్రద్ధను చూపితే తప్ప, 'అందరికీ విద్య' ను సాధించడంసాధ్యపడదు. ఇందుకు ఇసిసిఇ మరియు వయోజన అక్షరాస్యతతో సహా ఎక్కువగా నిర్లక్ష్యం చేయబడిన వాటిపై ఎక్కువ శ్రద్ధ వహించాలి. అంతర్జనిత విద్యా చక్రం పడిపోకుండా ఆపడానికి, అంతకు మునుపటి సంవత్సరాలను కలుపుకొని అందరు పిల్లలకూ, వారి తల్లిదండ్రులకూ నాణ్యమైన విద్యను అందించడం చాలా ముఖ్యం.

**2015 నాటికి 112 దేశాలు మొత్తం 5.4 మిలియన్ల మంది ఉపాధ్యాయుల్ని నియమించుకోవాల్సి యుంటుంది.**

# ప్రపంచ అసమానత

ఈ నివేదిక ప్రచురణను సంధానపచడానికి, అందరికీ విద్య భౌగోళిక పర్యవేక్షణా నివేదిక తయారీ బృందము, ఆయా దేశాలలోపల విద్యలో జరుగుతున్న అసమానతల కొలబద్దను చూపించగల ఒక కొత్త పరస్పర చర్చా వెబ్ సైటును రూపొందించింది. విద్యపై ప్రపంచ అసమానతల సమాచార సంగ్రహము (వైడ్), నివాసిత మరియు ఆరోగ్య సర్వేలు మరియు బహుముఖ సూచికల క్లస్టర్ సర్వేల నుండి సమాచారాన్ని గ్రహించి అందజేస్తుంది.

**పిల్లలను బడిలో చేర్పించేందుకు సతమతమవుతున్న దేశాల కొరకు విస్తృత సంపద అసమానతలు**
రెండేళ్ళకంటే తక్కువ విద్య పొందిన 17 నుండి 22 ఏళ్ళ జనాభా, సంపద తో, (%)





అందరికీ విద్య సాధన నుండి ముందుకు మూడు ప్రాంతాలను ఎంపిక చేసుకోవడం- అరబ్ రాజ్యాలు, సబ్-సహారన్ ఆఫ్రికా మరియు దక్షిణ,తూర్పు ఆసియాలు. డేటా ఉన్న ప్రతిదేశం లోనూ సంపద అసమానతలు ఉన్నాయనిఈ చిత్రం చూపుతోంది. వెబ్ సైటు లోని చుక్కలను క్లిక్ చేస్తే, ప్రభావిత శాతాలు కనిపిస్తాయి. నైజర్ లో, అత్యధిక అసమానత ఉన్న దేశంగా, 88% అతి పేద యువజనులు రెండేళ్ళకంటే తక్కువ బడిజీవితం- అంటేవారు అత్యంత విద్యా పేదరికముతోబాధపడుతున్నారు, అత్యంత ధనికదేశాల 29% తో పోలిస్తే. మరో వైపు జోర్డాన్ అతి తక్కువ అసమానతలు కలిగియుంది. పేదలైనా,ధనికులైనా విపరీతమైన విద్యా పేదరికానికి 17 నుండి27 ఏళ్ళ వయసువారు కేవలం, 1 % మాత్రం గురవుతున్నారు.

# విద్యపై సమాచార స్థితి (వైడ్-WIDE)

ఈ వెబ్ సైటును సందర్శించిన వారు, ఆయా దేశాల లోపలి గ్రూపులలో, సంపద, జెండర్, విలువలు, మతము మరియు స్థానిక అంశములతో సహా అనేక అసమానతకు అనుకూలించే అంశాలను బట్టి వివిధ విద్యా సూచికలను పోల్చిచూడవచ్చు. వినియోగదారులు డేటా నుండి మ్యాపులను,చార్టులను,పట్టికలను రూపొందించవచ్చు. డౌన్ లోడ్ చేసుకోవచ్చు, ప్రింట్ తీసుకోవచ్చు, ఆన్ లైన్ లో పంచుకోవచ్చు. ఈ సైటు పరస్పర చర్చాంశాల ద్వారా రూపొందించడమైనది.

**జెండర్ వ్యత్యాసాల వల్ల సంపదలో వ్యత్యాసాలు ఇంకా పెరిగాయి**

రెండేళ్ళకంటే తక్కువ విద్య పొందిన 17 నుండి 22 ఏళ్ళ జనాభా, సంపదతో మరియు జెండర్ తో, నైజర్ , పాకిస్థాన్ మరియు ఈజిప్ట్, (%)




వైడ్ సైటు మీద వాడుకదారు ఎంపిక చేసుకొన్న దేశాల్లోని అంతర్లీన ప్రతికూలతా పోకడలను వివరంగా చూడవచ్చు. నైజర్ లో, సంపదలో తేడాలు మాత్రమే కాకుండా అవి జెండర్ తేడాలతో ముడిపడి ఉన్నాయి. అతి పేద యువతులు చాలా ఘోరంగా ప్రభావితులయ్యారు: 92% మంది రెండేళ్ళకంటే తక్కువగా స్కూళ్ళలో గడిపారు, అత్యంత ధనిక యువకులు 22% గడిపారు. పాకిస్థాన్ లో, 10 మంది యువకుల్లో 5కంటే తక్కువమందితో పోలిస్తే, జెండర్ తేడాతో 10 మందికిగాను 8 మంది నిరుపేద యువతులు గురయ్యారు. ఈజిప్ట్ లో ఈసమస్య తీవ్రత అంతగా లేదు. ఇక్కడ మొత్తం మీద జెండర్ తేడాలు: 36%నిరుపేద యువతులు అతి విద్యా పేదరికంలో ఉన్నారు.  అత్యంత ధనిక యువకుల్లో ఇది 2% మాత్రమే.

www.education-inequalities.org

# ఇఎఫ్ఎ కు ఆర్థిక తోడ్పాటు: ఇబ్బందులు మరియు అవకాశాలు





అందరికీ విద్య లక్ష్యాలను నెరవేర్చడానికి విద్యకు ఆర్థిక సాయాన్ని పెంచడం దీర్ఘకాలం కొనసాగవచ్చునని గత దశాబ్దపు అనుభవం తెలియజేస్తోంది. అయితే, బడి బయట ఉన్న పిల్లల సంఖ్య నిలకడగా ఉంటున్నందువల్ల, సాయమందించే దాతల చందాలు కూడా క్రమేపీ తగ్గిపోవచ్చుననే ఆందోళనకర సంకేతాలు వెలువడు తున్నాయి. ఎక్కువ డబ్బు ఖర్చు చేసినంత మాత్రాన ఇఎఫ్ ఎ లక్ష్యాలను చేరుకొన్నట్లు కాదు కానీ తక్కువ డబ్బుమాత్రం ఖచ్చితంగా హాని కలిగిస్తుంది. దాతల ద్వారా ఒక కొత్త నవీకరించిన ముమ్మర ప్రయత్నం అవసరమైయుంది. అదే సమయంలో, సాయ ధనాన్ని ఖర్చు చేసే మార్గాన్ని పటిష్ట పరచడానికి గాను సాధ్యమైన కొత్త వనరుల గురించి అన్వేషణ చేయాల్సిన అవసరం ఉంది.

**పేద దేశాల పైకి, 63% దేశాలు, విద్య మీద చేసే ఖర్చుకు తమ జాతీయాదాయం నుండి వాటాను పెంచాయి**

### ఎక్కువఖర్చు చేస్తే, ప్రయోజనం ఉంది

డాకర్ సదస్సు తర్వాత ప్రభుత్వాలు విద్యకు ఖర్చుపెట్టే నిధుల పరిమాణం క్రమంగా పెరుగుతోంది. 1999 నుండీ సంవత్సరానికి సగటున 7.2% తో అల్పాదాయ దేశాలలో గొప్పగా పెరుగుదల ఉంది. సబ్-సహారన్ ఆఫ్రికాలో, వార్షిక పెరుగుదల 5% ఉంది. గత దశాబ్దములో అల్ప, మధ్యాదాయ దేశాలు, పోల్చదగ్గ డేటాతో తమ జాతీయఆదాయము నుండి విద్యకు కేటాయింపులను 63% కు పెంచాయి.

చాలా దేశాలు గత దశాబ్దము అంతటా ఇఎఫ్ ఎ వైపు పురోగతిని ఉద్ధృతం చేస్తూ, విద్యకు అధిక నిధులు కేటాయిస్తూ, లేదా ఉన్నత స్థాయిని గణనీయంగా పెంచుకుంటూ లేదా నిలబెట్టుకుంటున్నాయి. ఉదాహరణకు, టాంజానియా యునైటెడ్ రిపబ్లిక్ లో, జాతీయాదా యం నుండి విద్యపై చేసే ఖర్చు మూడింతలు, ప్రాథమిక విద్యలో మొత్తం చేరికా నిష్పత్తి రెండురెట్లయింది. సెనగల్ లో, మొత్తము నిఖర లాభము నుండి చేసే ఖర్చు 3.2% నుండి 5.7% కు పెరిగి, ప్రాథమిక విద్య చేరికలో మంచి పెరుగుదల కలిగి జెండర్ లోటును తగ్గించుకోగలిగింది.

ఈ సార్వత్రిక పోకడలు ఉన్నప్పటికీ, కొన్ని దేశాలు ఇఎఫ్ ఎ సాధనకు చాలా దూరంగా ఉన్నాయి. మధ్య ఆఫ్రికా రిపబ్లిక్, గినియా మరియు పాకిస్థాన్ లు చాలా తక్కువ ఖర్చులో నిర్వహిస్తూ, విద్యకు మొత్తము నిఖర లాభములో 3% కేటాయించాయి. పాకిస్థాన్, దశాబ్ద కాలములో 5.1 మిలియన్ల రెండవ అతి పెద్ద సంఖ్యలో బడి బయటి పిల్లలతో-మొత్తము నిఖర లాభము మీద విద్యకు ఖర్చును 2.6% నుండి 2.3% కు తగ్గించుకోగలిగింది.

ఇటీవలి ఆహార మరియు ఆర్థిక సంక్షోభాలు, విద్యకు చేసే ఖర్చు యొక్క అనుకూల పోకడలపై ప్రభావాన్ని వెంటనే చూపకపోయినా, దీర్ఘకాలిక ప్రభావాన్ని పర్యవేక్షించాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతమున్న సమాచారాన్నిబట్టి, ఈ సంక్షోభాలలో కూడా మూడింట రెండు వంతుల అల్ప, మధ్యాదాయ దేశాలు తమ విద్య బడ్జెట్లను కొనసాగిస్తున్నాయి. అయితే ఇఎఫ్ఎ కు కడు దూరంలో ఉన్న చాద్ మరియు నైజర్ లాంటి కొన్ని దేశాలు, 2009 లో తమ ప్రతికూల ఆర్థిక పెరుగుదల కారణంగా 2010లో కోతలు విద్య బడ్జెట్లలో కోతలు విధించాయి.

ఈ పరిస్థితుల్లో కూడా కొన్ని అతి పేద దేశాలు సాయం ద్వారా లాభం పొందాయని ఈ నివేదిక కోసం చేసిన కొత్త విశ్లేషణ గుర్తించింది. సబ్-సహారన్ ఆఫ్రికా లోని తొమ్మిది దేశాలలో, దాతలు, విద్యకు ప్రభుత్వ ఖర్చులో పావు భాగం కంటే ఎక్కువ నిధులను సమకూర్చారు (చిత్రం 8). ఉదాహరణకు మొజాంబిక్ లో, 1999లో 1.6 మిలియన్లు ఉన్నబడి బయటి పిల్లల సంఖ్య 2010లో 0.5 మిలియన్లకు తగ్గిపోయింది. ఈ వ్యవధిలోని చాలా కాలం, విద్య బడ్జెట్లలో సాయధనమే 42% కు చేరుకొంది.


### విద్య కోసం చేసే సాయం తన చివరి దశకు చేరుకొందా?

విద్యకు చేసే సాయ నిధులు 2002 నుండి చూస్తే 2009 లో అత్యధికంగా పెరుగుదల నమోదు అయింది. నిస్సహాయ స్థితిలో ఉన్నదేశాలు సాధ్యతగల ఆర్థిక సంక్షోభాల నుండి గట్టెక్కడానికి, ప్రపంచ బ్యాంకు మరియు అంతర్జాతీయ ద్రవ్య నిధి యొక్క మునుపటి విడుదలలు ఎంతగానో నిధుల్ని సమకూర్చాయి. అయినప్పటికీ, విద్యకు సాయం 2010లో US$13.5 బిలియన్ల యుఎస్ డాలర్లకు నిలిచిపోయింది. ఆ మొత్తములో US$5.8 బిలియన్ల యుఎస్ డాలర్లు ప్రాథమిక విద్యకే ఖర్చు చేశారు (చిత్రం 9). అది 2002-2003 స్థాయికి రెట్టింపు మొత్తం కాగా, అల్పాదాయ దేశాల్లో కేవలం US$1.9 యుఎస్ డాలర్లు ప్రాథమిక విద్యకు కేటాయించారు. ఈ దేశాలు ఎదుర్కొంటున్న US$16 బిలియన్ల యుఎస్ డాలర్ల ఆర్థిక లోటును పూడ్చడానికి ఇది ఏ మాత్రమూ సరిపోదు. అల్పాదాయ దేశాలకు ప్రాథమిక విద్యకు చేసే సాయము నిధులు 2010లో కేవలం US$14 మిలియన్ల యుఎస్ డాలర్లు మాత్రమే పెరిగాయి. అన్ని దేశాలు కూడా సమానముగా లాభపడలేదు. 2009 మరియు 2010 ల మధ్య ఈ పెరుగుదల ముఖ్యంగా, పెరుగుదల నమోదు చేసుకొన్నఅల్పాదాయ దేశాల కోసం 55% అదనపు నిధులు పొందిన ఆఫ్ఘనిస్థాన్ మరియు బంగ్లాదేశ్ లలోనే కేంద్రీకృతమయింది. అయితే, పంతొమ్మిది అల్పాదాయ దేశాలకు ఆర్థికసాయం పడిపోయింది.

గత దశాబ్దంలో ఆర్థిక సాయం పెరుగుదల ఉన్నప్పటికీ, 2010 కల్లా US$50 బిలియన్ల యుఎస్ డాలర్లకు ఆర్థిక సాయం పెంచుతామని 2005 లో జి-8 దేశాల గ్రూపు సదస్సు సందర్భంగా దాతలు చేసిన వాగ్దానాన్ని వారు నిలబెట్టుకోలేదు. సబ్-సహారన్ ఆఫ్రికా మాత్రమే వాగ్దానం ప్రకారం సగం నిధుల్ని పొందగలిగింది. మునుపటి సంవత్సరాల్లో మాదిరిగా అంతే భాగం నిధులు విద్యకు ఉంటాయని అనుకుంటే, ఈ వైఫల్యం, ఆ ఏడాది స్కూళ్ళకు ఇచ్చే నిధులలో US$1.9 బిలియన్ యుఎస్ డాలర్లకు సరి సమానంగా లేదా ప్రాథమిక విద్యకు ప్రస్తుతం కేటాయిస్తున్న సాయములో మూడో వంతుకు సమానంగా ఉంటుంది.

**చిత్రం8: విద్యకు సాయం, పేద దేశాల వనరుల్లో చాలా ముఖ్యమైన భాగం**

విద్యకు స్వంత మరియు సహాయ వనరులు, ఎంపిక చేసిన , అతి తక్కువ, తక్కువ మరియు మధ్యాదాయ దేశాల సగటులు , 2004 నుండి 2010 వరకు




*గమనిక: *'ఒక దేశానికి సంబంధించిన డాక్యుమెంట్ల ఆధారంగా అంచనా వేసిన దేశ ప్రత్యేకిత విద్యా బడ్జెట్ భాగమును సూచిస్తుంది. ఇతర దేశాలకు సగటు 60% సాయమును ఊహించడమైనది .*
మూలము: యునెస్కో (2012బి|.).


ఎంత ఉదార భావముతో చూసినప్పటికీ 2015 సంవత్సరాల వరకు సాయము అందడం అనేది అంత అనుకూలంగా లేదు. 2011లో మొత్తము సాయము వాస్తవంగా 3% తో తగ్గిపోయింది. 1997 తరువాత సాయంపడిపోవడం ఇదే తొలిసారి. ధనిక దేశాలలో ఆర్థిక తగ్గుదలలు కొనసాగుతున్న కారణంగా వారి నిలదొక్కుడు ప్యాకేజీల ఫలితంగా సాయమునకు సంబంధించిన బడ్జెట్లలో కోత ఏర్పడింది. ఒఇసిడి కి చెందిన అభివృద్ధి సహాయ కమిటీ(DAC) లోని ఇరవై మూడు దేశాలపైకి పద్నాలుగు దేశాల్లో 2010 నుండి 2011వరకు,వారి జాతీయ ఆదాయములో సాయమునకు కేటాయించే భాగం తగ్గిపోయింది. కొతమంది ముఖ్య దాతృత్వ సంస్థలు వారి సాయము బడ్జెట్లను తగ్గించడమే గాకుండా, విద్యకు తక్కువ ప్రాధాన్యతను ఇచ్చే ప్రయత్నాలు చేస్తున్నాయి.

ఇది, మొత్తం మీద విద్యకు అందించే సాయము స్థాయిలకంటే వేగంగా విద్యపై ఎక్కువగా ప్రభావం చూపే అవకాశం ఉంది. గత దశాబ్దములో ప్రాథమిక విద్యకు సాయమందించిన మొదటి మూడు దేశాల్లో ఒకటైన నెదర్లండ్స్, విద్యకు ఇకముందు తన ప్రాధాన్యత అంశాలయందు చోటు కల్పించకపోవడమే గాకుండా, 2010 నుండి 2015 మధ్యకాలంలో విద్యకు సాయములో 60% కోత విధించే అవకాశముంది. ఇది కొన్ని అతి పేద దేశాలపైచాలా తీవ్ర ప్రభావాన్ని చూపగలదు. ఉదాహరణకు నెదర్లండ్స్, బుర్కినా ఫాసో నుండి ఉపసంహరించుకొనే ప్రయత్నాలకుఏర్పాట్లు చేసుకొంటోంది. అలాగే ఇతర నాలుగు దాతృత్వ సంస్థలు కూడా ఆ దేశము నుండి విద్యకు ఉపసంహరించుకోవాలనుకుంటున్నట్లుగా ప్రకటించాయి.

**తొమ్మిది సబ్-సహారన్ ఆఫ్రికా దేశాలలో, విద్యా బడ్జెట్లకు పావు వంతు సాయం అందుతోంది**

**చిత్రం 9: 2010లో విద్యకు సాయం నిలకడ అయింది**

మొత్తం సాయం విద్య బట్వాడాలు, 2002 నుండి 2010 వరకు




మూలం:ఒఇసిడి–డిఎసి (2012బి)

బ్రెజిల్, చైనా మరియు ఇండియా లాంటి కొత్త దాతృత్వ దేశాలు చాలా ప్రాముఖ్యతను పొందుతున్నాయి. అయితే వారు ఇంకా పెద్ద మొత్తాల్లో సాయాన్నందించడం గానీ లేదా అల్పాదాయదేశాలకు ప్రాథమిక విద్యకు సాయం ఇవ్వాలని ప్రాధాన్యతీకరించడం కానీ చేయడం లేదు.

### సాయమును సమర్థవంతంగా ఖర్చు చేయడం

విద్యకు సాయము యొక్క గణాంకాలు ఒక భాగం గురించే చెబుతాయి. డబ్బును సమర్థవంతంగా ఖర్చు పెట్టడమే ముఖ్యం. 2005 లో పారిస్ లో నందు జరిగిన ఒఇసిడి-డిఎసి ద్వారా సాయము యొక్క సమర్థత గురించి నిర్దేశించబడిన పదమూడు లక్ష్యాలలో కేవలం ఒకటిని మాత్రం అనుకొన్న గడువు 2010 నాటికి సాధించడం జరిగింది.

సాయమునకు సంబంధించిన ఎజెండాలో విద్యారంగము మొదటి స్థానం లోనే ఉంటుంది. ఉదాహరణకు కెన్యా, మొజాంబిక్, రువాండా మరియు ఉగాండాలలో, ప్రభుత్వ ప్రణాళికలతో అనుసంధానించిన గణనీయ మొత్తములోని సాయపు ధనము ప్రాథమిక విద్య అందుబాటులో ఊహించని పెరుగుదలలకు దోహదంచేసింది.

**2008లో, కాంగో ప్రజాస్వామ్య రిపబ్లిక్ 7.2 మిలియన్ల పిల్లలను బడికిపంపడం కోసం తన వనరుల రాబడి నుండి US$450 యుఎస్ డాలర్లను ఖర్చు చేసింది.**

ఇటువంటి అనుకూల అనుభవం ఉన్నప్పటికీ, నిరుపేద దేశాలు చాలా వాటికి ఇంకా మెరుగైన సహాయము అందించాల్సిన అవసరం ఉంది. సాయమునకు సంబంధించిన సమర్థవంతమైన సూత్రాలలో ప్రముఖ సాధనమైన, విద్య కొరకు ప్రాపంచిక భాగస్వామ్యము (మునుపటి ఇఎఫ్ ఎ ఫాస్ట్ ట్రాక్ ఇనిషియేటివ్], తక్కువ వినియోగములో ఉండిపోయింది. ఇది విద్యకోసం సాయమందించే ప్రాపంచిక నిధుల కూర్పు మాత్రమే అయినా, ఇది 2003 మరియు 2011 మధ్యకాలానికి అల్ప మరియు అల్పమాధ్యమిక ఆదాయ దేశాలలో ప్రాథమిక విద్యకు కేటాయించే 6% కు సరిసమానమైన కేవలం US$1.5 బిలియన్ల యుఎస్ డాలర్లను మాత్రమే పంపిణీ చేసింది. ఇది ఆరోగ్య రంగానికి కేటాయించిన నిధులతో పోలిస్తే చాలా తక్కువ. ఈ భాగస్వామ్యాన్ని కేవలం సాయపు నిధులపెంపునకు మాత్రమే గాక, జాతీయ ప్రభుత్వాలు మరియు దాతలు వదిలేసిన ఖాళీలను పూరించడానికి కూడా ఉద్దేశించి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ భాగస్వామ్యము యొక్క సామర్థ్యము వచ్చే సంవత్సరాల్లో, సాయనిధుల సమర్థవంతమైన అవసరాలను దగ్గరగా పర్యవేక్షణ మరియు సమన్వయం చేసుకొన్నట్లుగా నిర్ధారణ చేసుకొనేందుకు 2015 నంతర ఆర్థిక ఫ్రేమ్ వర్క్ కు సూచించగలదని పేర్కొనబడింది.

మరింత విశాలంగా, దాతలు బిగుతైన బడ్జెట్లు మరియు జవాబుదారీతనం పెరుగుదలల కారణంగా, తాముచేసిన సాయపు పెట్టుబడులకు ప్రతిఫలంగా వీక్షించగల ఫలితాలను ఆశిస్తున్నారు. ఫలితాల ఆధారిత సాయము అనే కొత్త విధానము, సాయమును గ్రహించు దేశాల ప్రభుత్వాలు, తమ విద్యాపరమైన పాలసీల ఉద్దేశాల సాధనకు మరింత జవాబుదారీగా ఉపకరిస్తుంది. ఉదాహరణకు, యునైటెడ్ కింగ్ డమ్, సెకండరీ విద్యా పరీక్షల్లో ఉత్తీర్ణుడయ్యే ప్రతి అదనపు విద్యార్థికీ ఒక ప్రోత్సాహక బహుమతిని అందించే పథకాన్ని ఇథియోపియా ప్రభుత్వానికి బహుమతిగా ప్రయోగాత్మకంగా అమలు చేసింది. ఏది ఏమైనా, ఈ ప్రణాళికను సున్నితంగా నడపడంలో ఏవైనా బాహ్యఅంశాలు నిలువరిస్తే, ఆ ఖర్చులను తట్టుకోవడానికి ముఖ్యంగా పేద దేశాలకు సాధ్యం కాక పోవచ్చుననే కొన్ని ఇబ్బందులు ఈ విధానంలో ఉన్నాయి.

### 'వనరుల శాపము' ను విద్యకు ఆశీస్సుగా మార్చడం


అభివృద్ధికి ఉన్న గొప్ప ఆటంకాలలో 'వనరుల శాపము' ఒకటి: చమురు మరియు ఖనిజాల వంటి ప్రకృతి సిద్ధమైన సహజ వనరులతో సుసంపన్నమైన దేశాలు, వనరుల రహిత దేశాల కంటే తక్కువ ఆర్థిక పెరుగుదలను అనుభవించాయి. చాలా దేశాలు ఇఎఫ్ఎ లక్ష్యాలు మరియు ఇతర అభివృద్ధి లక్ష్యాలను చేరుకొనేందుకు చాలా దూరములోఉన్నాయి. అయితే, భవిష్యత్ తరాలలో వనరుల పెట్టుబడులు జరిగితే ఆ శాపాన్నితప్పించుకో వచ్చు.

చమురు మరియు ఇంధన వాయువులను భారీ స్థాయిలో ఎగుమతి చేసే దేశాల్లో ఒకటైన నైజీరియాలో కూడా భారీ సంఖ్యలో పిల్లలు బడి బయట ఉన్నారు. చాద్ తన కొత్త సంపద వనరులను విద్య వంటి ప్రాధాన్యతా రంగాలనుండి సైన్య అవసరాలకు మళ్ళించింది. లైబీరియా మరియు సియర్రా లియోన్ లలో, సహజ వనరులకు పోటీ సైన్య సంక్షోభము మధ్యన ఉంది. సహజ వనరుల ఆదాయ దుర్వినియోగము గంభీరమైన నిష్పత్తులకు చేరుకోవచ్చు. ఉదాహరణకు కాంగో డెమొక్రటిక్ రిపబ్లిక్ లో, 2008 లో, 7.2 మిలియన్ల పిల్లలను ప్రాథమిక పాఠశాలకు పంపడానికి సరిపోగల ఆ దేశ మొత్తం విద్యా బడ్జెట్ అంతటి మొత్తము US$450 మిలియన్ల యుఎస్ డాలర్లకు సరిసమానమైన నష్టానికి దారితీసినట్లుగా అంచనా వేయడం జరిగింది.

సహజ వనరులను ఒకవేళ ప్రభుత్వ ఆదాయానికి మళ్ళించి, సమర్థవంతంగా సద్వినియోగం చేసుకోగలిగితే చాలా దేశాలు ఇఎఫ్ఎ లక్ష్యాలను చేరుకోవడానికి ఉపకరించవచ్చు. (చిత్రం10).

**చిత్రం 10: సహజ వనరుల నుండి వచ్చిన ఆదాయం విద్యా బడ్జెట్లను గణనీయంగా పెంచగలదు**

సహజ వనరుల ఆదాయాన్ని పెంచుకోవడం ద్వారా లభించే సాధ్యత ఉన్న అదనపు నిధులు, ఎంపిక చేసిన దేశాల్లో మొత్తం విద్యా బడ్జెట్లు బిలియన్ యు ఎస్ డాలర్లలో




గమనిక: సహజ వనరుల ఆదాయాన్ని అత్యధికంగా పెంచుకోవడం అనేది రెండు విధాలుగా జరుగుతుంది : (i) సహజ వనరుల ఎగుమతుల వల్ల ఆదాయాన్ని, ఖనిజాలకు 30% కి, చమురుకు 75%కీ పెంచటం; మరియు (ii) ఈ అదనపు రాబడి నుండి విద్యకు 20% కేటాయించడం.

మూలము: అందరికీ విద్య భౌగోళిక పర్యవేక్షణా నివేదిక బృంద గణనలు (20121 యు ఐ ఎస్ డేటా బేస్ మరియు ఐ ఎం ఎఫ్ ఆర్టికల్ IV సమీక్షలు.

బోత్స్వానా గత కొన్ని దశాబ్దాలుగా విద్యకు ఆర్థిక సహాయం చేస్తూ వస్తోంది. అది సబ్-సహారన్ ఆఫ్రికాలోని అత్యంత ధనిక దేశాలలో ఒకటి. అది సార్వత్రిక విద్యను సాధించడమే గాక, స్థూల సెకండరీ చేరిక నిష్పత్తి ప్రమాణాలను 82% తో ఆ ఖండము సగటుకంటే రెట్టింపుగా సాధించింది. ఘనా, రాజకీయ అంగీకారముతో విద్యకు పెట్టుబడులతో సహా తన సంపదను సమర్థవంతంగా ఉపయోగించు కొనేట్లుగా నిర్ధారపరచుకొంది.

అప్పటికే వనరుల సంపద కలిగిన దేశంగా ఉండి కానీ, లేదా చమురు, ఇంధనవాయువు మరియు ఖనిజాల ఎగుమతులను ప్రారంభించిన దేశంగా ఉన్నటువంటి పదిహేడు దేశాల్లో, విద్యకు ఖర్చు చేసే సామర్థ్యం పెరిగినట్లుగా ఈ నివేదిక కోసం చేసిన ఒక విశ్లేషణ తెలియజేస్తోంది. వారియొక్క మార్చలేని సహజ వనరులనుండి ఆదాయము పెరిగి మరో 20% అదనపు వనరుల్ని విద్యకోసం కేటాయించగలిగితే, విద్యారంగానికి సాలీనా US$5 బిలియన్ల యుఎస్ డాలర్లను సమకూర్చుకొన్నట్లవుతుంది. ఇది, ఈ దేశాలలోని 86% పాఠశాల విద్యకు 12 మిలియన్ల బడిబయటి పిల్లలను, మరియు వారి 42% బడి బయటి 9మిలియన్ల సంఖ్యలోని యుక్తవయసు వారి చదువులకు నిధులను ఇవ్వగలుగుతుంది. ఘనా, గినియా, లావో పీపుల్స్ డెమొక్రాటిక్ రిపబ్లిక్, మాలవి, ఉగాండా మరియు జాంబియా వంటి చాలా దేశాలు, దాతలనుండి ఎటువంటి సహాయం అవసరం లేకుండానే సార్వత్రిక విద్యను చేరుకోగలుగుతాయి.

సహజ వనరుల ఆదాయాన్ని సమర్థవంతంగా సద్వినియోగం చేసుకోవడాన్ని ప్రోత్సహించేందుకు గాను, విద్యా సలహాదారులు, విద్యను లక్ష్యంగా చేసుకొని మద్దతు కొలమానాలకు సంబంధించిన పారదర్శకతలోనూ మరియు పన్ను విధానం లోనూ ఉన్నత ప్రమాణాలను పాటించేలా ప్రభుత్వాలను ఒత్తిడి చేయాలి. వారు జాతీయ స్థాయి చర్చల్లో పాల్గొని సహజవనరుల ఆదాయాన్ని ఎలా విద్యకొరకు దీర్ఘకాలిక విధానం లో సద్వినియోగం చేసుకొని వనరుల శాపము నుండి ఎలా గట్టెక్కవచ్చునో వివరించగలగాలి.

## ప్రైవేటు సంస్థల సామర్థ్యాలకు రక్షణ కల్పించడం

ఇఎఫ్ఎ కు ఖచ్చితంగా కావాల్సిన మద్దతును ఇవ్వడానికీ మరియు అంతర్జాతీయ సాయపు మసక వాతావరణాన్ని తగ్గించుకొనేందుకూ ప్రైవేటు సంస్థలు, అధికంగా ఒక సమర్థ ప్రత్యామ్నాయ ఆర్థిక వనరుగా కనిపిస్తున్నాయి.

2008మరియు 2010 మధ్యకాలంలో అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఇచ్చిన మొత్తం అధికారిక సాయము US$120 బిలియన్ యుఎస్ డాలర్లు అయిఉండగా, అందులో ప్రైవేటు చందాలే సగటున US$50 బిలియన్ గా ఉందని ఒక అంచనా సూచిస్తోంది. అయినప్పటికీ, ఇది చాలావరకూ ఆరోగ్యరంగానికి వెళ్ళింది. ఉదాహరణకు, యుఎస్ ఫౌండేషన్లు ఈ వ్యవధిలో చేసిన మొత్తం సాయములో 53% ఆరోగ్యానికి వెళ్ళగా కేవలం 8% నిధులే విద్యకు కేటాయించారు.

అభివృద్ధి చెందుతున్న దేశాలకు ప్రైవేటు ఫౌండేషన్లు మరియు సంస్థలు సాలీనా దాదాపుగా US$683 మిలియన్ల యుఎస్ డాలర్లను విద్యకోసం ఇస్తున్నట్లుగా, అది డిఎజి దాతలనుండి విద్యకోసం వచ్చే నిధుల్లో కేవలం 5% కి సరిసమానంగా ఉన్నట్లుగా సార్వజనీన అందుబాటు సమాచారం ఆధారంగా ఈ నివేదిక కోసం చేసిన కొత్త విశ్లేషణ తెలియజెబుతోంది.

**విద్యకు అందించే సాయంలో ప్రైవేటు సంస్థల చందాలు 5 శాతం దాకా ఉన్నాయి**


ఈ వనరుల్లో దాదాపుగా 20% నిధులు, సంప్రదాయ దాతల లక్ష్యాలకే ఫౌండేషన్లు ఇస్తున్నాయి. ఐదు ఫౌండేషన్లు మాత్రమే సాలీనా US$5 మిలియన్ యుఎస్ డాలర్లకంటే ఎక్కువ మొత్తాన్ని, అనగా లక్సెంబర్గ్ లేదా న్యూజిలాండ్ (చిత్రం11) వంటి కొన్ని అతిచిన్న ద్వైపాక్షిక దాతల సాయమునకు సరిసమానమైన మొత్తమును ఇస్తున్నాయి.

అదేవిధంగా, ఒక్కొక్కటి సాలీనా US$20 మిలియన్ల యుఎస్ డాలర్ల వంతున ఐదు దాత కంపెనీ సంస్థల నుండి మాత్రమే దాదాపు 71% చందాలు వస్తున్నాయి. విద్య కోసం భారీ మొత్తములో నిధులు ఇస్తున్న కార్పొరేట్ సంస్థలు చాలా భాగం సమాచార మరియు కమ్యూనికేషన్ టెక్నాలజీకి లేదా చమురు కంపెనీలకు చెందినవి.

ఈ చందాలనుండి కేవలం స్వల్ప భాగము నిధులనే ఇఎఫ్ఎ ఉద్దేశాలకోసం ఖర్చు చేయడం లేదా ఇఎఫ్ఎ లక్ష్యాలను చేరుకోవ డానికి చాలా దూరములో ఉన్న దేశాలకు ఇవ్వడం జరుగుతోంది. నిధుల పంపిణీలో ఉన్నత విద్యయే ఎక్కువ శ్రద్ధను పొందుతోంది. భౌగోళిక పరిభాషలో, సమాచార మరియు కమ్యూనికేషన్ టెక్నాలజీ పరిశ్రమకు చెందిన సంస్థలు, వారి కార్యక్రమాల్ని, వారి వ్యూహాత్మక శ్రద్ధా విధానం ప్రకారం బ్రెజిల్, ఇండియా మరియు చైనా వంటి మధ్యాదాయ దేశాలపై కేంద్రీకరిస్తున్నాయి. ఏది ఏమైనా వారి కార్యక్రమాలు తరచుగా స్వల్ప కాలికమైనవీ మరియు చిన్న చిన్న విభజనలతో కూడుకొన్నవీ.

**చిత్రం 11: అతి పెద్ద ఫౌండేషన్ల నుండి విద్యకు నిధుల దాతృత్వ సాయం తగ్గిపోయింది**

ఐదు అతి పెద్ద ఫౌండేషన్ల నుండి విద్యకు చందాలు మరియు ఎంపిక చేసిన ప్రభుత్వ డోనర్లు, మరియు విద్యకు మొత్తం సాయం 2009-2010 లేదా దగ్గరి సంవత్సరములో




గమనిక: విలియం అండ్ ఫ్లోరా హెవ్లెట్ ఫౌండేషన్ వార్షిక సగటు 15 మిలియన్ యుఎస్ డాలర్లు యొక్క సుమారు మూడింట రెండువంతుల భాగం బిల్ అండ్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ నుండి వస్తుంది. చాలా వరకు, అభివృద్ధి చెందుతున్న దేశాల్లో విద్యకు సాయం ఫౌండేషన్ల సాయానికి సంబంధించిన డేటా ఆధారంగా అంచనా వేయడం జరుగుతుంది. మూలములు: అనెక్స్, ఎయిడ్ టేబుల్-2; కార్నీజ్ కార్పొరేషన్ ఆఫ్ న్యూయార్క్ (2011); ఫోర్డ్ ఫౌండేషన్ (2011); మాస్టర్ కార్డ్ ఫౌండేషన్ (2010); విలియం అండ్ ఫ్లోరా హెవ్లెట్ ఫౌండేషన్ (2010); వాన్ ఫ్లీట్ (2012).

**ఇఎఫ్ఎ లో తాము పెట్టే పెట్టుబడుల గురించి ప్రైవేటు రంగము పారదర్శకంగా ఉండాలి**

చాలా ఫౌండేషన్లు మరియు సంస్థలూ, చిన్నారి బాల్య సంరక్షణ మరియు విద్య, ప్రాథమిక బడి విద్య, యువతలో నైపుణ్యాల అభివృద్ధి మరియు నేర్చుకొన్న వాటి ఫలితాలు మున్నగు సృజనాత్మక విద్యా అంశాలపై స్వచ్ఛంగా పెట్టుబడులు పెట్టాయి. అయినప్పటికీ, సాధారణంగా వారి విజయాన్ని కొలవడం కష్టసాధ్యం: ప్రైవేటు సంస్థలు తమవద్ద తగినంత సమాచారం లేకపోయినా, తగిన ప్రభావ మదింపు చర్యలు చేపట్టకపోయినా, వారి కార్యక్రమాల సమర్థత గురించి ఎంతగానో గొప్పలు చెప్పుకొంటుంటాయి.

ఇఎఫ్ఎ కార్యక్రమాల్లో కొన్ని కార్పొరేట్ సంస్థల ప్రమేయం వారికి సంబంధించిన వ్యాపార ప్రయోజనాలకు ప్రజా పాలసీలను ప్రభావితం చేసే అవకాశమును ఇస్తుంది. ఈ ప్రమేయం విద్యకు ప్రయోజనాన్ని కలిగించేదయితే, వారి కార్యక్రమాలను సాయ నిధులందించే దాతలకు మాదిరిగా అతి దగ్గరగా పరిశీలించాల్సి యుంటుంది.

ఒక కీలకచర్యగా, ఇఎఫ్ఎకు సాయ ధనమందించాలనుకునే అన్ని ప్రైవేటు సంస్థలూ, కేటాయించిన మొత్తాలూ మరియు వాటిని ఎలా ఖర్చు చేస్తున్నారు అనే అంశాలతో సహా వారి నిబద్ధతలకు సంబంధించిన సమాచారాన్ని అందించాల్సి యుంటుంది. వారి వ్యాపార ప్రయోజనాలు, సామూహిక లక్ష్యాలపై స్వారీ చేయవని నిర్ధారిత పరిశీలన చేసేందుకు ఇది అనుమతిస్తుంది. ఇఎఫ్ఎ కు ఉన్న ఆర్థికలోటును పూడ్చటానికి అందుబాటులో ఉన్న వనరుల మొత్తానికి సంబంధించిన సమాచారాన్నికూడా ఇది ఇస్తుంది.

వారు ప్రభుత్వాలు మరియు దేశాల ప్రేరేపిత అవసరాలతో సమన్వయం చేసుకోగలిగితే వారి సహాయ నిధులు మరింత సమర్థవంతంగా ఉంటాయి. విద్య కోసం ఏర్పాటయిన ప్రాపంచిక కార్య కూటమి ఇఎఫ్ఎ లక్ష్యాల లోపల పనిచేస్తున్న ఒక ప్రామాణిక ముందడుగు అవుతుంది.


మరో వైపు ప్రైవేటు సంస్థలు గుమికూర్చుకొన్న నిధుల ద్వారా ప్రభుత్వముయొక్క విద్య ప్రయత్నాలకు మద్దతు ఇవ్వవచ్చు. ఎయిడ్స్, క్షయ మరియు మలేరియా లకు వ్యతిరేకంగా పోరాడే ప్రాపంచిక నిధి వంటి గ్లోబల్ ఆరోగ్య నిధులు ఈ విషయంలో విజయవంతమయ్యాయి. అయితే విద్యారంగములో ప్రస్తుతమున్న పద్ధతి అయిన 'ప్రపంచ విద్యా భాగస్వామ్యము' సమర్థవంతంగా తన పాత్రను నిర్వహించలేదు. ప్రస్తుతానికి, బోర్డులో ఒక సభ్యత్వాన్ని కలిగియుండడం ద్వారా ఆ భాగస్వామ్య నిధి యొక్క విధాన నిర్ణయాలలో తాము పాలు పంచుకొంటున్నట్లు ప్రైవేటు రంగం చెప్పుకొంటోంది. అయినా, ఫౌండేషన్లు మరియు కార్పొరేట్ సంస్థలూ, భాగస్వామ్యసమావేశంలో చేసిన వాగ్దానము ఈ గుమికూర్చుకొన్న నిధుల ద్వారా నెరవేర జాలదు.

### లోటును పూడ్చడం

వీక్షించదగిన ప్రయోజనాలను అందించిన విద్య బడ్జెట్లను విస్తృత పరచిన కొంత వ్యవధి తరువాత, కొంతకాలం స్తబ్దత ఏర్పడింది. ఆర్థిక తిరోగమనము ధనిక దేశాలను కుదిపివేసింది. అందువల్ల, ఇఎఫ్ఎ లక్ష్యాలకు బహుదూరములో ఉన్న అతి పేద దేశాలకు అందించే సహాయములో ఉత్పాతనము ఏర్పడింది.

సాయములో తగ్గుదల, విద్య యొక్క ఆర్థికావసరాల లోటును ఇంకా ఎక్కువ చేస్తుంది. కాబట్టి, దీనిని పూడ్చడానికి సృజనాత్మక పరిష్కారాలు అవసరమవుతాయి. ఇప్పుడిప్పుడే ఉదయిస్తున్న బ్రెజిల్, చైనా మరియు ఇండియా వంటి దాతల సహాయం ఒక సాధ్యతగల వనరు మార్గమవుతుంది. అయితే ఇవి వలసినంతగా అవసరాల్లో ఉన్న ఆ దేశాలను లక్ష్యంగా చేసుకోలేదు కాబట్టి, ఇతర వనరులను అన్వేషించాల్సియుంది. సహజ వనరుల ఆదాయము మరియు ప్రైవేటు సంస్థలు, రెండు సాధ్యతా వనరులైనప్పటికీ, అవి సమర్థవంతంగా ఉండాలంటే, వాటిని ఇఎఫ్ఎ ఉద్దేశాలతో అనుసంధానం చేస్తూ పారదర్శకతకు పెద్ద పీట వేయాల్సియుంటుంది.


© Chris Stowers/PANOS



# భాగము 2. యువత మరియు నైపుణ్యాలు: విద్యను పనికి ఉపయోగించడం



*ఒకవేళ ఎవరైనా నాకు నైపుణ్యాలను ఇచ్చి, పని చేయడానికి అవకాశం కల్పిస్తే, నాకు తెలుసు, నా లక్ష్యాలను నేను సాధించగలను .*

*– యువతి, ఇథియోపియా*

యువతలో పని కొరకు తగు నైపుణ్యాలను పెంపొందించాల్సిన అవసరం ఎంతగానో ఉంది. ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వాలు, పెరుగుతున్న తెలివితేటలతో కూడిన ఆర్థిక గణాంకాల పర్యవసానంగా దీర్ఘకాలిక ఆర్థిక సంక్షోభములో చిక్కుకొని పెనుగులాడుతున్నాయి. ఒకవేళ ఆయా దేశాలు వేగంగా మారుతున్న ప్రపంచములో పురోగతి సాధిస్తూ ఎదగాలంటే, అవి అంతకంటే ఎక్కువ శ్రద్ధతో నైపుణ్యాలతోకూడిన పనివాళ్ళను తయారు చేసుకొని ముందుకు వెళ్ళాల్సియుంటుంది. అలాగే యువత అందరూ, వారు ఎక్కడ నివసిస్తున్నా, వారి నేపధ్యము ఏదైనా, తగు హుందా కలిగిన ఉద్యోగాలు పొందాలంటే, వారు సమాజములో గౌరవంగా ముందుకుసాగాలంటే, వారికి తగు నైపుణ్యాలు అవసరమవుతాయి.

యువతకు నైపుణ్యాల అభివృద్ధి చాలా అవసరమని ' అందరు యువత మరియు వయోజనుల నేర్పు అవసరాలు' ను గురి పెట్టుకుంటూ మూడవ ఇఎఫ్ఎ లక్ష్యంలో పేర్కొనబడింది. ఈ లక్ష్యం యొక్క అస్పష్టత మరియు దీని కొలమానములో నిలకడలేమి కారణంగా, ఆశించినంతగా ప్రభుత్వాలు, విద్యా సమాజము, ప్రైవేటు రంగమూ మరియు సాయమందించే దాతల నుండి ఇది పెద్దగా ఆదరణకు నోచుకోలేదు. ఇప్పుడది మునుపెన్నడూ లేనంతగా మరింత కీలకంగా మారింది.

యువత మునుపటికంటే పెద్ద సంఖ్యలో ఉంటూ, కొన్ని ప్రపంచ దేశాల్లో వారి సంఖ్య అతివేగంగా పెరుగుతోంది. అభివృద్ధి చెందుతున్న దేశాలలోనే, 15 నుండి 24 ఏళ్ళ వయసువాళ్ళ సంఖ్య2010లో ఒక బిలియన్ కు పైగా చేరుకొంది. అయితే అంత పెద్ద సంఖ్యలోగల యువత జనాభా యొక్క అవసరాలకు తగ్గట్టుగా ఉద్యోగాల కల్పన జరగలేదు. 15 నుండి 24 ఏళ్ళ వయసువాళ్ళలో దాదాపు ఎనిమిది మందిలో ఒకరు నిరుద్యోగులే. వయోజనులలో నిరుద్యోగుల కంటే యువతలో నిరుద్యోగులే మూడు రెట్లు ఎక్కువగా ఉన్నారు. నిరుద్యోగముతోటి యువత ఇంకా పెరిగిపోతూ భయపెడుతుండగా, వచ్చే సంవత్సరాలలో చాలా మంది యువత పని దొరకకుండా మిగిలిపోయే పరిస్థితులను ఎదుర్కొనబోతున్నారు.

యువత యొక్క నిరుద్యోగ పరిస్థితి తమ ఎజెండాలో చేర్చుకొని విధాన నిర్ణేతలు ప్రైవేటు ఉత్పత్తిరంగాలలో ఉద్యోగాల కల్పనకు ప్రాధాన్యత నిస్తున్నారు. ఈ విధమైన కేంద్రీకృత దృష్టి ఉన్నప్పటికీ, అక్షరాస్యత మరియు సాంఖ్యిక నైపుణ్యాలు లోపించిన యువత నిర్లక్ష్యానికి గురవుతూనే ఉంటుంది. ఈ యువత తరచుగా పని చేస్తున్నప్పటికీ, పట్టణ ప్రాంత అసంఘటిత రంగములో లేదా స్వంతగా భూమిని పొందే అవకాశాలు క్రమేపీ క్షీణిస్తుండడంతో చిన్న వ్యవసాయ క్షేత్రాల్లో తక్కువ వేతనం పొందుతూ దారిద్ర్య రేఖకు దిగువన ఉంటున్నారు. పోరాటాల్లో వారి గళాలు అరుదుగా వినిపిస్తుంటాయి. తక్కువ నైపుణ్యము నుండి వారిని తప్పించగలిగితే, ప్రతి నైపుణ్యాల అభివృద్ధి వ్యూహములోనూ తక్కువ వేతనము అనేది కేంద్రబిందువుగా ఉండగలదు.

తరచుగా అన్ని పరిస్థితుల్లోనూ, పేదవారనే కారణంగానో, స్త్రీలు అనే కారణంగానో, పక్కకు నెట్టివేయబడిన వారనే కారణంగానో, అణగారిన సామాజిక వర్గాలకు చెందిన వారనే కారణంగానో, వారికి నైపుణ్యాలను అందుకోవడం అనేది, నిరంతరం అసమానతలతో కూడి ఉంటుంది. పేదరికములోనూ మరియు దూరంగా ఉంచబడి పెరిగిన యువత, సహజంగా తక్కువ విద్యతో లేదా బడి మానేసిన పరిస్థితిలో ఉంటారు. ఫలితంగా, వారు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకొనేందుకు, గౌరవమైన ఉద్యోగాన్ని పొందేందుకూ తక్కువ అవకాశాలను కలిగి యుండి, శ్రమ రంగములో మరింత విచక్షణకు గురవుతూ ఉంటారు. అందుకే, ప్రతికూల పరిస్థితుల్లో గల యువతకు తగు మంచి ఉద్యోగాలు లభించడానికి దారితీసే నైపుణ్యాల అభివృద్ధికి, తద్వారా వారు పేదరికము నుండి బయట పడి, తమ ఆహార తదితరావసరాలకు తమ జేబు నుండి ఖర్చు పెట్టగలిగే స్థితికి చేరుకోవడాన్ని గుర్తించి అర్థం చేసుకోవడానికి ఈ నివేదిక ప్రత్యేక శ్రద్ధ చూపిస్తోంది.

**15 నుండి 24 ఏళ్ళ మధ్య వయస్కుల్లో దాదాపు ఎనిమిది మందిలో ఒకరు నిరుద్యోగులుగా ఉన్నారు**

ఈ నివేదిక, యువత అందరికీ అవసరమైనవిగా మూడు విధాలైన ముఖ్యమైన నైపుణ్యాలను గుర్తించింది. అవి - ఫౌండేషన్, బదిలీ చేయదగ్గ, మరియు సాంకేతిక, వృత్తి పరమైన నైపుణ్యాలు – మరియు వాటిని పొందే సందర్భాల గురించి కూడా ఇది తెలియజేస్తుంది.

*ఫౌండేషన్ నైపుణ్యాలు:* చాలా ప్రాథమికంగా, ఫౌండేషన్ నైపుణ్యాలు అంటే నిత్యావసరాలను తీర్చుకొనేందుకు మరియు పని సంపాదించుకొనేందుకు అవసరమైన అక్షరాస్యత మరియు సంఖ్యా పరమైన నైపుణ్యాలు. సాంకేతిక, వృత్తి పరమైన నైపుణ్యాలు, విద్య మరియు శిక్షణను కొనసాగించడానికి, మెరుగైన మంచి ఉద్యోగాలను సంపాదించుకోవడానికి కూడా దోహదం చేస్తాయి.

*బదిలీ చేయదగ్గ నైపుణ్యాలు:* బదిలీ చేయదగ్గ నైపుణ్యాలు అంటే, సమస్యలను పరిష్కరించు సామర్థ్యము, ఆలోచనలు మరియు సమాచారాన్ని సమర్థవంతంగా తెలియజేయడం, సృజనాత్మకంగా ఉండడం, నాయకత్వము మరియు ఏకాగ్రతను ప్రదర్శించడం మరియు వృత్తిపరమైన సామర్థ్యాలను ప్రదర్శించడం. వ్యక్తులు వివిధ పని వాతావరణాల్లో పని చేయగలగడానికి

మరియు మంచి ఫలితాల నివ్వగల ఉద్యోగాలలో స్థిరపడగల అవకాశాలను మెరుగుపరచుకో వటానికీ ఈ నైపుణ్యాలు ఎంతగానో అవసరమవుతాయి.


*సాంకేతిక మరియు వృత్తి సంబంధిత నైపుణ్యాలు:* కూరగాయలు పండించడం నుండి కుట్టు యంత్రాన్ని ఉపయోగించడం, ఇటుకలను పేర్చడం లేదా కంప్యూటర్ ను ఉపయోగించడం వరకూ చాలా ఉద్యోగాలకు ఒక్కో ప్రత్యేక సాంకేతిక పరిజ్ఞానము అవసరం ఉంటుంది.

ఈ నివేదికలో పేర్కొన్న 'నైపుణ్యాలకు మార్గాలు' నైపుణ్యాల అభివృద్ధి అవసరాలను మరియు విధానపరమైన చర్యలను ఎక్కడ లక్ష్యంగా చేసుకోవాల్సిన అవసరమున్నదో అర్థం చేసు కోవడానికి ఒక సాధనంగా పని చేస్తుంది. యువత, నిర్దేశిత సాధారణ విద్య మరియు దాని విస్తరణ మరియు సాంకేతిక మరియు వృత్తి పరమైన విద్య ద్వారా ఈ మూడు రకాల నైపుణ్యాలనూ పొందవచ్చు. ప్రత్యామ్నాయంగా,ఎవరైతే బడి ద్వారా విద్యనుండి ఇటువంటి నైపుణ్యాలను పొందలేక పోతారో, వారు, ఫౌండేషన్ నైపుణ్యాలను పొందడానికి రెండో అవకాశాల నుండి, పని ఆధారిత శిక్షణ, అప్రెంటిస్ మరియు క్షేత్ర ఆధారిత శిక్షణ వరకూ అన్ని అవకాశాల ద్వారా పొందవచ్చు.

## యువత, నైపుణ్యాలు మరియుపని –బలమైన పునాదులను నిర్మించడం

చాలా దేశాలలో, యువ జనాంగము చాలా ఎక్కువగా ఉంటోంది. వారికి మంచి అవకాశాలను కల్పించినట్లయితే యువత పెరుగుదలకు ఒక యంత్రములాగా తయారవుతుంది. అయితే ఈ పాత్ర పోషణకు చాలా దేశాలు తగినట్లుగా సిద్ధంగా లేవు. విద్యను పొందడంలో గల అసమానతలు చాలామంది యువతకు ప్రత్యేకించి పేదింటి యువతుల అవకాశాలకు తాళం వేసి ప్రతికూల జీవనపరిస్థితుల్లోనికి నెట్టివేస్తున్నాయి.

విద్య, యువత, తమకు అవసరమైన వివిధ నైపుణ్యాలను పొంది వారి ఉద్యోగావకాశాలను మెరుగుపరచుకొనేట్లుగా నిర్ధారపరచుకొనేందుకు విద్యలో నాణ్యతను పెంచాలనుకుంటే, బడిలో సమాన అవకాశాల కల్పన అనేది చాలా కీలకమైన అడుగు అవుతుంది.  ఇప్పటికీ చాలా మంది యువత అటువంటి అవకాశాలను అందుకోలేదు. ఈ యువత చాలావరకూ నిరుద్యోగులుగా ఉండిపోవడమో లేదా తక్కువ వేతనాలకు పని చేయడమో జరుగుతోంది.



### చాలా పెద్ద సంఖ్యలో యువత సవాళ్ళలో ఉన్నారు

*ప్రతి ఏటా నిరుద్యోగ యువత పెరుగుతూనే ఉంది, కానీ తగ్గడం లేదు. చాలా మంది విద్యార్థులు ప్రతి ఏడూ బడినుండి బయటికి వస్తూనే ఉన్నారు. ఇది నిరుద్యోగ యువత సంఖ్యను పెంచుతోంది కానీ ఉద్యోగావకాశాలు మాత్రం అలాగే ఉన్నాయి.*

– యువకుడు, ఇథియోపియా

ప్రపంచ జనాభాలో ప్రతి ఆరుగురిలోనూ ఒకరు 15 నుండి 24 ఏళ్ళ వయసు మధ్యలో ఉన్నారు. వారు అతి పేద దేశాలలో నిష్పత్తితో సంబంధం లేకుండా కేంద్రీకరించి యున్నారు. యువత జనాభా ప్రత్యేకించి సబ్-సహారన్ ఆఫ్రికా దేశాల్లో అతి వేగంగా పెరుగుతోంది. ఫ్రాన్స్, జపాన్, యునైటెడ్ కింగ్ డమ్ మరియు యునైటెడ్ స్టేట్స్ వంటి ధనిక దేశాలలో మూడింట ఒక వంతుతో పోలిస్తే, ఆఫ్రికా దేశీయుల్లో మూడింట రెండు వంతులు 25 ఏళ్ళలోపు వారే. 2030 నాటికి, సబ్-సహారన్ ఆఫ్రికా లో 1980 లో కంటే, మూడున్నర రెట్లు అధికంగా యువత ఉంటారు. అరబ్ రాజ్యాలు, దక్షిణ మరియు పశ్చిమాసియాలలో కూడా చాలా పెద్ద సంఖ్యలో అంటే జనాభాలో సగం 25 ఏళ్ళలోపు యువత నివశిస్తున్నారు.

అరబ్ రాజ్యాలు, దక్షిణ మరియు పశ్చిమాసియా మరియు సబ్-సహారన్ ఆఫ్రికాలలో, పెరుగుతున్న యువ జనాంగానికి పనులు కల్పించేందుకు, 2020 నాటికి, ఇప్పటి స్థాయి నుండీ కేవలం పెరుగుతున్న నిరుద్యోగ రేటును తప్పించుకోవడానికే అదనంగా 57 మిలియన్ల ఉద్యోగాలు అవసరమవుతాయి.

మొదటగా, ఏది ఏమైనా, యువతను తగినంత ఆదాయం లేని పనిలో పడవేసే, లేదా నిరుద్యోగానికి గురి చేసే ఎనలేని నైపుణ్యాల కొరత గురించి ప్రభుత్వాలు తప్పనిసరిగా పట్టించుకోవాల్సిన అవసరం ఉంది. భర్తీ చేయడానికైనా, గణనీయమైన సంఖ్యలో ఉన్న యువతకు నైపుణ్యాలను అందిస్తే తప్ప, కేవలం మరిన్ని ఉద్యోగాలను కల్పించినంత మాత్రాన సమస్య సమసిపోదు,

### భారీ వ్యత్యాసాలు చాలామంది యువతను ఫౌండేషన్ నైపుణ్యాలను పొందనీయకుండా చేస్తున్నాయి

*నేను మరొకరికంటే పై స్థాయిలో ఉండాలంటే, నేను చదువుకుంటూనే ఉండాలి, అయితే, ఆర్థిక కారణాల వల్ల నేను చదుకుంటూ ఉండలేను. నేను భారంగా మారకుండా బడిమానేసి నా కోసమైనా నేను సంపాదించాలనుకున్నాను, కానీ నాకు ఉద్యోగం దొరకలేదు- నేను ఎలా చదువుకుంటూనే ఉండగలను?*

– యువకుడు, మెక్సికో

ఉపాధికి సిద్ధపడేందుకు, యువత అందరికీ కనీసం దిగువ సెకండరీ పాఠశాల వరకూ నయినా చదువుకొన్న విద్య ద్వారా పొందిన ఫౌండేషన్ నైపుణ్యాలు ఉండాలి. అయితే, ఈ నివేదిక కోసం విశ్లేషణ చేసిన యాభై తొమ్మిదిదేశాలపైకీ, ముప్పై దేశాలలో 15 నుండి19 ఏళ్ళ వయసు వారిలో కనీసం సగం మందికి ఫౌండేషన్ నైపుణ్యాలు లేనట్లుగా తేలింది. ఇది అందుబాటు డేటా ప్రకారం ముప్పై సబ్-సహారన్ ఆఫ్రికా దేశాలపైకీ ఇరవై మూడు దేశాల పరిస్థితి. (చిత్రం12).

ఫౌండేషన్ నైపుణ్యాలు పొందకపోవడానికి వివిధ విధాన నిర్ణయాల స్పందనల కారణాలున్నాయి. బుర్కినా ఫాసో, మాలీ మరియు నైజర్ లలో, 15 నుండి19 ఏళ్ళ వయసుకు చేరిన ప్రతి ఐదుమందిలో ముగ్గురు బడికి వెళ్ళనే లేదు, కాబట్టి వారికి ఉద్యోగాలు లభించే అవకాశమే లేదు. చాలా సబ్-సహారన్ ఆఫ్రికా దేశాలలో, తరచుగా చాలామంది ప్రాథమిక బడి పూర్తి చేయకముందే బడి మానేస్తున్నారు. రువాండాలో, చాలా మందికి ప్రాథమికపాఠశాల అనుభవం కొంత ఉంది కానీ, ప్రాథమిక విద్య పూర్తి కాకుండానే సగం మంది బడి మానేస్తున్నారు.

చాలా అల్పాదాయ దేశాలలో, చాలా పెద్ద సంఖ్యలో 15 నుండి 19 ఏళ్ళలోపు వాళ్ళు ఈ సమయానికి కనీసం దిగువ సెకండరీ విద్యను పూర్తి చేయాల్సి ఉండగా ఇంకా ఇప్పటికీ ప్రాథమిక పాఠశాలల్లోనే ఉంటున్నారు. ఉగాండాలో ఈ దశలో 35% ప్రాథమిక పాఠశాలల్లో ఉన్నవారు , ఉదాహరణకు, ఈ స్థాయిని దాటి ముందుకు వెళ్ళడానికి అవకాశాలు చాలా పరిమితం.

15 నుండి 19 ఏళ్ళలోపు వాళ్ళు దిగువ సెకండరీ విద్యను పూర్తి చేసుకొన్న ఇండియా, ఇండోనేషియా మరియు సిరియన్ అరబ్ రిపబ్లిక్ దేశాలలో కూడా చాలామంది సెకండరీ పాఠశాలకు ముందే బడి మానేసినవారు మళ్ళీ బడికి వెళ్ళకుండానో, లేదా ఇప్పటికీ ప్రాథమిక బడుల్లో మాత్రమే ఉంటున్నవారు ఉన్నారు.

**నైజర్ లో, దాదాపు 15-19 ఏళ్ళ వ్యక్తులు ఐదు మందిలో ముగ్గురు ఎప్పుడూ బడికి వెళ్ళనే లేదు**

విద్య మరియు నైపుణ్యాలకు పేదరికమే అతి పెద్ద అడ్డంకి. ఈజిప్ట్ లో ధనిక పిల్లలందరూ ఎగువ సెకండరీ పాఠశాలను దాటి ముందుకు వెళుతుంటే, ప్రతి ఐదుమంది నిరుపేదలలో ఒకరు ప్రాథమిక బడికి వెళ్ళనే వెళ్ళరు.


చాలామంది పిల్లలు మరియు యుక్తవయస్కులు పేదరికం కారణంగా స్కూల్లో ఉండకపోవడం అటుంచి పనుల్లో ఉంటున్నారు. 2008లో, ప్రపంచవ్యాప్తంగా 5 నుండి 17 ఏళ్ళలోపు వాళ్ళు దాదాపు 115 మిలియన్ల మంది ప్రమాదకర పనుల్లో ఉంటున్నారు. నైపుణ్యాలను అందుకొనే సామర్థ్యంలేక, వారు తక్కువ వేతనానికి పని చేస్తూనో, రక్షణలేని ఉద్యోగాలు చేస్తూనో ఉన్నారు.

ప్రతికూలతల నేపథ్యంలో ఉన్నవారు తమ కుటుంబాలకు ఆర్థికంగా చేదోడు ఇవ్వాల్సి ఉండటంతో, పిల్లలు పెరిగే కొద్దీ, పేదలు ధనికుల మధ్య తారతమ్యం పెరుగుతూనే ఉంది. కొలంబియా మరియు వియత్నాంలలో, చాలామట్టుకు పిల్లలందరూ బడికి వెళతారు. అయితే ధనిక కుటుంబాల్లోని చాలామంది యువత సెకండరీ పాఠశాల వరకు మాత్రమే చదువుకొంటారు. వియత్నాం లోని పేద కుటుంబాల్లోని పిల్లలు మూడింట రెండు వంతులు సెకండరీ పాఠశాల వరకు వెళితే, కొలంబియాలో సగం మంది మాత్రమే వెళతారు.

చాలా పేద దేశాలలో, బాలురకంటే బాలికలు తక్కువగా ఫౌండేషన్ నైపుణ్యాలను సంపాదించుకొంటారు. అల్పాదాయ దేశాలలోని ధనిక కుటుంబాల్లో ఎక్కువగా జెండర్ వ్యత్యాసాలు కనిపిస్తాయి. కాగా, పేద కుటుంబాల్లోని బాల బాలికలకు అవకాశాలు చాలా పరిమితంగా ఉంటాయి. బుర్కినా ఫాసో లో, ధనిక కుటుంబాల్లోని బాలికలు 40% పోలిస్తే దాదాపు 60% బాలురు దిగువ సెకండరీ పాఠశాలకు చేరతారు, చేరతారు. అతి పేద కుటుంబాల పైకీ, కేవలం 5% పిల్లలు మాత్రమే దిగువ సెకండరీకి చేరగా, అదే నిష్పత్తిలో బాల బాలికలు ప్రవేశం పొందుతారు.

**చిత్రం 12: చాలామంది యువత, పునాది నైపుణ్యాలను అందుకోలేక పోతున్నారు**

15- 19-ఏళ్ళ వయస్కుల విద్య స్థితి, దేశాన్ని బట్టి, తాజా అందుబాటులోని సంవత్సరం




మూలం: యుఐ ఎస్ (2012a).

మధ్యాదాయ దేశాలలో ఇందుకు వ్యతిరేకదిశ ఉన్నది వాస్తవమే. అక్కడ, అతి పేద కుటుంబాల్లో లింగ్ వివక్ష ఉంది. అయితే ధనిక కుటుంబాల్లోని చాలా మంది యువత బాలురయినా లేదా లికలయినా, ఫౌండేషన్ నైపుణ్యాలు ఆర్జించగలుగుతున్నారు. టర్కీలో, ధనిక కుటుంబాలలో జెండర్ సామ్యము ఉంది.అయితే, పేద కుటుంబాల్లో, 64% బాలురు 30% బాలికలు ఫౌండేషన్ నైపుణ్యాలు కలిగియున్నారు.

అక్కడ నివశిస్తున్న యువత యొక్క విద్య అవకాశాలు, గ్రామీణ /పట్టణ లేదా ప్రాంతీయ విభాజనల్లో సైనా జెండర్ చే మరోసారి నిర్ణయించబడతాయి. గ్రామీణ ప్రాంతాల్లో నివశిస్తున్న యువతులు కనీస ఫౌండేషన్ నైపుణ్యాలను పొందగలుగుతున్నారు. పాకిస్థాన్ లో, ఎగువ సెకండరీ పూర్తిచేసుకొన్న 15 నుండి 19 ఏళ్ళ వయస్కుల భాగము గ్రామీణ ప్రాంతాల్లో కంటే పట్టణ ప్రాంతాల్లో సుమారుగా రెట్టింపు ఉంది. దాదాపు దేశం లోని సగం మంది గ్రామీణ స్త్రీలు ఎప్పుడూ బడికి వెళ్ళనే లేదు, అయితే 14% పట్టణ పురుషులు మాత్రం వెళ్ళగలిగారు. ఇండియాలోని కేరళలో, మొత్తం అందరూ ఫౌండేషన్ నైపుణ్యాలను పొందియుండగా, బీహార్ లో ఆ అవకాశం కేవలం 45% మందికి మాత్రమే లభించింది. అందులో 57% బాలురు మరియు 37% బాలికలు ఉన్నారు.

అవకాశాలలో అటువంటి తేడాలు నిస్సందేహంగా కొంతవరకు పేదరికం వల్లనే కావచ్చు,అయితే అవి ప్రభుత్వ వనరుల పంపిణీలో అసమానతలపై కూడా ఆధారపడి ఉంటాయి. కెన్యాలోని మురికి వాడల్లో, ఉదాహరణకు, వారు ఉంటున్న ప్రాంతాల్లో బడులు లేవు కాబట్టి చాలా మంది పిల్లలు ఫౌండేషన్ నైపుణ్యాలను పొందుతారని ఆశించలేము. యువత ఉద్యోగ విపణిలో వారి సంపద కారణంగానో, జెండర్ లేదా నివాసప్రాంతము కారణంగానో వివక్షకు గురికాకుండా వనరుల సరఫరాను సక్రమంగా మరోసారి సమీక్షించుకోవాల్సిన అవసరాన్ని ఇది ఎత్తిచూపుతోంది.

### యువత ప్రాథమిక అక్షరాస్యత మరియు సంఖ్యాజ్ఞానం పొందాలంటే వారికి రెండో అవకాశం కావాలి

*ప్రస్తుతం నా విద్య మరియు నైపుణ్యము చాలినంతగా లేవు, అయితే భవిష్యత్తులో నేను శిక్షణకు వెళ్ళినట్ల యితే, నేను వాటిని [ప్రాథమిక నైపుణ్యాలు] పొందగలనన్న నమ్మకం ఉంది.*
– యువతి, ఇథియోపియా

ఫౌండేషన్ నైపుణ్యాలు లోపించిన యువతకు రెండో అవకాశాన్నిచ్చే సవాలు యొక్క తీవ్రత, ఆ అవసరాన్ని ప్రభుత్వాలు గుర్తించడం కంటే కూడా చాలా అధికంగా ఉంది. ఈ సంవత్సరం యొక్క అందరికీ విద్య భౌగోళిక పర్యవేక్షణా నివేదిక,123 అల్ప మరియు మధ్యాదాయ దేశాల్లో, దాదాపు 200 మిలియన్ల మంది 15 నుండి 24 ఏళ్ళ వయసు వారు కనీసం ప్రాథమిక పాఠశాలను కూడా పూర్తి చేసుకోలేదని లెక్క కట్టింది. ఇది యువతలో ప్రతి ఐదు మందిలో ఒకరికి సమానము. అందులో 58% మహిళలే.

ప్రాంతాల వారీగా చూస్తే, సబ్-సహారన్ ఆఫ్రికా దేశాల్లో సుమారు ప్రతి మూడింటిలో ఒకటి, అరబ్ రాజ్యాల్లో ఐదింటిలో ఒకటి చాలా ప్రధానమైన నైపుణ్యాలను కలిగియుండని పరిస్థితి ఉంది. ఆ 200 మిలియన్లలో సగం కంటే ఎక్కువ మంది కేవలం ఐదు దేశాల్లో నివశిస్తున్నారు. అవి: బంగ్లాదేశ్, ఇథియోపియా, ఇండియా, నైజీరియా మరియు పాకిస్థాన్. ఫౌండేషన్ నైపుణ్యాలు లోపించిన వారిలో ఎక్కువమంది దక్షిణ మరియు పశ్చిమాసియా [91 మిలియన్లు] మరియు సబ్-సహారన్ ఆఫ్రికా (57 మిలియన్లు) లలో ఉంటున్నారు.

ప్రపంచ వ్యాప్తంగా అసంఖ్యాకంగా సృజనాత్మక రెండో అవకాశ కార్యక్రమాలు ఉన్నప్పటికీ, వాటిలో ఎక్కువగా స్వచ్ఛంధ సంస్థలు [NGOs] సమకూర్చినవి ఉండగా, వాటిని అందుకోగలుగుతున్న యువత సంఖ్య మాత్రం, కేవలం వాటి ఉపరితలాన్ని తాకుతున్నట్లు గానే ఉంటోంది. ఏడు దేశాలలో కొన్ని పెద్ద కార్యక్రమాలను విశ్లేషించి చూస్తే, అవి దాదాపుగా 2.1 మిలియన్ల పిల్లలు మరియు యువతను చేరుకోగలిగినట్లు తెలిసింది. ఇంకనూ ఆ ఏడు దేశాలలోని ఆ 15 మిలియన్ల యువత చాలా ప్రాథమికమైన నైపుణ్యాలను పొందడానికై రెండో అవకాశం పొందాల్సిన అవసరం ఉందని ఈ నివేదిక అంచనా వేస్తోంది.

**123 అల్ప మరియు మధ్యాదాయ దేశాలలోని దాదాపు 200 మిలియన్ యువతకు రెండో అవకాశం అవసరమై ఉంది**

అతి తక్కువ ఖర్చుతో ప్రాథమికమైన నైపుణ్యాలను పొందగల మార్గం ఏమిటంటే, అందరు పిల్లలూ మంచి నాణ్యత గల ప్రాథమిక విద్యను పూర్తి చేసుకొని సెకండరీ పాఠశాలకు కొనసాగడం అనేది నిర్వివాదమైన అంశం. చాలా మందికి ఇది వాస్తవం కానంతవరకూ, ఏది ఏమైనా, ఈ లక్ష్యాన్ని చేరుకోవాలంటే, ప్రాథమిక విద్యను కోల్పోయిన యువత అందరికీ రెండో అవకాశాన్ని అతి త్వరగా కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

### బదిలీ చేయదగ్గ నైపుణ్యాలు: పని ప్రపంచానికి సిద్ధత

*నీవు ప్రజలతోఎలా మాట్లాడాలి మరియు పనిచేసే వాతావరణం ఎలా ఉంటుంది అని ఒక పద్ధతి ప్రకారంగా బడి బోధిస్తుంది.*
– యువతి, యునైటెడ్ కింగ్ డమ్

ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకొనే యువత, మామూలు అర్హతలు గాకుండా, కనీసం గట్టి ఫౌండేషన్ నైపుణ్యాలు కలిగి ఉండి, వారి పరిజ్ఞానాన్ని సమస్యల పరిష్కారానికీ, చొరవ తీసుకొని సహ బృంద సభ్యులతో చర్చలు జరిపేందుకూ ఉపయోగించేలా అవసరమైన సామర్థ్యాలు కలిగియుండాలని ఉద్యోగనియామకాలు జరుపుకొనే వారు ఆశించడం సహజం. ఈ 'బదిలీ చేయదగ్గ నైపుణ్యాలు' ఒక పాఠ్య పుస్తకాన్ని బోధించడం వల్ల లభించవు, అయితే మంచి నాణ్యత గల విద్య ద్వారా వీటిని పొందవచ్చు. ఇంకనూ ఉద్యోగ విపణిలో కొత్త ఉద్యోగార్థులలో ఈ నైపుణ్యాల కొరత ఉందని ఉద్యోగనియామకాలు జరుపుకొనే వారు తరచుగా పేర్కొంటున్నారు.

ఎక్కువకాలం బడిలోగడపడం వల్ల సమస్యా పరిష్కార నైపుణ్యాలను పొందేందుకు సహాయపడగలదని ధనిక దేశాల నుండి కొన్ని దృష్టాంతాలు తెలియజేస్తున్నాయి. కెనడాలో, ఎగువ సెకండరీ పూర్తి చేసుకొన్న 20% వారితో పోలిస్తే, పూర్తి చేసుకోకుండానే బడి మానేసిన 45% మందిలో ఈ నైపుణ్యాల కొరత ఉంది.

ఒక మంచి నాణ్యత గల విద్య మనిషిలో ఆత్మ విశ్వాసాన్నీ నిబద్ధతనూ పెంచుతుంది. నిర్ణీత విద్య ద్వారా పొందిన బదిలీ చేయదగ్గ నైపుణ్యాలు, పేద దేశాలలో అసంఘటిత రంగములో పని చేస్తున్న చాలా మంది యువతను ఉద్యోగంపొందేలా విజయపథం లో నడిపిస్తాయి. ప్రతికూలతల్లో ఉన్న యువత ఈ నైపుణ్యాలను వృద్ధిపరచుకోవాలంటే ఇంకా చాలాచేయాల్సి ఉంది. దీనిని గుర్తించిన ఇండియాలోని ఆకాంక్ష అనే స్వచ్ఛంద సంస్థ, ముంబై మురికి వాడల్లోని ప్రతికూలతల్లో ఉన్న పిల్లలలో ఆత్మ గౌరవాన్ని పెంచేందుకు ఈ కార్యక్రమాలను ప్రవేశపెట్టింది.


© G.M.B. Akash/Panos

పాఠశాలపనితీరులోనూ మరియు నైపుణ్య సముపార్జనలోనూ గణనీయమైన మెరుగుదలను ప్రదర్శించిన పిల్లలలో ఈ ప్రభావము అనుకూలంగానూ త్వరితంగా చేరుకోనేలాగానూ ఉంది.

### *బడి నుండి పనికి మార్పు ఒక అపాయకరమైన ప్రక్రియ*

> *మీరు ఉద్యోగం కోసం చూస్తారు, వారు మీకు హై స్కూల్ డిప్లొమా ఉందా అని అడుగుతారు. అయితే మీకు అది ఉండదు.*
>
> – యువతి, మెక్సికో

చాలా మంది యువత బడి నుండి పనికి మారేటప్పుడు చాలా కష్టాలను ఎదుర్కొంటారు. ఒక ప్రతికూలాంశము ఏమిటంటే, యువతకు తరచుగా శ్రమ విపణిలో ఎదురైన అనుభవాలు, ఉద్యోగాలు దొరకని సందర్భాల్లోనూ, భద్రత లేని నాసి రకం ఉద్యోగాల్లోనూ తక్కువ వేతనం గల పనుల్లోనూ ప్రతిబింబిస్తుంటాయి. పేదరికం, జెండర్, వికలాంగత్వము వంటి విద్యకు గల ప్రతికూలతలకు సంబంధించిన అంశాలు, శ్రమ విపణికి సంబంధించి కూడా ప్రతికూలాంశాలుగా ఉంటాయి. ఇది తనంతట తానుగా కలిగే పరిణామము కాదు, నైపుణ్యాల అభివృద్ధిలో అసమానత, సామాజికఅంశాలు మరియు శ్రమ విపణిలో వివక్ష అన్నీ కలగలిపి ఈ ఫలితానికిదారి తీస్తాయి.

**ఆర్థిక పరిస్థితి తగ్గుముఖం పట్టిన తర్వాత ఇంతకు మునుపటికంటే 2011లో 29 మిలియన్ల ఉద్యోగాలు తగ్గిపోయాయి**

ప్రత్యేకించి ధనిక దేశాల్లోని కొద్దిమంది యువత, బడి మానివేసిన తర్వాత దీర్ఘకాలపు విడతలు నిరుద్యోగాన్ని ఎదుర్కొంటారు. ప్రపంచములోని దాదాపు 13% యువత 2011లో నిరుద్యోగులుగా లెక్కించబడ్డారు. వీరు 75 మిలియన్ల యువత, అంటే 2007లో ఆర్థికసంక్షోభం ఏర్పడినప్పటి కంటే దాదాపు 4 మిలియన్ల మంది ఎక్కువ. సగటున వయోజనులకంటే, యువతలో నిరుద్యోగము రేట్లు రెండు లేదా మూడురెట్లు ఎక్కువగా ఉంది. ఇది ఈజిప్ట్ లోని యువతకు ఆరు రెట్లు, దక్షిణాఫ్రికాలోని యువతకు రెండున్నర రెట్లు, ఇటలీలోని యువతకు నాలుగు రెట్లు అధికం.

సాధారణ ఆశయాల ప్రకారం వయసులో పెద్దవారి కంటే, చిన్న వారే తాము చేసే పనిని వదిలేసి బయట పడుతుంటారు. ఎందుకంటే ఎక్కే నిచ్చెనలో ఎప్పుడూ మొదటి మెట్టుమీదే ఉండాలని వారు భావిస్తుంటారు కాబట్టి. చాలా దేశాల్లో ఎక్కువమంది యువతకు మంచి ఉద్యోగాలు అనేవి అసాధ్యమైన అడ్డుకట్టలుగా ఉంటుంటాయి. 2000సంవత్సరాల మధ్యకాలంలో, ఆర్థికతిరోగమనం కంటే ముందుగానే ఇటలీలో, 17% of 15 నుండి 29ఏళ్ళవయసువారు చదువు మానేసిన ఐదు సంవత్సరాలపాటూ నిరుద్యోగులుగానే ఉన్నారు.

ఆర్థిక తిరోగమనం మొదలైనప్పటి నుండీ, యువతకు అవకాశాలు బాగా తగ్గిపోగా, ప్రత్యేకించి కింది స్థాయి విద్య గల వారు ఎక్కువగా ప్రభావితులయ్యారు. ఆర్థిక సంక్షోభము కంటే ముందు ఉన్న వాటిల్లో దాదాపు 29 మిలియన్ల ఉద్యోగాలు 2011 నాటికి ప్రపంచ వ్యాప్తంగా తగ్గిపోయాయి. ఉదాహరణకు, స్పెయిన్ లో నిరుద్యోగము రేట్లు ప్రత్యేకించి సెకండరీ విద్యను పూర్తి చేసుకోలేక పోయిన వారిలో 2007 మరియు2009 మధ్యకాలంలో గణనీయంగా పెరిగాయి.

ఏది ఏమైనా, నిరుద్యోగపు గణాంకాలు చాలా మంది యువత ఎదుర్కొనే దురవస్థకు పూర్తి చిత్రణను ఇవ్వజాలవు. కొద్దిమంది యువత, తమకు పని దొరుకుతుందనే నమ్మకం ఏ మాత్రం లేక పని కోసం వెతికే ప్రయత్నమే చేయరు అనే వాస్తవాన్ని అవి మరుగున పెడతాయి. వారి నిబద్ధతకంటే వారి స్తబ్ధతయే శ్రమ విపణిలో ఎక్కువగా ప్రతిబింబించినప్పటికీ, చదువులోగానీ, లేదా ఉద్యోగములో గానీ లేదా పనికోసం చురుకుగా ప్రయత్నించడంలో గానీ అనాసక్తంగా ఉన్నవారిని 'స్తబ్ధతలో ఉన్నవారు'గా పేర్కొంటుంటారు. పని పొందడంలో నిరుత్సాహానికి గురైన వారిని గనక లెక్కిస్తే, యువత యొక్క నిరుద్యోగ రేట్లు ఉదాహరణకు కామెరూన్ లో లాగా ఖచ్చితంగా పెరుగుతాయి.

ఎక్కువగా మహిళలనే 'స్తబ్ధతలో ఉన్న వారు'గా తరచుగా అంటుంటారు. కేవలం ప్రాథమిక చదువును పూర్తి చేసుకొన్న తర్వాత విద్యా వ్యవస్థ నుండి బయటకు వచ్చిన యువతలో జెండర్ వ్యత్యాసము తరచుగా ఎక్కువగా ఉంటుంది. జోర్డాన్ లో, కేవలం ప్రాథమిక విద్యను పూర్తిచేసుకొన్న 20% యువకులతో పోలిస్తే, 80% పైగా యువతులు, చురుకుగా ఉద్యోగాలు పొందడం లేదు.

యువతులు కూడా తరచుగా ఎక్కువ పని గంటల పని ఇళ్ళలోనో లేదా మరో చోటనో చేస్తుంటారు కానీ, మన విధాన నిర్ణేతలకు అది తక్కువగా కనిపిస్తూ ఉంటుంది. ఈ నివేదిక కోసం తొమ్మిది దేశాల లోని శ్రామికుల గురించి చేసిన విశ్లేషణలో, యువకుల కంటే ఎక్కువ మంది యువతులు మొత్తం తొమ్మిది దేశాల్లోనూ 'స్తబ్ధతలో ఉన్న వారు' గా గుర్తించబడ్డారు. గృహసంబంధిత పనుల్లో అసమానతలూ మరియు నియామక పద్ధతుల్లో వివక్షల కారణంగా పురుషుల కంటే తక్కువమంది మహిళలు పని కోసం ప్రయత్నిస్తారు.

పని దొరికిన మహిళలు తరచుగా పురుషులకంటే తక్కువ వేతనం తీసుకొంటుంటారు. ఇండియా మరియు పాకిస్థాన్ లలో, సగటున మహిళల కంటే పురుషులు 60% ఎక్కువగా సంపాదిస్తారు. చదువుకొన్న వారికి, అక్షరాస్యత మరియు సంఖ్యాజ్ఞానం తక్కువ స్థాయిలో ఉన్న వారికి వేతనంలో ఎక్కువ తేడాలు ఉంటాయి. అయినా, చదువు మహిళల యొక్కసంపాదనలో పెద్ద వ్యత్యాసాన్నే చేయగలుగుతుంది. పాకిస్థాన్ లో, ఉన్నత స్థాయి అక్షరాస్యత గల మహిళలు, అక్షరాస్యత నైపుణ్యాలు లేని మహిళల కంటే 95% ఎక్కువగా సంపాదిస్తున్నారు. పురుషుల్లో ఈ తేడా కేవలం 33% మాత్రమే.

అంగ వైకల్యం గల యువత చదువు మరియు పని రెండింటిలోనూ వాటిని అందుకొనేందుకు కష్ట సాధ్యమైన పరిస్థితిలో ఉన్నారు. కెన్యాలో అంగ వైకల్యంతో నివసిస్తున్న అతి కొద్ది మంది యువత ప్రాథమిక స్థాయినిదాటి చదువగలుగుతున్నారు. వారి తక్కువస్థాయి విద్య, వారిని ఉద్యోగులుగా స్వీకరించలేక పోవడం, కుటుంబాలు మరియు ఉద్యోగాలు ఇచ్చేవారిలో వారిపట్ల తగినంత శ్రద్ధ లేమి కారణంగా ఉద్యోగాలను పొందడంలో వారు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

చాలా మంది యువతకు ఉద్యోగము లేకుండా సౌఖ్యవంతమైన జీవితాన్ని గడిపేందుకు అవకాశం ఉండదు. వారు భద్రతలేని, తక్కువ స్థాయి,తక్కువ వేతనం వచ్చే ఉద్యోగాలను, తరచుగా ఎక్కువ గంటలు పని చేయాల్సి వచ్చే ఉద్యోగాలను ఎంచుకోక తప్పని పరిస్థితి ఉంది. కొందరికి ఇది మంచి స్థిరమైన ఉద్యోగానికి మొదటిమెట్టుగా ఉండవచ్చు. అయితే చాలా మందికి ఇది పని కొరకు వల లాంటిది, దీనినుండి బయట పడడం కష్టమవుతుంది.

ప్రపంచవ్యాప్తంగా, దాదాపు 152 మిలియన్ల యువత, అందులో 28% యువ శ్రామికులు రోజుకు US$1.25 యుఎస్ డాలర్ల కంటే తక్కువ వేతనంతో పని చేస్తూ ఉన్నారని అంచనా వేయబడింది. బుర్కినా ఫాసో, కంబోడియా, ఇథియోపియా మరియు ఉగాండా వంటి దేశాలలో, ఎప్పుడూ పని చేయని వారికంటే, పని చేస్తున్న వారే దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న పరిస్థితి మనకు అతి సాధారణంగా కనిపిస్తుంది.

వయోజనుల కంటే యువతయే తక్కువ వేతనాలకు పని చేస్తున్నారు. బుర్కినా ఫాసోలోని ఓగడోగోలో, పెద్ద వయసులోని వయోజనులు, చిన్న వయసులోని వయోజనుల కంటే సగటున రెండున్నర రెట్లు అధికంగా సంపాదిస్తున్నారు. యువత సహజంగా తమ వేతనాలు పెరుగుతాయని ఆశిస్తూ ఉండగా, కనీస వేతనం కంటే తక్కువ కూలీతో వాళ్ళు పని చేస్తూ ఉండాల్సి రావడం, వారు నిత్యావసరాల్ని తీర్చుకోలేనంతగా తక్కువ వేతనాల జీవితం లోకి నెట్టివేయబడుతున్నారు.

అల్పాదాయ దేశాలలో, సరియైన ఉద్యోగం కోసం వేచి యుండలేని తక్కువ చదువుకొన్న యువత, తక్కువ వేతనం అందుకొనే అతి ప్రమాదములో ఉన్నారు. మంచి వేతనాలు ఉండే ఉద్యోగాలను పొందడానికి ఇతర విధాలైన ప్రతిబంధకాలు ఉన్న చోట్ల, తక్కువ స్థాయి చదువు ఉండడం అనేది కొంతవరకూ అడ్డంకి అయినప్పటికీ, తక్కువ వేతనం ఉండే నాసిరకం ఉద్యోగాల్లో పని చేయడానికి మాత్రం ఖచ్చితంగా తక్కువ స్థాయి చదువే ప్రధాన కారణం. కంబోడియాలో ఉదాహరణకు, సెకండరీ విద్యతో ఉన్న 67% కంటె తక్కువగా ఉన్న వారితో పోల్చి చూస్తే, 91 % చదువు లేని యువత దారిద్ర్య రేఖకు దిగువన పని చేస్తున్నారు.

పేద దేశాలలోని గ్రామీణ ప్రాంతాల్లో నివశిస్తున్న యువత చాలా త్వరగా బడిని వదిలిపెట్టే పరిస్థితి ఉండి, నిరుద్యోగులుగా ఉండకుండా తక్కువ వేతనం వచ్చే పనుల్లో చేరిపోతున్నారు. కామెరూన్ లోని గ్రామీణ ప్రాంతాల్లో, ఉదాహరణకు, నిరుద్యోగము రేటు కేవలం దాదాపు 1% మాత్రమే. వ్యవసాయము, పెద్దసంఖలో గల తక్కువ స్థాయి విద్యగల యువతకు పని చూపుతున్నది కానీ వేతనాలు మాత్రం చాలాతక్కువ. గ్రామీణ యువతలో చదువురాని వారు మూడింట రెండు వంతుల మంది, రోజుకు US$1.25 యుఎస్ డాలర్ల కంటే తక్కువ వేతనంతో పని చేస్తూ ఉంటే, గ్రామీణ, చదువుకోని మహిళల పరిస్థితి ఇంకా దుర్భరం.

సెకండరీ విద్యను పూర్తిచేసుకొన్నయువత, సరియైన వేతనము వచ్చేఉద్యోగాలను వెతుక్కోగల సమర్ధత జెండర్ అంశముపై ఆధారపడి ఉంటుంది. నేపాల్ లో, సెకండరీ విద్యను పూర్తిచేసుకోని యువకులు బాగా చదువుకొన్న యువతుల కంటే ఎక్కువగా సరియైన వేతనం సంపాదిస్తున్నారు. 40% కంటే ఎక్కువ మంది దారిద్ర్య రేఖకు ఎగువన జీవిస్తుండగా సెకండరీ విద్యనుపూర్తి చేసుకొన్న యువతులు మాత్రం 30% కంటే తక్కువగా ఉన్నారు.

## శ్రేయస్సు కొరకు నైపుణ్యాలను పెట్టుబడిగా పెట్టడం


*విద్య కొరత ఉంది కాబట్టి మేము ఉద్యోగాలు సంపాదించుకోలేము మరియు మా జీవితాలను మెరుగుపరచుకోలేము . మాకు ఎదుగుదల లేదు.*

– యువకుడు, ఇండియా

నిరుద్యోగము, అసమానత మరియు పేదరికమును తగ్గించి పురోగతిని పెంచడంలో నైపుణ్యాల అభివృద్ధి చాలా కీలకం. అది ఒక తెలివైన పెట్టుబడి కూడా - విద్యకోసం ఖర్చు చేసే ప్రతి US$1 యుఎస్ డాలరు నుండి, US$10 - US$15 యుఎస్ డాలర్లను ఉత్పత్తి చేయవచ్చు. ప్రపంచములోని నలభై ఆరు అతి పేద దేశాలలో గల 15 ఏళ్ళ వయసు గల వాళ్ళు 75% మంది ఒకవేళ గణితంలో అతితక్కువ ఒఇసిడి గీటురాయిని అందుకోగలిగితే, ఆర్థిక పెరుగుదల తన ప్రాథమిక స్థాయికంటే 2.1% మెరుగై, దాదాపు 104 మిలియన్ల మంది అతి దారిద్ర్యము నుండి బయటపడగలుగుతారు.

నైపుణ్యాల అభివృద్ధికి కొంతమాత్రంగా ప్రణాళికలు చేసి, అమలు చేయడంతో కేవలం ముప్పై సంవత్సరాల్లోనే పేదదేశంగా ఉన్న రిపబ్లిక్ ఆఫ్ కొరియా, ధనికదేశంగా రూపు దిద్దుకోగలిగింది. ఆ రాజ్యం, మొత్తం జనాభాకూ సార్వత్రిక ప్రాథమిక విద్య, ఆ తరువాత సెకండరీ విద్యను పూర్తిచేయించి,వారిలో నైపుణ్యాలను పెంపొందించ గలిగింది. ఆ తర్వాత అది, నైపుణ్యాలపై శిక్షణ ఇచ్చి పరిశ్రమలను నెలకొల్పడంలో దృష్టిని లగ్నం చేసింది. ఒక్క మాటలో చెప్పాలంటే, ఆ రాజ్యం,డిమాండుకు తగ్గట్టుగా నైపుణ్యాలను సరఫరా చేయడంలో కీలక పాత్రను పోషించింది.

దశాబ్దాల కొద్దీ ఏ మాత్రం ఎదుగుదల లేకుండా, లేదా స్వల్ప ఎదుగు దలతో, సబ్-సహారన్ ఆఫ్రికా దేశాలు, 2000 సంవత్సరాల్లో పటిష్ట మైన పెరుగుదలను నమోదు చేసుకొన్నాయి. ఈ ప్రాంతం లో గల మూడోవంతు దేశాలు,కనీసం6% పెరుగుదల రేటును సాధించాయి. వాటిలో కొన్ని 21 వ శతాబ్దం మధ్యలోకల్లా, మధ్యాదాయ దేశపు హోదా సాధించగలమని ఆశాభావంతో ఉన్నాయి. శ్రమ విపణి యొక్క అవసరాలను తీర్చగల విద్య మరియు నైపుణ్యాల శిక్షణకు ప్రభుత్వము పెట్టే పెట్టుబడులతో సమన్వయం చేసుకొన్నపటిష్ట ఆర్థిక విధానాల మీద, సబ్-సహారన్ ఆఫ్రికాలో సుస్థిరమైన పెరుగు దల ఆధారపడి ఉంటుందని రిపబ్లిక్ ఆఫ్ కొరియా మరియు ఇతర తూర్పు ఆసియా ' టైగర్ల' అనుభవాలు తెలియజేస్తున్నాయి.


© Mikkel Ostergaard/PANOS

**యువతలో పావువంతు వారికి రోజుకు US$1.25 యు ఎస్ డాలర్ల వేతనం లభిస్తోంది.**

**అందరు యువతనూ దిగువ సెకండరీ స్థాయి విద్యలో చేర్చాలంటే 8 బిలియన్ల యుఎస్ డాలర్లు వ్యయం అవుతుంది.**

### చాలా ప్రభుత్వాలు నైపుణ్యాలను నిర్లక్ష్యం చేస్తాయి మరియు ప్రతికూలతలు గలవారు అంతా కోల్పోతారు

నైపుణ్యాల అభివృద్ధి యొక్క విలువకు తగిన స్పష్టమైన ఋజువు లున్నప్పటికీ, దీనికి తగినంతగా ప్రాధాన్యత లభించడంలేదు. నలభై ఆరు దేశాలలో పెద్ద సంఖ్యలోని యువత జనాభాలతో జరిపిన ఒక విశ్లేషణ ప్రకారం, వారిలో చాలా మంది అల్ప మరియు దిగువ మధ్యాదాయవర్గాలకు చెందిన వారు, సగం మంది మాత్రమే పొందినట్లు, లేదా పొందుతున్నట్లు, నైపుణ్యాల అభివృద్ధికి సంబంధించి, ఒక సాంకేతిక మరియు వృత్తిపర విద్య మరియు శిక్షణ వ్యూహం పైనో లేదా ఒక విశాల నైపుణ్యాల అభివృద్ధి వ్యూహం పైనో ఒక విధాన పత్రము దృష్టి పెడుతున్నట్లు తెలియవచ్చింది.

నైపుణ్యాల అభివృద్ధి ప్రణాళికలు జరిగిన చోట్ల, అందులో చాలా విభాజనా ఖండాలుగా, సరైన సమన్వయ లేమితో, మరియు శ్రమ విపణి డిమాండుకు తగ్గట్టుగా లేనట్లుగా రూపొందించబడియుండి, దేశాల అభివృద్ధి ప్రాధాన్యతలకు తగ్గట్టుగా లేని పరిస్థితిలో ఉన్నాయి. నైపుణ్యాల అభివృద్ధికి సంబంధించిన బాధ్యతలు వివిధ ఏజెన్సీల మధ్య విడగొట్టబడి, జవాబుదారీతనం లేకుండాపోయింది.

నైపుణ్యాల అభివృద్ధికి, ప్రతికూలతల్లో ఉన్నవారిని చేరుకోవడానికి తగు లక్ష్యాలతో సహా తగు వ్యూహాత్మక ప్రణాళికలు లేకపోవడం, పలు అభివృద్ధి వ్యూహాల హ్రస్వ దృష్టిని తెలియజేస్తోంది. ఈ నివేదిక కోసం సమీక్షించిన నలభై ఆరు దేశాల పైకీ, సగం కంటే తక్కువగానే అనియత రంగములోని యువతకు సంబంధించిన నైపుణ్యాల అభివృద్ధిని ప్రస్తావిస్తున్నాయి. ఏది ఏమైనా,కొన్ని ఆ అవసరాన్ని గుర్తించి అందుకు తగ్గట్టుగా ప్రయత్నాలుచేస్తున్నాయి.

ఉదాహరణకు, ఇథియోపియా, నైపుణ్యాల అభివృద్ధిని, 2025నాటికి మధ్యాదాయ దేశంగా తన స్థితిని పొందాలనే తన ఆశయాలకూ మరియు పెరుగుదల చేకూర్పు వ్యూహాలకూ మూలకారణంగా భావిస్తోంది. 2020 నాటికి అది,సార్వత్రిక సెకండరీ పాఠశాల చేరికను సాధించాలని లక్ష్యంగా చేసుకొని, వ్యవసాయ మరియు పారిశ్రామిక రంగాలలో నైపుణ్యాలను అభివృద్ధి పరచుకొంటోంది. చాలామంది ప్రతికూలతల్లో ఉన్న యువత పనిచేస్తున్న సూక్ష్మ మరియు చిన్న పరిశ్రమల ఉత్పాదకతను వృద్ధి చేయాలనే గణనీయమైన ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయి.

ప్రాథమిక పాఠశాల నుండి బడి మానేసిన యువతను మళ్ళీ విద్య లేదా శిక్షణల్లో పాల్గొనేట్లుచేయడానికి దాదాపు పాతిక భాగం దేశాలు మాత్రమే తమ వ్యూహాలను విశ్లేషిస్తున్నాయి. ఉదాహరణకు, సియర్రా లియోన్, ఔత్సాహిక పారిశ్రామిక నైపుణ్యాలపై శిక్షణ నివ్వడమే లక్ష్యంగా ఒక సమగ్ర లక్షిత యువత ఉపాధి వ్యూహాన్ని రూపొందించింది. దిగువ సెకండరీ విద్యను పూర్తి చేసుకోకుండానే బడి మానేసిన దాదాపు 57% మంది 15 నుండి 19 ఏళ్ళ వయస్కులు ఉన్నసందర్భములో, ఈ వ్యూహము ఫౌండేషన్ నైపుణ్యాల కొరత ఉన్న యువతకు కావలసినంతగా శ్రద్ధ చూపలేక పోయినందువల్ల అక్కడ రెండో అవకాశ విద్యా కార్యక్రమాలు అవసరమై ఉన్నాయి.

యువత చాలా తక్కువగా విధాన నిర్ణయాలకు తమ అభిప్రాయాలను తెలియజేస్తారు. అయితే వారి గళాలకు తగిన ప్రాముఖ్యతను ఇవ్వాల్సియుంది. ప్రపంచ జనాభాలో ఆరోవంతు ఉన్న, 15 నుండి 24 ఏళ్ళ వయసు వ్యక్తులు సమాజములో చాలా క్రియాశీలక జనాభానుండీ, అదే విధంగా నిస్సహాయ మరియు శక్తిహీన వర్గాలనుండీ ఉన్నారు. చదువు వల్ల అనుభవము మరియు శిక్షణ మరియు మంచి ఉద్యోగాన్ని పొందాలనే తపనతో పాటుగా వారి స్వంత జీవితాల గురించి వారికి, విధాన నిర్ణేతలకంటే ఎక్కువ వాస్తవమైన అవగాహన ఉంది. ఒకవేళ ఎక్కడైనా అటువంటి వేదికల్లో పాల్గొనమని యువతను ఆహ్వానించినప్పుడు కూడా ప్రతికూలతల్లో ఉన్న వారి గళాలకు ప్రాధాన్యత ఇవ్వడం లేదు. యువతతో చర్చల్లో సాధారణంగా విద్యావంతులు మరియు మర్యాదస్థులకు చెందిన పట్టణ యువతే ఎక్కువగా పాల్గొంటారు, ఎక్కువ సంఖ్యలో ఉన్న పేద యువత గురించి చాలా తక్కువగా పట్టించుకుంటారు.

### ప్రతికూలతలు గల యువతకు నైపుణ్యాలు అందించాలంటే ఆర్థిక సాయాన్ని ఎక్కువ చేయాలి

నైపుణ్యాల అభివృద్ధికి దాతలు అత్యవసరంగా మూడుమార్గాలుగా నిబద్ధత చూపాల్సిన అవసరం ఉంది: యువత అందరూ కనీసం దిగువ సెకండరీ స్థాయి చేరునంతవరకూ బడిలోనే ఉండునట్లుగా దేశీయ కార్యక్రమాలకు మద్దతు నివ్వడం; ప్రాథమిక అక్షరాస్యత మరియు సాంఖ్యిక నైపుణ్యాలు పొందలేకపోయిన యువతకు రెండో అవకాశ కార్యక్రమాలకు మద్దతు నివ్వడం; మరియు ప్రతికూలతల్లో ఉన్నయువత గౌరవప్రదమైన జీవనం సాగించగల వేతనం పొందే అవకాశాలుమెరుగయ్యేట్లుగా తగు శిక్షణ నివ్వడం.

ఈ విధానానికి మరింత మెరుగైన లక్షిత నిధుల వ్యవస్థ కావాలి. 2015 నాటికి సార్వత్రిక ప్రాథమిక విద్యను సాధించడానికి కావాల్సిన US$16 బిలియన్ల యుఎస్ డాలర్లకు అదనంగా కేవలం అందరు యువతను దిగువ సెకండరీ స్థాయి చదువువరకూ చేర్పించడానికే ఏడాదికి మరో US$8 బిలియన్ల యుఎస్ డాలర్లు అవసరం అవుతుంది. ముఖ్యంగా విద్య మరియు శిక్షణ అతి పేద కుటుంబాల్లోని వారికే అవసరమవుతాయి, కాబట్టి వారంతట వారుగా ఆ ఖర్చులను భరించలేరు. సాయము నందించు దాతల మద్దతుతో ప్రభుత్వాలు, అందరు యువత, ఫౌండేషన్ నైపుణ్యాలు పొందే అవకాశాన్ని నియత విద్య ద్వారా కానీ లేదా రెండో అవకాశ విద్య ద్వారా గానీ అందుకొనేట్లుగా తమ మద్దతును కొనసాగించాల్సియుంటుంది.

నిస్సందేహంగా ఇంకా చేయవలసింది ఎంతో ఉన్నప్పటికీ, పలు పేద దేశాలు గత దశాబ్ద కాలంగా విద్యకు తమ మద్దతును పెంచాయి. అయినా కూడా, సెకండరీ విద్యకు చేయాల్సిన వ్యయాన్ని ఉన్నత విద్య పిండేస్తోంది. దీనితో పాటుగా కొందరు దాతలు ఫౌండేషన్ నైపుణ్యాల అభివృద్ధికే గణనీయ స్థాయిలో మద్దతునిస్తున్నారు. గత సంవత్సరకాలంలోనే దాతలు, US$3 బిలియన్ల యుఎస్ డాలర్లను నైపుణ్యాల అభివృద్ధికే ఖర్చుచేశారు. అందులో 40% మాత్రం నియత సాధారణ సెకండరీ విద్య మరియు వృత్తి శిక్షణలకు వ్యయం చేశారు.

ఆద్యంగా జర్మనీ, ఆ తర్వాత ప్రపంచ బ్యాంకు, ఫ్రాన్స్ మరియు జపాన్ దాతలు ఈ అంశంపై ఎక్కువ ప్రాధాన్యత నిస్తున్నారు. లక్సెంబర్గ్ మరియు స్విట్జర్లండ్ వంటి కొందరు అలాంటి దాతలు, వారి విద్యాపరమైన మద్దతు వ్యయాన్ని నైపుణ్యాల అభివృద్ధికే కేంద్రీకరిస్తున్నారు. జపాన్ వంటి దేశాలు తమ స్వంత అనుభవముతో నైపుణ్యాల అభివృద్ధి ద్వారా సంతృప్తికర పెరుగుదలను సాధించుకోగలిగాయి. ఫ్రాన్స్ యొక్క సహాయధనములోఎక్కువభాగం అభివృద్ధి చెందుతున్నదేశాలకు చేరనప్పటికీ; ఫ్రాన్స్ 2010లో పంపిణీ చేసిన US$248 మిలియన్ల యుఎస్ డాలర్లలో 60% నిధులు, రెండు అంతఃసముద్ర ఫ్రెంచి ప్రాంతాల సాధారణ సెకండరీ విద్య మరియు వృత్తి శిక్షణ లకు ఖర్చయ్యాయి.

విద్యకు బయటినుంచి వచ్చే నిధుల పెంపుకు రెండు సమర్ధవంతమైన మార్గాలున్నాయి: అభివృద్ధి చెందుతున్న దేశాలనుండి అభివృద్ధి చెందిన దేశాలకు ప్రాంతీయ స్థాయిల్లో చదువుకోడానికి వచ్చే యువతకు ప్రస్తుతం స్కాలర్ షిప్పుల కోసం వ్యయం చేస్తున్న నిధులను పున: పంపిణీ చేయడం; మరియు ప్రతికూలతల్లో ఉన్న యువతను లక్ష్యంగా చేసుకొని వారిలో నైపుణ్యాల అభివృద్ధికి గాను ఇంకా సమర్ధవంతంగా కృషి చేయులాగున కొత్తగా వస్తున్న దాతలను ప్రోత్సహించడం.


కొన్ని సందర్భాల్లో సామర్ధ్య పెంపుదల కోసం ఉన్నత విద్యకు సహాయం అందించడం ముఖ్య పాత్ర వహిస్తున్నప్పటికీ, దురదృష్టవశాత్తూ అది అభివృద్ధి చెందుతున్న దేశాలకు చాలా అరుదుగా చేరుతోంది. 2012 లో, మొదటిసారిగా ఒఇసిడి-డిఎసి, స్కాలర్ షిప్పులు మరియు బయటి విద్యార్ధుల విద్యా వ్యయము [అభివృద్ధి చెందుతున్న దేశాలనుండి వచ్చిన విద్యార్ధులకు దాత సంస్థలు చేసే వ్యయము) లకు కేటాయించిన సాయ నిధులలో నుంచి సెకండరీ విద్య తరువాతి స్థాయికి పంపిణీ చేసిన భాగము గురించి నివేదించమని దాతలను అడిగింది. ఆ విభాగాలలో 2010లో US$3.1 బిలియన్ల యుఎస్ డాలర్లకు సమానమైన నాలుగింట మూడువంతులు ప్రత్యక్ష సాయ నిధులు ఆ కేటగరీలో చేరాయి. (చిత్రం13).

2010లో, జపాన్ విద్యకు అందించేప్రత్యక్ష సాయ నిధులలో దాదాపు 40% జపాన్ లో చదువుకుంటున్నవిద్యార్ధుల స్కాలర్ షిప్పులకే వెళ్ళాయి. ఆ ఖర్చు పరిస్థితిని చూస్తే, ఒక నేపాలీ విద్యార్ధి స్కాలర్ షిప్పు మీద జపాన్ లో చదివేందుకు అయ్యే ఖర్చుతో నేపాల్ లో 229 మంది యువత సెకండరీ విద్యను అందుకోవచ్చు. 2010 లో జర్మనీ పంపిణీ చేసిన సాయ నిధులలో స్కాలర్ షిప్పులు మరియు బయటి విద్యార్ధుల విద్యా వ్యయము, అది సాధారణ సెకండరీ విద్య మరియు వృత్తి శిక్షణలకు ఖర్చుచేసిన ప్రత్యక్షసాయము కంటే దాదాపు పదకొండు రెట్లు ఎక్కువ. 2010 లో ఫ్రాన్స్ పంపిణీ చేసిన సాయ నిధులలో స్కాలర్ షిప్పులు మరియు బయటి విద్యార్ధుల విద్యా వ్యయము, అది సాధారణ సెకండరీ విద్య మరియు వృత్తి శిక్షణలకు ఖర్చుచేసిన ప్రత్యక్షసాయము కంటే దాదాపు నాలుగు రెట్లు ఎక్కువ. ప్రస్తుతం దాతలు వారి దేశాలలో చదువుతున్న విద్యార్ధుల మీద ఖర్చు చేస్తున్న సాయ నిధులు US$3.1 బిలియన్ల యుఎస్ డాలర్లలో కొంత భాగాన్ని ఒకవేళ అభివృద్ధి చెందుతున్న దేశాలకు గనక తిప్పి పంప గలిగితే, దానివల్ల ఫౌండేషన్ నైపుణ్యాల భారీ లోటును ప్రస్తావించడానికి సహకరించినట్లు కాగలదు.

బ్రెజిల్, చైనా, ఇండియా వంటి ఇప్పుడిప్పుడే ఉద్భవిస్తున్న దాతలు నైపుణ్యాల అభివృద్ధికి సాయమందించ గల ప్రధాన పాత్రధారులు కాగలరు. అలా చేయాలంటే, వారి మరింతగా విద్య మీద దృష్టిని లగ్నంచేసి, నైపుణ్యాల అభివృద్ధి లోని పెట్టుబడిని శ్రమ విపణి సంస్కరణలు మరియు పేదరిక తగ్గుదలతో అనుసంధానం చేసిన వారి స్వంత అనుభవము నుండి నేర్చుకొన్న పాఠాలతో ప్రతికూలతల్లో ఉన్న యువతకు ఆర్ధికసహాయాన్ని లక్ష్యంగా చేసుకోవాలి. 2008 నుండి 2010 వరకూ ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఏటా సాయమందించిన US$950 మిలియన్ల యుఎస్ డాలర్లలో కేవలం 2% మాత్రమే విద్యకు నిర్దేశించారు. అలాంటి ఇతర నూతనోద్భవ దాతలు, ప్రతికూలతల్లో ఉన్న యువతకు అందుబాటులో ఉండని ఉన్నత స్థాయిల విద్యకు ఎక్కువ సహాయాన్ని అందిస్తున్నారు.

**చిత్రం 13: కొందరు దాతలకు, సహాయము పెద్ద మొత్తం లో దేశం విడిచి బయటకు వెళ్ళదు**

విద్యకు ప్రత్యక్ష సాయంగా స్కాలర్ షిప్పులూ మరియు విద్యార్ధి వ్యయాలను అందించే అగ్ర భాగంలో ఉన్న నలుగురు దాతలు, 2010




*గమనిక:* ఈ చిత్రం కేవలం విద్యకు ప్రత్యక్ష సాయాన్ని మాత్రమే చూపిస్తుంది; సాధారణ విద్యా బడ్జెట్లను ఇది మినహాయించి చూపిస్తుంది. *వనరు:* ఒఇసిడి-డిఎసి (2012).

ప్రైవేటు రంగము కూడా నైపుణ్యాల శిక్షణపై మరింత ఎక్కువగా పెట్టుబడులు చేయాల్సియుంది. ఎందుకంటే, ప్రత్యేకించి అది, యువతను అప్రెంటిస్ షిప్ లలో ఉంచిన జర్మనీ మరియు స్విట్జర్లండ్ ల పరిశ్రమల లాగా ఉత్పాదకతను మరియు పోటీ తత్వాన్నీ పెంచే సమర్ధత గల ఒక నైపుణ్య శ్రామిక వర్గమునుండి లాభపడి నిలబడ గలుగుతుంది. ప్రైవేటు ఫౌండేషన్లు సృజనాత్మక ప్రాజెక్టులకు మద్దతు నిస్తున్నాయి. ముఖ్యంగా, ది మాస్టర్ కార్డ్ ఫౌండేషన్, యువత ఉద్యోగాన్ని సంపాదించుకోగల నైపుణ్యాలను పొందే కార్యక్రమాలకు ఆర్ధిక సహాయాన్ని అందిస్తోంది. అయినప్పటికీ, సవాలు యొక్క తీవ్రతను బట్టి చూస్తే, ఫౌండేషన్లు ప్రస్తుతం అందిస్తున్న సహాయం చాలా తక్కువ.

వివిధ మార్గాల నుండి వస్తున్న నిధులతో, ప్రభుత్వాలు, ఈ వనరుల ప్రభావము పెరిగేలాగా సమన్వయం చేసుకుంటూ వీటివల్ల ప్రతికూలతల్లో ఉన్న యువత తగు ప్రాధాన్యత పొందునట్లుగా నిర్ధారించుకోవాలి. ఈ వ్యయాన్నిక్రమ బద్ధంగా చేయదగిన మార్గాలలో ఒకటిగా – మంచి యాజమాన్యముతో శిక్షణ నిధులను వినియోగించడం. అది వివిధ వనరుల నుండి వచ్చిన నిధులను ఒక చోట క్రోడీకరించగలుగుతుంది. కంపెనీలు ఇందుకోసమే నిర్దేశించుకొన్న నిర్ణీత పన్నులు మరియు లెవీలు, ప్రభుత్వఅధీన నిర్వహణ మరియు పంపిణీల కొరకు సాయము నందించు దాతలనుండి నిధులను సమీకరించుకొని ప్రైవేటు రంగము శిక్షణను అందించాలి. నేపాల్ యొక్క ఉద్యోగ నిధి ప్రతికూలతల్లో ఉన్న యువతకు శిక్షణ నందించే విధానానికి చక్కని ఉదాహరణ. ఇక్కడ శిక్షణ నిధులు చక్కగా నిర్వహించబడి, దాని ఫలితము అనుకూలమైన రీతిలో ఉంది. 1999లో టునీషియా ఒక శిక్షణనిధిని ఏర్పాటు చేసి, మొత్తం యువతలో నాలుగో వంతు వారికి నైపుణ్యాల అభివృద్ధి పై శిక్షణ నిచ్చింది.

**2010లో, నాలుగింట మూడొంతుల సాయమును సెకండరీ విద్య తరువాతి స్థాయి విద్యార్ధుల స్కాలర్షిప్పులకు మరియు వారిపైపెట్టిన ఖర్చుకూ వ్యయం చేయడం జరిగింది**

## సెకండరీ విద్య: పనికి బాట వేసుకోవడం

యువత మంచి ఉద్యోగావకాశాలను మెరుగుపరచుకోవడానికి ఉపకరించే నైపుణ్యాలను సాధించడానికి సెకండరీ పాఠశాల ఒక కీలకమైన మార్గము. వివిధ సాధ్యతలు గల సామర్థ్యాలను అందించగల ఉన్నత నాణ్యత గల సెకండరీ విద్య యొక్కశ్రద్ధా నేపధ్యాలు కేవలం యువతను పని ప్రపంచములోనికి ప్రవేశ పెట్టడం మాత్రమే కాదు, అది ఆయా దేశాలకు విద్యావంతుల యిన శ్రామిక వర్గాన్ని అందించి టెక్నాలజీ రాజ్యమేలుతున్న ఈ రోజుల్లో పోటీలో నిలబడగలిగేట్లుచేస్తుంది.

**దిగువ సెకండరీ స్థాయి బడి వయసులో ఉన్న 71 మిలియన్ల యుక్త వయస్కులు ఇప్పుడు బడిలో లేరు**

ప్రపంచ వ్యాప్తంగా, 71 మిలియన్ల యుక్త వయస్కులు బడిలో చేర్చబడలేదు. మొత్తంమీద హెచ్చు స్థాయి చేరిక ఉన్న దేశాల్లో కూడా, గణనీయమైన సంఖ్యలో ముందుగానే బడి మానేస్తున్నారు (చిత్రం14). సగటున , యూరోపియన్ యూనియన్ దేశాలలోని 14% యువత దిగువ సెకండరీ విద్య కంటే ముందుకు వెళ్ళలేకపోతున్నారు. స్పెయిన్ లో, మార్చి 2012నాటికి ఆర్థిక సంక్షోభము యొక్కతీవ్రత మరియు 51% యువతలో గల నిరుద్యోగస్థాయి కారణాలుగా అతి హెచ్చుగా ప్రతిముగ్గురిలో ఒకరు సెకండరీ పాఠశాల నుండి డ్రాపవుట్ అయ్యారు. పని ప్రపంచములోనికి అడుగుపెట్టాలంటే, అన్ని దేశాలూ సెకండరీ విద్య యొక్కఆవశ్యకతను నిర్ధారించుకోవలసిన అవసరంఉంది.

### *సెకండరీ విద్యకుగల అడ్డంకులను తొలగించుకోవడం*

> *నా వద్ద పుస్తకాలకు మరియు ఏకరూప దుస్తులకూ డబ్బులేదు. మా కుటుంబ ఆర్థిక పరిస్థితి ఏమీ బాగా లేదు. నేను దినసరి కూలీ పని చేసి నా కుటుంబానికి చేదోడు నివ్వాలి. బడికి వెళ్ళడం కంటే డబ్బు సంపాదించడమే నాకు ఎక్కువ ముఖ్యం.*
>
> — యువకుడు, ఇండియా

క్రింది స్థాయి నుండి సెకండరీ చేరికకు విస్తరించుకోవాల్సియున్న చాలా పేద దేశాలు, తక్షణ సమస్యగా, పిల్లలు ప్రాథమిక విద్యా చక్రాన్ని పూర్తి చేసుకొనునట్లుగా ఇంకా నిర్ధారణ చేసుకోవాల్సి యుంది. దిగువ సెకండరీ పాఠశాలల్లో ప్రతి ఐదుగురిలోనూ ఒకరు చేరుతున్న నైజర్ లో, స్థూల చేరికా నిష్పత్తి కేవలం 62% మాత్రమే.

ప్రాథమిక విద్య పూర్తి చేసుకొన్న పిల్లలకు సెకండరీ విద్య ఖర్చులను రద్దు చేయవచ్చు. రవాణా ఖర్చులను భరించలేని స్థితిలో ఉన్న గ్రామీణ పేద కుటుంబాల్లోని వారికి అందుబాటులో ఉండని విధంగా సెకండరీ పాఠశాలలు తరచుగా పట్టణ ప్రాంతాల్లో నెలకొల్పబడి ఉంటాయి. సామాజిక మరియు సాంస్కృతిక అవరోధాలు బాలికలు యుక్తవయసుకు రాగానే బడికి కొనసాగించకుండా అడ్డుకోవచ్చు. ఈ అడ్డంకులను అధిగమించడానికి, యువత ఫౌండేషన్ నైపుణ్యాలను సుస్థిరపరచుకోవడానికి ప్రభుత్వాలు తగు సంస్కరణలను చేపట్టాల్సిన ఆవశ్యకత ఉంది.

కొన్ని సబ్-సహారన్ ఆఫ్రికా దేశాలు ప్రాథమిక మరియు దిగువ సెకండరీ విద్యకు అనుసంధానం చేయడం ద్వారా దిగువ సెకండరీ చేరికను బాగా పెంచుకోగలిగాయి. రువాండాలో, ఉదాహరణకు, తొమ్మిదేళ్ళ ప్రాథమిక విద్యా చక్రాన్ని ప్రవేశపెట్టడం, మరియు 2009లో దిగువ సెకండరీ పాఠశాల ఫీజులను రద్దుచేయడం వల్లఒక సంవత్సరం లోపుననే దిగువ సెకండరీ విద్యార్థుల సంఖ్య 25% పెరిగింది. దీనికి అదనంగా, కొన్ని ముఖ్య సబ్జెక్టులపై గమనం పెడుతూ పాఠ్యాంశ క్రమణికను మళ్ళీ సరిదిద్దడం, కొత్త విశ్లేషణా వ్యవస్థను ప్రవేశపెట్టడం జరిగింది.

అధికారికమైనవయినా, అనధికారికమైన వయినా ఫీజులు, పేద కుటుంబాలలోని యువత సెకండరీ విద్యలో చేరి కొనసాగకుండా తారతమ్యం లేకుండా ప్రభావితంచేస్తాయి. ఒకవేళ ప్రతికూలతల్లో ఉన్న వారిని చేరుకొనే లక్ష్యంగా ఫీజుల రద్దు చర్యలను తీసుకోక పోతే, అవి పేదవారు కానివారికి మేలు చేస్తాయి. ఉదాహరణకు కెన్యా సెకండరీ పాఠశాల వారికి ఫీజులను రద్దుచేసింది. అందువల్ల 2007 లో 1.2 మిలియన్ల చేరిక ఉండగా అది 2008లో 1.4 మిలియన్లకు చేరుకొంది. ప్రభుత్వాలు ఒక్కో విద్యార్థికి US$164 యుఎస్ డాలర్ల వంతున స్కూళ్ళకు పరిహారంగా చెల్లించాయి. ఇది ప్రాథమిక పాఠశాలలు ఒక్కో విద్యార్థికి తీసుకొనే మొత్తానికి పది రెట్లు ఎక్కువ. కొందరు పేద పిల్లలు మాత్రమే సెకండరీ పాఠశాల వరకూ వెళ్ళడంతో, ఈ విధానంవల్ల వాళ్ళు పెద్దగా లాభపడలేదు.

సరయిన చట్టబద్ధ వయసు రాకుండానే వివాహాలు చేయడం వంటి సామాజిక, సాంస్కృతిక మరియు ఆర్థిక అవరోధాలను మూట కట్టుకొనియున్న పరిస్థితులు, తరచుగా యువతులను చదువును కొనసాగనీయకుండా చేస్తున్నాయి. తల్లి కావడంతోనే విద్యకు పూర్తిగా విరామం కల్పించి,ఆ తర్వాత వారు బడికి తిరిగివెళ్ళడానికి గణనీయమైన అవరోధాలనుఎదుర్కొంటున్నారు. సబ్-సహారన్ ఆఫ్రికా, లాటిన్ అమెరికా, మరియు దక్షిణాసియా లలో 15 నుండి 19 ఏళ్ళ వయసు గల యువతులలో పది మందిలో ఒకరికంటే ఎక్కువగా గర్భిణీలుగా లేదా తల్లులుగా ఉన్నారు. ఈ నిష్పత్తి బంగ్లాదేశ్, లైబీరియా మరియు మొజాంబిక్ లలో 30% హెచ్చుగా ఉంటుంది.


యువ తల్లులకు విద్యను హక్కుగా చట్టం పేర్కొన్నచోట్లలో కూడా, ఈ హక్కును వారు సద్వినియోగం చేసుకొనేలాగున వారిని సాధికార పరచడానికి ఈ విషయంలో ఇంకా ఎంతో చేయాల్సి ఉంది. జమైకాలో ఒక ఫౌండేషన్ పేద గర్భిణీ ప్రౌఢలకు ఆహారం,రవాణా ఖర్చులు వంటి వాటిని అందిస్తూ,16 ఏళ్ళలోపు తల్లులను ప్రసవమైన తర్వాత మళ్ళీ బడిలో చేర్పించేందుకు తగు చర్యలను తీసుకొంటోంది. ఈ కార్యక్రమాలు చిన్నవయసులోని తల్లులను బడికి పంపించేటట్లుగా, 20 నుండి32% ఉన్నత పాఠశాల పూర్తి చేసుకొనేట్లుగా సహకరించాయి.

### *పని ప్రపంచానికి మరింతగా సరిపోయేలా సెకండరీ విద్య ను రూపొందించడం*

సెకండరీ విద్య, ఫౌండేషన్ నైపుణ్యాల మీద నిర్మించబడాలి మరియు అది, అందరు యువత బదిలీ చేయదగ్గ మరియు సాంకేతిక మరియు వృత్తి నైపుణ్యాలను అభివృద్ధి పరచుకొనేలా అందరికీ సమాన అవకాశాలను అందించి, మంచి ఉద్యోగం లేదా ముందుకు చదువుకొనేలా ఉండాలి. దిగువ సెకండరీ పాఠశాలలోని సాధారణ పాఠ్యక్రమణిక, పిల్లలందరూ తమ ఫౌండేషన్ నైపుణ్యాలను సుస్థిర పరచుకొనేలా చేస్తుంది. బడికి వెళ్ళుటలో వైఫల్యం చెంది, ఎక్కువ ప్రమాదములో ఉన్న విద్యార్థు లందరినీ కలిపి ఒక గ్రూపుగా చేస్తే,

**చిత్రం 14: కొంతమంది యువత కనీసం సెకండరీ పాఠశాలలో ప్రవేశించడం లేదు, మరియు చాలా మంది దానిని పూర్తి చేయడం లేదు**

దిగువ సెకండరీ స్థూల చేరిక నిష్పత్తి మరియు దిగువ నుండి సెకండరీ పాఠశాలకు వెళ్ళే అవకాశాలు, దేశం వారీగా, 2010




గమనికలు: ఎగువ సెకండరీ పాఠశాలకు పురోగమించే రేటు దిగువ సెకండరీ నుండి ఎగువ సెకండరీకి ఒక సంభావ్య పురోగమన సూచీ. ఎగువ సెకండరీ నుండి దిగువ సెకండరీ స్థూల చేరిక నిష్పత్తి ద్వారా దీనిని కొలుస్తారు. సాధారణంగా అందరు దిగువ సెకండరీ విద్యార్థులూ ఎగువ సెకండరీకి వెళితే నిష్పత్తులు 1. హోన్డురాస్ దిగువ సెకండరీ స్థూల చేరిక నిష్పత్తి 75% మరియు ఎగువ సెకండరీ స్థూల చేరికా నిష్పత్తి 71%. పురోగమన రేటు 95%గా లెక్కించబడింది, దిగువ సెకండరీకి వెళ్ళే అవకాశంవచ్చిన వారందరూ ఎగువ సెకండరీకి వెళతారనే సంకేత అంచనాలతో. ఈజిప్ట్ లో స్థూల చేరికా నిష్పత్తి దిగువ సెకండరీ స్థాయి వద్ద 94%. ఎగువ సెకండరీ స్థాయి వద్ద స్థూల చేరికా నిష్పత్తి 51% తో. ఈజిప్ట్ యొక్క పురోగమన రేటు దిగువ నుండి ఎగువ సెకండరీకి సుమారు0.54 గా అంచనా వేయబడింది(51/941. ఇది చాలా మందియువత దిగువ సెకండరీ విద్యలో పాల్గొనే అవకాశంకలిగియున్నారనీ, సగం మంది మాత్రమే ఎగువ సెకండరీకి కొనసాగుతారు అని సూచిస్తుంది. వనరు: అనెక్స్, గణాంక పట్టిక 7.

తక్కువఅంచనాలు, తక్కువ అనుసరణా స్వభావాలు, సహచర ప్రభావాలూ మరియు నేర్చుకొనే వాతావరణమూ,వారిలో నేర్వగల సాధ్యతలను తగ్గించి వేస్తాయి. ఈ కారణంగా, బోత్స్వానా , ఘనా, దక్షిణాఫ్రికా మరియు ఉగాండా వంటి కొన్ని అల్ప మరియు మధ్యాదాయ దేశాలు, కొత్త విశ్లేషణ అభ్యాసాలు, నేర్చుకొను సామగ్రి మరియు ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమాలతో కలిపి ఒక సాధారణ పాఠ్యక్రమాన్ని రూపొందించాయి.

ఎగువ సెకండరీ స్థాయివద్ద, బడినుండి పనికి సున్నితంగా మార్పు అవడానికి యువత, ఒక్కో రకమైన విభాగానికి సంబంధించి, పని అంశాలకు సంబంధించి కొన్ని బదిలీ చేయదగ్గ నైపుణ్యాలను, మరియు సాంకేతిక మరియు వృత్తి నైపుణ్యాలనూ నేర్చుకొనవలసి యుంటుంది. ఈ నైపుణ్యాలన్నింటినీ కలగలిపి స్థానికి విపణికి తగ్గట్టుగా సమానతతో అందించ గలిగితే అందరూ ప్రయోజనం పొందగల మంచి పాఠ్యాంశములు తయారవుతాయి.


© Stefan Erber/UNESCO

**తక్కువ పనితీరు గల విద్యార్థుల్ని సాంకేతిక మరియు వృత్తిపర విద్యలోనికి నెట్టడం వల్ల సామాజిక అసమానతలు ఇంకా గట్టిపడవచ్చు**

తక్కువ పనితీరు గల విద్యార్థుల్ని సాంకేతిక మరియు వృత్తి శిక్షణల్లోనికినెట్టడం వల్ల సామాజిక అసమానతలు గట్టిపడి పని కల్పించేవారు ఈ కార్యక్రమాల విలువను తగ్గించగల అవకాశం ఉంటుంది. 2009 లో పిసా సర్వేలో పాల్గొన్న ఇరవై రెండు దేశాలపైకి పద్దెనిమిది దేశాల్లో, వృత్తి విద్యా కేంద్రాలకు వెల్లువెత్తిన విద్యార్థులు, సగటున సాధారణ విద్యలో తమ తోటి వారి కంటే తక్కువ సామాజిక ఆర్థిక స్థితికి చెందిన వారే. సాధారణ సెకండరీ విద్యకూ మరియు సాంకేతిక మరియు వృత్తిపర విద్యకూ మధ్య పనితీరు తేడాలు అత్యధికంగా ఉన్న నాలుగు దేశాలలో సాంకేతిక మరియు వృత్తిపర విద్యలో, ప్రతికూలతల నేపథ్యాల్లో ఉన్నవారే ఎక్కువ నిష్పత్తిలో ఉన్నారు.

సాధారణ సబ్జెక్టులతో పాటుగా సాంకేతిక మరియు వృత్తిపర సబ్జెక్టులను కూడా ప్రవేశపెట్టి, స్థానిక శ్రమ విపణికి మరింత తగ్గట్టుగా చేయగలిగితే, చేరిక మరియు పూర్తి చేయడం రేట్లు బాగా పెరుగుతాయని ఒఇసిడి దేశాల నుండి కలిగిన అనుభవాలు సూచిస్తున్నాయి.

సబ్జెక్టు ఎంపిక మరియు తదుపరి విద్యకు అనుమతినిచ్చే పాఠ్యాంశ క్రమణికను ఎగువ సెకండరీ పాఠశాలల్లో మరింత సరళతరం చేయగలిగితే, అందరు విద్యార్థులకూ ప్రయోజనకరంగా ఉంటుందని సింగపూర్ అనుభవాలు తెలియజేస్తున్నాయి. ఏది ఏమైనా ఈ విధానానికి కొన్ని ప్రతిబంధకాలున్నాయి. అటువంటి సౌలభ్యాన్ని సమర్థవంతంగా అందించాలంటే, చాలా అభివృద్ధి చెందుతున్న దేశాలలో వనరుల కొరత, సామగ్రి కొరత మరియు అర్హులైన ఉపాధ్యాయుల కొరత ఎక్కువగా ఉంది. ఘనా, వైవిధ్యమైన సెకండరీ పాఠ్య క్రమణికను ప్రవేశపెట్టిన తర్వాత, వృత్తి విద్యా కోర్సులలో చేరిన వారి సంఖ్య 50% పెరిగింది. ఐతే పట్టణ ప్రాంత బడుల కంటే, గ్రామీణ ప్రాంత బడుల్లో నాణ్యత తక్కువగా ఉన్నప్పటికీ, కొత్త కోర్సులను బోధించే వ్యయము మాత్రం పట్టణ ప్రాంత బడుల కంటే, గ్రామీణ ప్రాంత బడుల్లో ఇరవై రెట్ల కంటే అధికంగా జరిగింది. ఒకవేళ ఉపాధ్యాయులకు సాంకేతిక మరియు వృత్తిపర సబ్జెక్టులపై తగు శిక్షణ నిచ్చి వనరుల్ని సమానంగా పంపిణీ చేయడం సాధ్యం కాకపోతే మాత్రం, గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు నాసిరకం శిక్షణతోనే తమ జీవితాన్ని ముగించుకోవాల్సివస్తుంది.

### *బడికి మరియు పనికి మధ్య గల అనుసంధానాన్ని బలోపేతంచేయడం*

> *కాలేజీలు మరియు స్కూళ్ళలోనూ, కేవలం ఒకరోజున బయటికి విడుదలచేసి ఏదో ఒక పని చేసి రవ్వంత అనుభవాన్ని సంపాదించుకోమంటే సరిపోదు. వారు అంతకంటే ఎక్కువ చేయాలి. బడిలో రెండు రోజులు, పనిలోమూడు రోజులు ఇలా చదువూ పనీ రెండింటినీ నేర్పి సమతూకం చేయాలి. ఆ విధంగా మీరు బడిలో ఉండాలి, మీకు కావాల్సిన దాన్ని మీరు నేర్చుకోవాలి, బయటకు వెళితే కొంత అనుభవం గడించడానికి వెళ్ళాలి.*
>
> – యువకుడు, యునైటెడ్ కింగ్ డమ్

బడి వదిలిన వారు ఉద్యోగం కోసం వెళితే, వారికి తరచుగా వచ్చే జవాబు ఏమిటంటే, వారికి పని అనుభవం లేదు కాబట్టి వారు ఉద్యోగానికి అర్హులు కారు అని. బడి విద్యకూ, ఇంటర్న్ షిప్ మరియు అప్రెంటిస్ షిప్ ల ద్వారా పని-ఆధారిత కార్యక్రమాలకూ అనుసంధానంచేయడం వల్ల యువత అనుభవపూర్వకంగా సమస్యా పరిష్కార నైపుణ్యాలను మరియు కీలకమైన పని ప్రదేశపు నైపుణ్యాలనూ నేర్చుకోవడానికి సహకరించినట్లవుతుంది.

అప్రెంటిస్ షిప్ లు ప్రత్యేకంగా కొన్ని సందర్భాల్లో విజయవంతమైనట్లుగా నిరూపితమయ్యాయి. ఉదాహరణకు, జర్మనీ ద్వి నమూనా ఒక కంపెనీలో పనిశిక్షణ మరియు పాక్షిక సమయములో తరగతి గది ట్యూషన్ తో సంయుక్తమైన రీతిలో నిర్వహించబడింది. ప్రభుత్వము, ఉద్యోగులు మరియు యజమానుల మధ్య పటిష్టమైన భాగస్వామ్యము మరియు నియంత్రణలు ఉండడం చేత ఇది జర్మనీలో బాగా పని చేస్తోంది.

తరచుగా అప్రెంటిస్ షిప్ లు ఉద్యోగాలకు దారి తీస్తాయి కాబట్టి, అవి యువతను బడిలో ఉండునట్లుగా సమాధానపరచి వారు చదువును పూర్తి చేసుకొనేలా చేస్తాయి. ఫ్రాన్స్ లో, అప్రెంటిస్ షిప్ లకు వెళ్ళడం అనేది దానిని పూర్తి చేసిన మూడు సంవత్సరాల లోపుగా ఉద్యోగం దొరికే అవకాశాలను ఎక్కువ చేసింది.

అప్రెంటిస్ షిప్ లు ప్రతికూలతల్లో ఉన్న వారికి ఒక విధమైన ప్రయోజనాన్ని కలిగించవచ్చు. అయితే, అప్రెంటిస్ షిప్ కార్యక్రమాలు వివక్షతో కూడుకున్నవి కూడా అయిఉండవచ్చు. యునైటెడ్ కింగ్ డమ్ లో, 44% శ్వేత జాతీయులైన యువతతో పోలిస్తే, నల్లజాతి మరియు ఇతర అభిజాత్య మైనారిటీ యువత 32% అప్రెంటిస్ షిప్ లలో ప్రవేశిస్తారు. మహిళలు చాలా తక్కువగా అప్రెంటిస్ షిప్ లు పొందుతారు, మరియు పురుషుల కంటే 21% తక్కువగా ఈ అవకాశాల నుండి సంపాదిస్తారు. ప్రతికూలతల్లో ఉన్న యువత మరింత ఎక్కువ కాలం అప్రెంటిస్ షిప్ లయందు నిలువడానికి పనికి మార్పు ప్రక్రియలో జపాన్ అనుభవము సూచించినట్లుగా కెరీర్ కౌన్సెలింగ్ బాగా సహాయపడగలదు.

నియత అప్రెంటిస్ షిప్ లు పేద దేశాలలో అమలుకు కష్టతరంగా ఉంటాయి. అయితే సరితూగదగ్గ పరిస్థితుల్లో పని చేస్తాయి. ఈజిప్ట్ తన స్వంత సందర్భానికి, శిక్షణ స్థలాలను ఇచ్చుటలో ముఖ్యపాత్ర వహించిన వ్యాపారసంస్థలతో కలిసి జర్మన్ నమూనాను అవలంబించింది. ఈ కార్యక్రమం లో పాల్గొన్న మూడోవంతు పట్టభద్రులు వెనువెంటనే ఉద్యోగం పొందగలిగారు, మరో 40% మంది తమ తదుపరి విద్యను కొనసాగించారు. ఏది ఏమైనా, అటువంటి వ్యవస్థలు, ప్రభుత్వము మరియు యజమానుల మధ్య గట్టి నమ్మకముతో నడుస్తాయి. కానీ, అటువంటి భారీ అనియత రంగాన్ని చాలా అల్పాదాయ దేశాల్లో చూడడం అంత సులభం కాదు.

### *బదిలీ చేయదగ్గ నైపుణ్యాలు అందరికీ: కోరుకుంటున్న అయితే సవాలైన లక్ష్యం*

బడిలో నేర్చుకొన్న నైపుణ్యాలు సబ్జెక్టుల విషయ పరిజ్ఞానమునకు అతీతంగా విస్తృతం కావాలి. ప్రాపంచిక ఆర్థిక స్థితిపై, టెక్నాలజీ రాజ్యమేలుతున్న ఈ రోజుల్లో యువత మంచి ఉద్యోగాలను పొందాలంటే, నేర్చుకొన్న జ్ఞానాన్ని వాస్తవ పని పరిస్థితుల్లో అన్వయింపజేయడం, విశ్లేషణ మరియు సమస్యా పరిష్కారము, సహచరులకు సరైనరీతిలో తెలియజేయగలగడం వంటివి నైపుణ్యాల అభివృద్ధిలో చాలా కీలకమైన అంశాలు అవుతాయి. దీనిని గుర్తించిన కొన్ని దేశాలు, బదిలీ చేయదగ్గ నైపుణ్యాలను వారి పాఠ్యాంశాలలో జొప్పించేందుకు కృషి చేస్తున్నాయి. ఉదాహరణకు, డెన్మార్క్, న్యూజిలాండ్ మరియు హాంగ్ కాంగ్ (చైనా),అన్నీ సమస్యా పరిష్కారాన్నే ముఖ్య పాఠ్యాంశముగా ప్రకటించుకొన్నాయి.

సమాచార సాంకేతిక పరిజ్ఞానమును చదువులో ఉపయోగించడమనేది విశ్వ వ్యాప్తంగా అందరికీ ప్రధాన అంశమయింది. అది నేర్పరితనాన్ని మెరుగుపరచడమే గాకుండా డ్రాపవుట్ ను తగ్గించి, యువతను పనికి సిద్ధం చేస్తుంది. ప్రత్యేకించి పేద దేశాలకు కంప్యూటర్లు చాలా ఖరీదైనవి కావచ్చు లేదా కొన్ని స్కూళ్ళకు కొరత కావచ్చు, అయితే రేడియో మరియు మొబైల్ ఫోన్లు చాలా వరకు మారుమూల ప్రాంతాలకు కూడా విస్తరించి ఉన్నాయి. ఉదాహరణకు, హోండురాస్ మరియు దక్షిణ సూడాన్ లో ఉపయోగిస్తున్న ప్రతిస్పందక రేడియో సూచనలు ప్రతికూలతల్లో ఉన్న గ్రూపులకు మెరుగ్గా నేర్చుకొనే అవకాశాలను తక్కువ ఖర్చులో అందిస్తున్నాయి. వీటి వినియోగము 20% వరకూ సామర్థ్యాన్ని పెంచుకొంది.

### *ముందుగా బడి వదిలే వాళ్ళకు ప్రత్యామ్నాయ మార్గాలను చూపడం*

మధ్యాదాయ మరియు ఉన్నత ఆదాయ దేశాలలో సైతమూ పెద్ద సంఖ్యలో యువత సెకండరీ పాఠశాలలను పూర్తి చేసుకోక ముందే బడి మాని వేస్తున్నారు. ఎవరైతే త్వరితంగా బడిని వదిలేస్తున్నారో, వారు పేద మరియు ప్రతికూలతల్లో ఉన్న కుటుంబాల్లోని వారే. వారు తమ చదువును కొనసాగించి తగు అర్హత మరియు నైపుణ్యాలను పొందునట్లుగా వారిని లక్ష్యంగా చేసుకొని మద్దతు నందించగలిగితే, వారు మంచి ఉద్యోగ అవకాశాలను పొందగలుగుతారు.

నెదర్లండ్స్ మరియు ఫిలిప్పైన్స్ లలో, స్కూళ్ళు, బడి మానేసే ప్రమాదములో ఉన్న వారికి తోడ్పాటు నందించుటకై, సంవత్సరం లో ఎప్పుడైనా ఎక్కడైనా మళ్ళీ చేరవచ్చు అనువంటి సరళీకృత విధానాలను అవలంబించాయి. న్యూ యార్క్ నగరం లో 17 నుండి 24 ఏళ్ళ వయసు మధ్యలోని వారిలో ప్రతి ఐదు మందిలో ఒకరు అటు బడిలోకానీ,ఇటు పనిలో కానీ లేకుండా ఉన్నారు. అటువంటి నిస్సహాయతలో ఉన్న యువత కోసం ఆవాస ప్రాంతాల్లో వేతనంతో ఇంటెర్న్ షిప్ మరియు వ్యక్తిగత కౌన్సెలింగ్ మరియు వర్క్ షాపులు అనే రెండు కార్యక్రమాలు లక్ష్యం చేయబడ్డాయి. ఈ విధానం, తొమ్మిది నెలల్లో దాదాపు సగం మందిని పని వెతుక్కొనేలా, ఐదో వంతు మందిని ఫౌండేషన్ నైపుణ్యాలను నేర్చుకోవడానికి మళ్ళీ చేరేలా చేసింది.

సార్వత్రిక మరియు దూరవిద్య, కమ్యూనిటీ శిక్షణ కేంద్రాలు లాంటి సెకండరీ పాఠశాల బయట నైపుణ్యాలను నేర్చుకొనే ప్రత్యామ్నాయ విధానాలను స్థానిక శ్రమ విపణి అవసరాలకు తగ్గట్టుగా మలచుకొని దీర్ఘ కాలిక ఆర్థిక నిబద్ధతలతో అనుసరించాలి. పైగా, అలా నేర్చుకొన్న నైపుణ్యాలను ఉద్యోగ సంస్థల యజమానులు గుర్తించేలా చేయాలి.

జాతీయ అర్హతా ప్రమాణాల వ్యవస్థ, ఉద్యోగ సంస్థల యజమానులకు, ప్రత్యామ్నాయ మార్గాలద్వారా నైపుణ్యాలు పొందిన యువత గురించిన సమాచారాన్ని అందించవచ్చు. జాగ్రత్తగా రూపొందించినట్లయితే, ప్రమాణాలు ముక్కలు కాకుండా, నియత సెకండరీ విద్యకు బయట నడిచే అర్హతావ్యవస్థలకు లోను కాకుండా అవి చాలా స్పష్టత నివ్వగలుగుతాయి. అయినా వాటిని అమలుపరచడం అంత తేలిక కాదు. ప్రభుత్వముతో సహా దీనిపట్ల శ్రద్ధ గల వ్యక్తులు, ప్రభుత్వము, శిక్షణ సంస్థలు, ఉద్యోగ దాతలు మరియు ట్రేడ్ యూనియన్ల మధ్య దగ్గరి సమన్వయ సహకారాలు ఇందుకు అవసరమవుతాయి.

**యునైటెడ్ కింగ్ డమ్ నందు మహిళా అప్రెంటిస్ లు పురుషుల కంటే 21% తక్కువ సంపాదిస్తున్నారు**

## పట్టణ యువతకు నైపుణ్యాలు: మెరుగైన భవిష్యత్తుకు ఒక అవకాశం

నేటి పట్టణ యువ జనాభా చరిత్రలో మున్నెన్నడూ లేనిసంఖ్యలో ఉండి ఇంకా పెరుగుతూనే ఉంది. ఈ జనాగం మునుపటి తరాలకంటే ఎక్కువ విద్యావంతులుగా, రాజకీయ మరియు సామాజిక మార్పులకు మరియుఆర్థిక పెర్గుదలకు ఒక మహత్తరమైన శక్తిగా ఆవిర్భవిస్తోంది. సహజ పెరుగుదల మరియు గ్రామీణ ప్రాంతాల నుండి వలసల ఫలితంగా, ప్రపంచములోని అన్ని అభివృద్ధి చెందుతున్న ప్రదేశాలలోనూ 2040 నాటికి, జనాభా పెరుగుదల, వచ్చే ముప్పైఏళ్ళలో పట్టణ ప్రాంతాల్లోనే కేంద్రీకృతమై గ్రామీణ ప్రాంతాల్లో కంటే పట్టణ ప్రాంతాల్లోనే ఎక్కువ మంది నివాసముండే పరిస్థితులు రాబోతున్నాయని అంచనా వేయడం జరిగింది.

**ఐదో వంతు దేశాలలో, గ్రామీణ యువత కంటే పట్టణ యువతకు విద్య తక్కువగా ఉంది**

### *చాలా మంది పట్టణ పేదలకు ఫౌండేషన్ నైపుణ్యాల కొరత ఉంది*

పట్టణీకరణ అతి వేగంగా జరుగుతుండడం పట్టణ పేదరికానికి దారి తీస్తూ, మురికివాడల పెరుగుదలకూ అనియత జనావాసాలు ఏర్పడడానికీ కారణమవుతోంది. నేడు నగరాల్లో నివసిస్తున్న ప్రతి ముగ్గురిలో ఒకరు మురికి వాడల్లో ఉండగా, సబ్-సహారన్ ఆఫ్రికాలో ఆ సంఖ్య రెండుకు పెరిగిపోయింది. మొత్తం మీద ఇటీవలి లెక్కలు 800 మిలియన్లకంటే ఎక్కువమంది మురికివాడల్లో ఉన్నారని చెబుతుంటే, 2020 నాటికి ఆ సంఖ్య889 మిలియన్లకు చేరుకో నుంది. ఆ జనావాసాల్లో ఉంటున్న యువత అనియత నిష్పత్తిలో కొనసాగుతోంది. నైపుణ్యాల శిక్షణ మరియు పని, గౌరవప్రదమైన పని లేకుండా జీవనపోరాటం చేస్తూ వారు నివసిస్తున్న పరిస్థితుల్లో నుండి వారికి తగు ప్రత్యామ్నాయాన్ని కల్పించగలదు.

పట్టణ పేదలలో విద్య లేకపోవడం అనే విషయాన్ని తరచుగా ఉపేక్షించడం జరుగుతోంది. గ్రామీణపేదలంటే మురికివాడల్లో నివసించేవారు తప్పనిసరిగా మెరుగ్గా నివసించి తీరాల్సిన పరిస్థితి లేదనీ, పట్టణ పేదరికం యొక్క వ్యాప్తి మరియు లోతులను తక్కువ అంచనా వేశారనే నెపంతో పట్టణ ప్రాంతాల్లోపల అసమానతలు తరచుగా చాలా విస్తారంగా ఉంటున్నాయి.

అభివృద్ధి చెందుతున్న చాలా దేశాలలో గ్రామీణ ప్రాంతాల కంటే పట్టణ ప్రాంతాల్లో విద్య అవకాశాలు చాలా విస్తారంగా ఉంటాయి. వాటిల్లో పట్టణ పేదలు మరియు గ్రామీణ పేదల మధ్య ఫౌండేషన్ నైపుణ్యాలను పొందడంలో తేడాలు పెద్దగా లేవు. నలభై ఐదు అల్ప మరియు మధ్యాదాయ దేశాలలో, పట్టణ పేదల కంటే కనీసం దిగువ సెకండరీ పాఠశాల విద్య ముగిసేవరకు విద్యను కొనసాగించడానికైనా పట్టణ ధనికులు చాలా ముందు ఉంటారు. వీటి పైకి పది దేశాలలో, 15 నుండి 24 ఏళ్ళ మధ్యవయసు గల వారిలో ఫౌండేషన్ నైపుణ్యాలు కొరవడిన వారు గ్రామీణ పేదలతో పోల్చిచూస్తే పట్టణ పేదల్లోనే ఎక్కువ ఉన్నారు. (చిత్రం15).

కంబోడియాలో, ఉదాహరణకు, గ్రామీణ పేదలు 82% మరియు పట్టణ ధనికులు 31% తో పోల్చిచూస్తే 90% పట్టణ పేద యువత తమ దిగువ సెకండరీ విద్యను పూర్తిచేసుకోలేదు. కెన్యాలో, నైరోబీ నుండి వచ్చియున్న వారిలో 60% మురికివాడల్లో నివసిస్తుండగా, యువతకు తక్కువస్థాయి నియత విద్య, సెకండరీ పాఠశాలలు తగినన్ని లేకపోవడం వల్ల మంచి ఉద్యోగాలు పొందే అవకాశాలు వారికి చాలా పరిమితంగా ఉన్నాయి.


### *పేద పట్టణ యువతకు ఉద్యోగం చాలా వరకూ క్రమ బద్ధంగా ఉండదు*

> *చాలా కాలం పాటూ ఉండే ఉద్యోగాన్ని పొందడం చాలా కష్టం. ఎక్కువ వ్యవధి పని అంటే ఒక వారం రోజులు. మరియు నా పనికి నేను రోజుకు 30 బిర్ లు [US$1.70యుఎస్ డాలర్లు] సంపాదిస్తాను.*
>
> – యువకుడు, ఇథియోపియా

నైపుణ్యాల కొరత మరియు విద్యకొరత, భారీ సంఖ్యలో పట్టణ పేదలను తగిన చట్టబద్ధత లేదా నియమాలు లేని చిన్న, అతి

**చిత్రం 15: పట్టణ ధనిక మరియు పేదల మధ్య భారీ వ్యత్యాసాలు**

దిగువ సెకండరీ స్థాయిని పూర్తిచేయకుండానే బడి మానేస్తున్న 15 నుండి 24 ఏళ్ళ మధ్య వయస్కులు, సంపద మరియు స్థానమును బట్టి, ఎంపిక చేసిన దేశాలు, ఇటీవలి అందుబాటు సంవత్సరం




వనరు: యుఐఎస్ (2012a).

చిన్న వ్యాపారాలలో పని చేసేందుకు వదిలేస్తూ ఉంది. అటువంటి నియమ బద్ధం కాని పనులు జీవనోపాయ కార్యక్రమాలైన చెత్త ఏరుకోవడం, వీధి వ్యాపారం, కుట్టుపని, దుస్తుల తయారీలో పని, కార్లరిపేరీ, నిర్మాణ పనులు, వ్యవసాయ పని, చేతి పని మొదలైనవి. అనియతమైన మరియు నియంత్రణ లేని ఈ ఉద్యోగాలు తరచుగా తక్కువ వేతనం గలిగి చాలా సున్నితంగా హీనమైన పని పరిస్థితిని కలిగి ఉంటాయి.

ప్రపంచ వ్యాప్తంగా నిస్సహాయస్థితిలోనికి లాగబడిన ప్రజల సంఖ్య, నియంత్రణ లేని పనుల్లో ఉన్నవారి సంఖ్యలను ఖచ్చితంగా లెక్కించడానికి సాధ్యంకాకపోయినా, అంతర్జాతీయ కార్మిక సంస్థ [ILO] ఆ సంఖ్యను 1.53 బిలియన్లుగా అంచనా వేసింది. అందులో అనియత రంగములోని వ్యవసాయేతర ఉపాధిలో 70% కంటే ఎక్కువ మంది కొన్ని సబ్-సహారన్ ఆఫ్రికా దేశాలలో ఉండగా, దాదాపు సగం కంటే ఎక్కువమంది పేద దేశాలయిన లాటిన్ అమెరికాలో ఉన్నారు. దక్షిణ మరియు పశ్చిమాసియాలో కూడా ఈ విధమైన ఉపాధుల్లో ఎక్కువమంది ఉన్నారు.

విద్య మరియు శ్రమ విపణిలోని వివక్షలు కొన్నిగ్రూపులకు అవకాశాలను కలిగించవు. చాలా సందర్భాల్లో యువతులు, అతి భారమైన వేతనం లేని ఇంటిపని చేస్తూనే, విద్య, శిక్షణ, మరియు వేతనం దొరికే పని కోసం ప్రయాణించడానికీ మరియు వాటిని అందుకోవడానికీ చాలా పరిమితుల నెదుర్కొంటారు. అనియత రంగములో కానీ, లేదా నియత రంగములో అనియతంగా గానీ ముప్పై తొమ్మిది దేశాల పైకీ, ఇరవై ఐదు దేశాల్లోని పురుషులకంటే ఎక్కువ మంది మహిళలు పని చేస్తున్నట్లుగా అంతర్జాతీయ కార్మిక సంస్థ ఇటీవల నిర్వహించిన సర్వే పేర్కొంటున్నది. మహిళలు చేసే పనుల శ్రేణిగా ఇవి పరిమితమయాయి: చాలామంది ఇంటిపనులకే అంకితమవుతారు, మరియు మహిళలు వ్యర్థాల సేకరణ, వీధి వ్యాపారం వంటి అనేక అనియత మరియు భద్రత లేని పనుల్లోనే ఎక్కువ ఉంటారు. పని లభించినప్పటికీ, వారు పురుషుల కంటే తక్కువగానే సంపాదిస్తారు. ఉదాహరణకు గ్రేటర్ బ్యూనోస్ ఎయిర్స్ లో, మహిళలు అనియత కంపెనీలలో పురుషుల కంటే 20% తక్కువగా సంపాదిస్తున్నారు.

యువతలో తగిన నైపుణ్యాలు ఉంటే అనియతరంగము మరింత ఆకర్షణీయమైన ఎంపిక అవుతుంది. ఏడు పశ్చిమ ఆఫ్రికా దేశాల రాజధానుల్లో ప్రాథమిక విద్యపూర్తి చేసుకొన్న,లేదా దిగువ సెకండరీ విద్య పూర్తి చేసుకొన్న అనియత రంగ కార్మికులు, పలు సందర్భాల్లో ఎటువంటి అర్హతా లేని కార్మికుల కంటే 20% నుండి50% వరకూ అధికంగా సంపాదిస్తున్నారు. అయితే చాలామంది ఫౌండేషన్ నైపుణ్యాలు లేకపోవడంతో అనియత రంగములో ప్రవేశిస్తున్నారు. రువాండాలో 2006లో నియత రంగములోపని చేస్తున్న40% తో పోలిస్తే అనియత రంగములో పని చేస్తున్నవారిలో 12% మంది మాత్రమే దిగువ సెకండరీ స్థాయి వరకూ చదువుకొన్నారు.

### *ప్రతికూలతలలో ఉన్న యువతకు నైపుణ్యాల శిక్షణావకాశాలను విస్తృత పరచడం*

ఆర్థిక తిరోగమనము కొనసాగుతున్న ఫలితంగా, తక్కువ నైపుణ్యాలతో అనియత ఉద్యోగాలలో దారిద్ర్య రేఖకు దిగువగా వేతనాలను పొందుతున్న స్థూల యువత సంఖ్య పెరుగుతూనే ఉంది. ఇది తీవ్రమైన అంశము కాబట్టి, జాతీయ నైపుణ్యాల అభివృద్ధి వ్యూహాలలో వారిని ముఖ్యంగా గమనము లోనికి తీసుకోవాల్సి యుంది. నలభై ఆరు అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఈ నివేదిక కోసం జరిపిన సమీక్ష, పట్టణ అనియత రంగ దోపిడీని ప్రస్తావించగల జాతీయ నైపుణ్యాల అభివృద్ధి వ్యూహము చాలా దేశాలకు లేదని తెలియజేస్తోంది.

ఈ సమస్యను లక్ష్యంగా చేసుకొన్న కొద్ది దేశాల్లో ఒకటైన ఇండియా, అనియత కార్మికుల మీద ఒక వ్యూహాన్ని రూపొందించింది. అది వీధి వ్యాపారము చేసుకొనే వారికి ఒక జాతీయ విధానాన్ని రూపొందించింది. ఇండియాలోని 10 మిలియన్ల వీధి వ్యాపారులు సూక్ష్మపరిశ్రమలను నడుపుతున్నట్లుగా అది తెలియజేస్తోంది. వారు తమ ఆదాయాన్ని పెంచుకొనేందుకై, అవసరమైన సాంకేతిక, వ్యాపార నైపుణ్యాల పెంపుదలకు తగు శిక్షణ పొందాలి.

అక్షరాస్యత మరియు సాంఖ్యిక నైపుణ్యాలు గల పట్టణ పేద యువతకు రెండో అవకాశ కార్యక్రమాలు చాలా ముఖ్యం. పలు స్వచ్ఛంద సంస్థలు ఎన్నో సృజనాత్మక విధానాలనుఅమలు చేస్తున్నప్పటికీ, ప్రపంచములోని చాలాభాగాల్లో ఎక్కువగా అవసరంఉన్న వారికి రెండో అవకాశాలు తరచుగా తక్కువ సంఖ్యలో ఉన్నాయి. అవి కూడా నాసి రకం సమన్వయముతో నడుపబడుతూ, తరచుగా వాటికి సంబంధించిన సమాచారము ప్రభుత్వాల వద్ద లేకుండా పోతోంది.

15 నుండి 24 ఏళ్ళ వయసుగల వారికి ఫౌండేషన్ నైపుణ్యాల విస్తరణ చేసి, దానితో పాటుగా వృత్తి శిక్షణ ఇచ్చినట్లయితే వారు భద్రత గల పని సంపాదించుకొనే అవకాశాలు పెరుగుతాయి. నేపాల్ లోని బడి బయట గల యువతకు ఉపాధికి శిక్షణ అనేది అటువంటి ఒక కార్యక్రమం. పక్కకు నెట్టివేయబడిన ప్రజలను చేరుకోవడంలో ఇది విజయవంతమయింది. ఇందులో ఉన్న విద్యార్థుల్లో 66% మంది ప్రతికూలతల్లో ఉన్నకులాలకు లేదా అభిజాత్య మైనారిటీవర్గాలకు చెందిన వారే. 206 ప్రాజెక్టు పట్టభద్రులను అధ్యయనం చేసిన ఒక పరిశీలన 73% మందికిఉపాధి లభించినట్లుగా నివేదించింది.

**శిక్షణతో పాటుగా నగదు బదిలీలు చిలీ లో మహిళలకు ఉద్యోగాలను పెంచాయి**

నైపుణ్యాల శిక్షణను అందించగల సమర్థవంతమైన మార్గం ఏమిటంటే, దానిని సూక్ష్మ ఋణాలు లేదా సామాజిక భద్రతా కార్యక్రమాలతో అనుసంధానం చేయడం. అది, స్వల్పకాలం లోనే లబ్దిదారులు పేదరికపు ఇబ్బందులను అధిగమించునట్లుగా చేస్తుంది. చిలీ సాలిడారియో 2002లో ప్రవేశపెట్టిన కార్యక్రమం ఉపాధి అవకాశాల పెరుగుదలను లక్ష్యంగా చేసుకొన్నశిక్షణను ప్రాధాన్యతను బట్టి ఎంపిక చేసుకోవడం, తక్కువ విద్యగల, వృత్తిపర అనుభవం లేని పేద మహిళలకు ఇతర రకాల సహాయముతో పాటుగా నగదు బదిలీని కూడా చేయగలిగింది. 2005లో ఈ శిక్షణా కార్యక్రమంలో ప్రవేశించిన మహిళలపైకి నాలుగునుండి ఆరు శాతం వరకూ ఉద్యోగాలు పెరిగాయి.

తరగతి గది శిక్షణ నందించే కార్యక్రమాలు మరియు ప్రాథమిక మరియు ప్రత్యేక ట్రేడ్లయందు పని అనుభవము, జీవననైపుణ్యాల తోడ్పాటు, ఉద్యోగ అన్వేషణ సహకారము, ఉపాధి లబ్ది అవకాశాల పెరుగుదలకు సంబంధించిన సలహా సేవలు, ప్రపంచములోని చాలా భాగాల్లో, గమనించదగ్గ రీతిలో లాటిన్ అమెరికా మరియు కరీబియన్ లో విజయవంతమయ్యాయి. ఈ కార్యక్రమాలు ప్రతికూలతల్లో ఉన్న పట్టణ యువతను, ప్రత్యేకించి యువతులను లక్ష్యంగా చేసుకొంటాయి. కొలంబియాలో, జోవెన్స్ ఎన్ యాక్షన్ కార్యక్రమాలు పూర్తిచేసుకొన్నమహిళల వేతనాలు సగటున 20%




© Sven Torfinn/PANOS

**47% మంది అత్యంత ధనికులతో పోలిస్తే, ఘనాలో, కేవలం 11% నిరుపేదలు అప్రెంటిస్ షిప్ లో చేర్చబడ్డారు**

పెరిగాయి. తరగతి గది శిక్షణ మరియు పని జరుగుతున్నప్పుడు శిక్షణల కలయిక ఫలితంగా శ్రమ విపణిలో డిమాండుకు తగ్గట్టుగా, విస్తృతమైన ఆ ఉపాధి కార్యక్రమాలను అనుసంధానం చేయడంతో వాటి నిర్ణీత ఉపాధికి అవకాశాలు కూడా పెరిగాయి. పెరూ లో, ప్రోజోవెన్  కార్యక్రమం, పని వెతుక్కొనే అవకాశాల్ని పురుషులకు 13% వరకూ, స్త్రీలకు 21% వరకూ మెరుగుపరచింది.

లాటిన్ అమెరికా దేశాలలో చాలా జోవెన్స్ కార్యక్రమాలను జాతీయ ప్రజా శిక్షణ సంస్థలతో అనుసంధానం చేయడమో లేదా ఆ సంస్థల స్థానంలో అలాంటి ఇతర సంస్థాగత వ్యవస్థలను, ఎంట్రా 21 లాగా ఏర్పాటు చేయడమో జరిగింది. అవి, ప్రతికూలతల్లో ఉన్న చాలా మంది యువతకు మంచి లక్ష్య నిర్దేశిత కార్యక్రమాలు ఉద్యోగ భవిష్యత్తును మెరుగుపరచగలవని చూపిస్తూ అరబ్ రాజ్యాలతో సహా ఇతర దేశాలకు మంచి ఉపయోగకరమైన నమూనాలను అందించగలిగాయి. అవి కొంత ఎక్కువ ఖర్చుతో కూడుకొన్నవి అయినప్పటికీ, సమర్థత గల చాలా కంపెనీలు అందులో పాలు పంచుకోవాల్సిన అవసరం ఉంటుంది. అది ఉదాహరణకు, సబ్-సహారన్ ఆఫ్రికా లోని కొన్ని భాగాల్లో సాధ్యపడదు, ఎందుకంటే అక్కడ నియత రంగంలోని ఉద్యోగుల సంఖ్య చాలా చిన్నది.

## ప్రతికూలతల్లో నున్న యువతకు ఫౌండేషన్ నైపుణ్యాలకు మించి

పట్టణ యువత ఇదివరకే ఫౌండేషన్ నైపుణ్యాలను కలిగియున్న చోట్ల, ప్రభుత్వాలు, ప్రత్యేకించి పెరుగుదలకు అవకాశమున్న చిన్న, మధ్యతరహా అనియత వ్యాపారాలలో బదిలీ చేయదగ్గ మరియు సాంకేతిక నైపుణ్యాలను లక్ష్యంగా చేసుకొని తోడ్పాటు శిక్షణను అందించాలి. సాంప్రదాయ అప్రెంటిస్ షిప్ లు అనియత రంగములో పెద్ద సంఖ్యలో పని చేస్తున్న యువతను చేరుకోవడానికి ఒక మార్గము. అవి తక్కువ ఖర్చుతో కూడుకొన్నవి, తక్షణ అనుభవాలకు సంబంధించినవై, తరచుగా ఉపాధికి కూడా దారి తీస్తాయి.

ఏది ఏమైనా, అప్రెంటిస్ షిప్ శిక్షణ అందరికీ సమానముగా ఉండేటట్లు నిర్ధారించుకోవడం ఇది చాలా ముఖ్యం. ఘనాలో, 47% ధనిక వర్గాలవారు అప్రెంటిస్ షిప్ శిక్షణ పొందగా, కేవలం 11% అతి పేద వర్గాలకు చెందిన యువత అప్రెంటిస్ షిప్ శిక్షణ పొందారు. అదే విధంగా, అప్రెంటిస్ షిప్ లు తరచుగా పురుషులకే ఎక్కువ అందుబాటులో ఉంటాయి, మహిళలు తీవ్ర ప్రతికూలతల్లో ఉంటారు.

సాంప్రదాయ అప్రెంటిస్ షిప్ లను బహుళ అప్రెంటిస్ షిప్ వ్యవస్థ లోనికి మార్చుటను లక్ష్యంగా చేసుకొన్న సంస్కరణలు 1990 మరియు 2000లలో బెనిన్ మరియు టోగోలతో సహా చాలా దేశాలలో రూపుదిద్దుకొన్నాయి. అవి సిద్ధాంతపర మరియు అభ్యాసపర శిక్షణలతో కూడినవి. ఈ విధానానికి ప్రభుత్వము, మరియు అనియత కార్మికులు మరియు చేతివృత్తిదారులకు ప్రాతినిధ్యము వహించే గ్రూపుల మధ్య అప్రెంటిస్ లను తీసుకోవడానికి సమ్మతిస్తున్నట్లుగా ఒక ఒప్పందము అవసర మవుతుంది. ఒకవేళ విజయవంతంగా అమలు చేసినట్లయితే, జాతీయ సాంకేతిక మరియు వృత్తిపర విద్య మరియు శిక్షణ వ్యవస్థలలో బహుళ అప్రెంటిస్ షిప్ వ్యవస్థ ఒక సమర్థవంతమైన మరియు సుస్థిరమైన ఒక భాగమవగలదు. ఉదాహరణకు బుర్కినా ఫాసోలో, సంస్కరించ బడిన అప్రెంటిస్ షిప్ ల ఖర్చులు, నియత శిక్షణ ఖర్చులలో మూడో వంతు మాత్రమే అయ్యాయి.

క్రమేపీ సాంప్రదాయ అప్రెంటిస్ షిప్ లను గుర్తించడం, వాటిని పూర్తిగా బహుళ అప్రెంటిస్ షిప్ వ్యవస్థలోనికి మార్పిడి చేయడం కంటే సులువైన విధాన ఎంపిక అవుతుందని, పరిమిత సంస్థాగత సామర్థ్యాలు గల కామెరూన్ మరియు సెనెగల్ దేశాల అనుభవాలు తెలియజేస్తున్నాయి. అనియత రంగములోని సంఘాలు మరియు వృత్తిదారుల సంస్థల సహకారముతో అటువంటి చొరవలను రూపొందించి అమలుపరచినట్లయితే, అవి సమర్థవంతంగా ఉండగలవు.

అప్రెంటిస్ లను దోపిడీకి గురికాకుండా రక్షించే నియంత్రణ కలిగిన నియత స్థితిని అలవరచుకోవడం సాంప్రదాయ వ్యవస్థల్లో ఉన్న ఒక సాధారణ పద్ధతి. దినసరి మరియు వారములోని పని గంటల పరిమితి, ఒక్కో విధమైన వృత్తికి ఇన్ని సంవత్సరాల శిక్షణ అనే నియంత్రణ, మరియు భద్రతా చర్యలు ఇందులోనికి వస్తాయి. అప్రెంటిస్ ల నైపుణ్యాలు మరియు పని అనుభవములను ఒక జాతీయ అర్హతా ప్రమాణాల వ్యవస్థ ద్వారా ధృవీకరించ గలిగితే, ఈ శిక్షణ యొక్క విలువ మరింతగా పెరిగి, వారి ఉద్యోగావకాశాలను మెరుగు పరచగలుగుతుంది.

స్వయం ఉపాధి అనేది జీవనోపాయపనికి మరొక మార్గము. అరబ్ రాజ్యాలు మరియు సబ్-సహారన్ ఆఫ్రికాలోని పట్టణ కేంద్రాలలోని చాలా మంది యువత దీనిని ఒక అనుకూలమైన ఎంపికగా భావిస్తారు. 2008లో, ఈజిప్ట్ నందు జరిగిన ఒక అధ్యయనం, 73% మంది యువత ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా ఉండడానికి ఇష్టపడుతున్నట్లుగా తెలిపింది. ఏది ఏమైనా, పారిశ్రామిక నైపుణ్యాలు, పేద పట్టణ యువతలో కొరవడ్డాయి.

శిక్షణార్థులలో ఫౌండేషన్ నైపుణ్యాలు, వ్యాపారాలను ప్రారంభించేందుకు అవసరమైన ఆస్తులతో సహా ఇతర విధాల మద్దతులు, కొత్తగా పొందిన నైపుణ్యాలతో దరఖాస్తు చేసుకొనే సామర్థ్యము లోపించినట్లయితే, ఔత్సాహిక పారిశ్రామిక శిక్షణల ప్రభావం తగ్గిపోయినట్లుగా బోస్నియా, హెర్జిగోవినా మరియు ఘనాల అనుభవాలు తెలియజేస్తున్నాయి.

ఔత్సాహిక పారిశ్రామిక శిక్షణ యొక్క శిక్షణాంశ క్రమణిక, ప్రతికూలతల్లో ఉన్న పట్టణ యువతను లక్ష్యంగా చేసుకొంది కాబట్టి, వారికి ప్రాథమిక అక్షరాస్యత మరియు సాంఖ్యిక నైపుణ్యాలతో కలిపిన శిక్షణ ఇచ్చి, వ్యాపారాన్ని ప్రారంభించ డానికి వనరుల్నిసమకూర్చగలిగితే, జీవితంలో సఫలత సాధించడానికి యువతకు ఒక చక్కని అవకాశం ఇచ్చినట్లవుతుంది.

## గ్రామీణ యువతకు నైపుణ్యాలు - పేదరికం నుండి తప్పించుకొనే ఒక మార్గము

*నేను దేశవాళీ యువకుణ్ణి. గ్రామీణ ప్రాంతాల్లో విద్యకు అంత శ్రద్ధ చూపలేదనే విషయం అందరికీ తెలుసు: కుటుంబాలు తమ పిల్లలు బడికి వెళ్ళడాన్ని ప్రోత్సహించవు. నాకు కోరిక ఉంది కాబట్టి నా అంతట నేను నేర్చుకోవడం మొదలు పెట్టాను. అయితే, ఒక విద్యార్థిగా ఎన్నో విద్యా వస్తువులు కావాలి. నేను వాటిని పొందలేను.*

– యువకుడు, ఇథియోపియా

పేదల్లో ఎక్కువ భాగం - 70%, లేదా ౹ బిలియన్ ప్రజలు ప్రధానంగా అల్ప మరియు కొంత మధ్యాదాయ దేశాలలోని గ్రామీణ ప్రాంతాల్లో నివశిస్తున్నారు. వారు, చిన్న తరహా వ్యవసాయము, సీజనల్ సాధారణ శ్రామికులు మరియు చిన్న చిన్న పరిశ్రమలలో తక్కువ వేతన సామర్థ్యాలతో పని చేస్తూ, ఎక్కువగా సబ్-సహారన్ ఆఫ్రికా మరియు దక్షిణాసియాలలో ఉంటున్నారు. ప్రపంచ జనాభా నా నాటికీ పెరుగుతూ, ఆహారానికి డిమాండు పెరుగుతున్నకొద్దీ,భూమి వనరుల కొరత పెరుగుతున్నకొద్దీ, నైపుణ్యాల అభివృద్ధి ప్రాముఖ్యత చాలా పెరిగిపోయింది. ఎందుకంటే, తద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని యువత వ్యవసాయములో కొత్త టెక్నాలజీలను అలవరచుకొని, వ్యవసాయేతర పనుల్లో కూడా మంచి అవకాశాలను అందుకో గలుగుతారు.

**టర్కీలో, 65% గ్రామీణ యువతులు దిగువ సెకండరీ విద్యను పూర్తి చేసుకోలేదు**

### గ్రామీణ ప్రాంతాల్లో, యువతులు యువకులకంటే ప్రతికూల పరిస్థితుల్లో ఉన్నారు

గ్రామీణ ప్రాంతాల్లోని చాలా మంది పేదయువత, ముఖ్యంగా యువతులలో ఫౌండేషన్ నైపుణ్యాల కొరత, యువతరాలను జీవనోపాయ పనిలోనికి వెళ్ళనీయకుండా అడ్డుపడుతోంది. జెండర్ వ్యత్యాసాలు మరీ ఎక్కువగా ఉన్న దేశాలలో ఎక్కువ మంది గ్రామీణులు తమ దిగువ సెకండరీ పాఠశాల విద్యను పూర్తి చేసుకోలేకపోతున్నారు. బెనిన్ , కామెరూన్, లైబీరియా మరియు సియర్రా లియోన్ లలో, 70% కు తక్కువగా ఉన్న యువకులతో పోలిస్తే, గ్రామీణ యువతులలో సుమారు 85% ఫౌండేషన్ నైపుణ్యాల కొరత ఉంది. మధ్యాదాయ దేశమైన టర్కీలో కూడా, గ్రామీణ జెండర్ వ్యత్యాసం ఎక్కువగా ఉంది. 36% ఉన్న యువకులతో పోలిస్తే, 65% యువతులు తమ దిగువ సెకండరీ పాఠశాల విద్యను పూర్తి చేసుకోలేదు (చిత్రం16).


మహిళలు కేవలం తక్కువ స్థాయి విద్య కలిగియుండటం మాత్రమే గాకుండా, వారి పేరున తక్కువ ఆస్తులు ఉండడం మరియు వారు వలస వెళ్ళే సామర్థ్యం లేకపోవడం జరుగుతోంది. వారు తరచుగా తక్కువ నైపుణ్యాలు గల పనులు చేసేలా వెనక్కి నెట్టబడుతూ ఉండడం వల్ల ఇతరులు వారిని పనుల్లోనికి తీసుకోలేకపోతున్నారు.

గ్రామీణ ప్రాంతాల్లోని యువతలో, ప్రత్యేకించి యువతులలో విద్యను మరియు నైపుణ్యాలను పెంచడం వల్ల, వారి అవకాశాలు పెరగడమే కాకుండా, వారి ఉత్పాదకత పెరిగి, వారి కుటుంబాలకు లాభం కలగడంతో పాటుగా దేశఆర్థికస్థితి మెరుగవుతుంది. గ్రామీణ చైనాలో, కనీస మాధ్యమిక విద్య కలిగి, వ్యవసాయేతర పనుల్లో ఉన్న వారి వేతనాలు గమనించదగిన హెచ్చు స్థాయిలో ఉన్నాయి.

ఫౌండేషన్ నైపుణ్యాలు గల గ్రామీణ యువత వ్యవసాయేతర పనిలో మంచి అవకాశాలను పొందుతారు. ఈ నివేదిక కోసం విశ్లేషణ జరిపిన

**చిత్రం 16: గ్రామీణ ప్రాంతాల్లో యువతులు చాలా మట్టుకు ఫౌండేషన్ నైపుణ్యాలను కలిగియుండరు**

యువత % (15 – 24 ఏళ్ళు) దిగువ సెకండరీ విద్య కంటే తక్కువ, జెండర్ వారీగా, ఎంపిక చేసిన దేశాల గ్రామీణ ప్రాంతాల్లో, ఇటీవలి సంవత్సరాలు




వనరు: యుఐఎస్ (2012ఎ).

ఎనిమిది దేశాలలో ఎంత ఉన్నత స్థాయి విద్య ఉంటే, అంతగా వ్యవసాయేతర ఉద్యోగాలు యువతకు లభిస్తాయి. అటువంటి పోకడలే మహిళలు మరియు పురుషులకు కూడా వర్తిస్తాయి. టర్కీలో, ప్రాథమిక విద్య గలవారు 40% తో, మరియు కనీసం సెకండరీ విద్యతోఉన్నవారు 64% తో పోల్చి చూస్తే చదువురాని వారిలో 23% మంది వ్యవసాయేతర కార్యక్రమాల్లో నిమగ్నమై ఉన్నారు.

**మాలవిలో ప్రాథమికపాఠశాలల్లో ఉన్నవారి కంటే, రెండో అవకాశం ఇచ్చినవారే మెరుగైన పనితీరును కలిగియున్నారు**


### *గ్రామీణ శిక్షణావసరాలను పరిష్కరించడం*

ఈ నివేదిక కోసం నలభై ఆరు దేశాల జాతీయ ప్రణాళికల్ని విశ్లేషించి చూస్తే, కేవలం సగం దేశాలు మాత్రమే గ్రామీణ పేదలకు అవసరమైన ప్రత్యేక శిక్షణ మరియు నైపుణ్యాలకు తమ జాతీయ ప్రణాళికల్లో చోటు కల్పించాయి. ఏది ఏమైనా, గ్రామీణ పేదల అవసరాలకు ప్రాధాన్యత నిచ్చిన దేశాలు, అవార్డుల పంట పండించుకొంటాయి. చైనాలో, 1970 లనుండి చిన్నకమతాల రైతుల ఉత్పాదకత మరియు వ్యవసాయేతర స్వయం ఉపాధిపై దృష్టి సారించగా అక్కడ దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారి సంఖ్య గణనీయంగా తగ్గింది. గ్రామీణ ప్రజల వ్యవసాయ మరియు వ్యవసాయేతర కార్యక్రమాల సంబంధిత నైపుణ్యాల శిక్షణతో కలగలిపిన ప్రాథమిక నైపుణ్యాలను అందించే రెండో అవకాశ కార్యక్రమాలకు కూడా తగు కృషి జరపాల్సియుంది.

జనాల పంపకము మరియు సంఖ్యలూ నిమగ్నమై ఉన్నందువల్ల గ్రామీణ ప్రాంతాల్లో యువత అందరూ ఫౌండేషన్ నైపుణ్యాలు పొందేలా నిర్ధారించుకోవడమనేది ఒక తీవ్రమైన సవాలు. ఏది ఏమైనా, వ్యాపారాలు మరియు వ్యవసాయంలో కొత్త సాంకేతిక అంశాలను అర్థం చేసుకొని వాటిని అమలులో పెట్టడానికి తగిన ప్రాథమిక నైపుణ్యాలు కొరవడితే గ్రామీణ ప్రాంతాల్లోని యువత శిక్షణ కార్యక్రమాలనుండి లబ్ది పొందలేరు. నియత ప్రాథమిక మరియు సెకండరీ పాఠశాల విద్య కవరేజిని విస్తరించడం మరియు గ్రామీణ వాతావరణానికి దానితో సంబంధాలను మెరుగుపరచడం అనేవి కీలక ప్రాధాన్యతలు.

85% జనాభా గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న మాలవిలో, ప్రాథమిక విద్యనుండి బయటకు రావడం ప్రారంభిస్తున్న దాదాపు సగం మంది పిల్లలకు ఒక రెండో అవకాశంగా నైపుణ్యాల శిక్షణ కార్యక్రమం గణనీయమైన విజయాన్ని సాధించింది. ఎప్పుడూ బడికి వెళ్ళని, లేదా బడి మానేసి గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న వారిని లక్ష్యంగా చేసుకొన్న ఈ కార్యక్రమం, సగం మంది పిల్లలను కోర్సుపూర్తి చేయునట్లుగానో లేదా ప్రాథమిక బడికి తిరిగి చేరుకొనేట్టుగానో చేయగలిగింది. విద్యార్థులు కూడా నియత పాఠశాల విద్యార్థుల వలెనే అక్షరాస్యత మరియు సంఖ్యా నేర్పులలో మంచి ఫలితాలను సాధించగలిగారు. చాలా పేద దేశాలలో పెద్ద సంఖ్యలో ఉన్న తక్కువ విద్య లేదా చదువురాని గ్రామీణ ప్రజల పట్ల కూడా ఇదేవిధమైన చొరవల అవసరం ఉంది.

యువతులు ఎదుర్కొంటున్న వివిధ నిర్దిష్ట ఇబ్బందులను పరిష్కరించడానికి కూడా తగు కార్యక్రమాలను నిర్వహించాల్సిన అవసరం ఉంది. ఈజిప్ట్ లో 2008 సం.లో 17 నుండి 22 ఏళ్ళ మధ్య వయసుగల 20% గ్రామీణ మహిళలు రెండేళ్ళకంటే తక్కువగా బడుల్లో ఉన్నారు. చాలామంది పెళ్ళి చేసుకొన్నారు. ఈజిప్ట్ లోని ఇశ్రాఖ్ అనే ఒక కార్యక్రమం, సామాజిక వాదనలను ప్రత్యక్షంగా చర్చించి పరిష్కరిస్తుంది. గ్రామీణ కుటుంబాలు, స్థానిక నాయకులు మరియు సమాజాలతో పని చేస్తూ వారికి అక్షరాస్యత మరియు సాంఖ్యిక నైపుణ్యాల వెనుక దాగియున్న సహేతుకతను బాలికల కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమాల ద్వారా వివరిస్తుంది. ఈ ఇశ్రాఖ్ కార్యక్రమం ద్వారా పదిమంది మొదటి పట్టభద్రుల పైకీ తొమ్మిదిమంది తమ ఆఖరి పరీక్షలలో ఉత్తీర్ణులయ్యారు.




అక్షరాస్యత, సాంఖ్యికత మరియు ఇతర నైపుణ్యాల తోసహ్ సూక్ష్మ ఋణాలు మరియు సామాజిక భద్రత కార్యక్రమాలపై పేద గ్రామీణ మహిళలకు శిక్షణ ఇస్తే వారు పేదరికము నుండి బయట పడే అవకాశాలు మెరుగవుతాయి. రెండు విజయవంతమైన ప్రయోగాలు: ఒకటి బంగ్లాదేశ్ లోని BRAC మరియు రెండోది ఆఫ్రికా లోని క్యాంఫెడ్ . BRAC పేద గ్రామీణ కుటుంబాలకు ఆవు వంటి ఆస్తిని ఇస్తుంది. దానివల్ల వారు జీవనాన్ని సాగించవచ్చు. అంతే కాకుండా పెట్టుబడులపై తగు లాభాలు పొందడానికి అది సూక్ష్మ ఋణాలు మరియు మార్కెటింగ్ విషయాలలో శిక్షణ కూడా ఇస్తుంది. ఫలితంగా, కుటుంబ సభ్యుల ఆదాయం దాదాపు మూడింతలయింది. క్యాంఫెడ్ పేద గ్రామీణ యుక్త వయసు బాలికలను లక్ష్యంగా చేసుకొని, వ్యాపార యాజమాన్య నైపుణ్యాలు, ఒక గ్రాంటు, సూక్ష్మ ఋణాలు మరియు సహచర తోడ్పాటును అందిస్తుంది. ఈ విధానంవల్ల ఆ యుక్త మహిళలు ఏర్పాటు చేసుకొన్న 90% వ్యాపారాలు లాభాల బాటన పయనించాయి.

### గ్రామీణ యువతకు అదనపు నైపుణ్యాలు తేవడం

గ్రామీణ ప్రాంతాల్లో పని కల్పించడం యువతను ఆకర్షించినట్లవుతుంది. ఫౌండేషన్లకు అతీతంగా వారికి శిక్షణనివ్వడం చాలా ముఖ్యం. దానివల్ల చిన్న కమతాల వాళ్ళు తమ వ్యవసాయ ఉత్పాదకతను బలోపేతం చేసుకొని, మరియు వ్యవసాయేతర కార్మికులు వారి వ్యాపారాలను మరియు ఆర్థిక నైపుణ్యాలనూ పెంచుకోవడానికి వీలవుతుంది.

వ్యవసాయ సంఘాలు చిన్న కమతాల వాళ్ళను నైపుణ్యాలు పొందేలా సహాయపడవచ్చు. అందువల్ల వారి మాటకు బలం చేకూరుతుంది. పొలం బడులు మరియు సహకార సంఘాలు రెండూ విజవంతమైనవిగా నిరూపితమయ్యాయి. కెన్యా, ఉగాండా మరియు యునైటెడ్ రిపబ్లిక్ ఆఫ్ టాంజానియాలలో, పొలం బడులు గణనీయమైన మార్పులకు దారి తీశాయి. ప్రత్యేకించి, తక్కువ స్థాయి అక్షరాస్యత గల వారికి ఈ విధానము ఎంతో ప్రయోజనాన్నిచ్చింది. మూడు దేశాల్లో సరాసరి ఒక్కో ఎకరంమీద పంట విలువ 32% వరకూ పెరిగింది, మరియు ఎటువంటి నియత విద్యలోనూ పాల్గొనని వారికి 253% పెరిగింది. ఆదాయము సరాసరి 61% పెరగగా, గతంలో ఎప్పుడూ బడికి వెళ్ళని యజమాని ఉన్న కుటుంబాల్లో 224% పెరిగింది.

ఉత్పత్తిదాయకమైన నేర్పరితనాన్ని పెంపొందించుకొనేందుకూ, కొత్త నైపుణ్యాలను ప్రయోగాత్మకంగా ఉపయోగించుకొనేందుకూ రేడియో మరియు వీడియో ద్వారా వాటిని ప్రదర్శించడం ఒక సమర్థవంతమైన పద్ధతి. సమాచార సాంకేతిక పరిజ్ఞానము నుపయోగించి ప్రత్యేకించి పెద్ద సంఖ్యలో ప్రతికూలతల్లో ఉన్న రైతుల కొరకు బుర్కినా ఫాసో, ఇండియా మరియు నైజర్ లలో చేసిన ప్రయోగాలు ఎంతో గొప్ప ప్రయోజనాలను ఇచ్చాయి.

వ్యవసాయేతర పనులకు సృజనాత్మక శిక్షణ కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో యువత నిలిచియుండేలా ప్రోత్సహించ గలుగుతాయి. దేశవాళీ యువతతో సహ్ ప్రతికూలతల్లో ఉన్న యువతను లక్ష్యంగా చేసుకొని అమలవుతున్న వివిధ ఔత్సాహిక పారిశ్రామిక కార్యక్రమాలు మరియు సూక్ష్మఋణ నైపుణ్యాలు, లాటిన్ అమెరికా లోని గ్రామీణ ప్రాంతాల్లో విరివిగా అభివృద్ధి చెందాయి. వాటిల్లో పలు కార్యక్రమాలు మనసుకు హత్తుకొనే ఫలితాలను ఇచ్చాయి.

మెక్సికోలో, JERFT కార్యక్రమం (గ్రామీణ యువ ఔత్సాహిక పారిశామికవేత్తల కార్యక్రమం మరియు భూమి నిధి] యువతకు భూమి అందుబాటు కొరత మరియు కొత్త తరం గ్రామీణ ఔత్సాహిక పారిశామికవేత్తల సమస్యల గురించి చర్చించడానికి 2004లో ప్రారంభమయింది. ఈ కార్యక్రమం, లబ్దిదారులు సుస్థిరమైన, లాభదాయకమైన వ్యవసాయ వ్యాపారాలను ప్రారంభించడానికి దేశీయ గ్రూపులను లక్ష్యంగా చేసుకొంది. ఒక ఏడాది లోపుననే లబ్దిదారులు తమ ఆదాయాలను ఐదింట ఒక వంతును పెంచుకోగలిగారు.

వ్యవసాయంలోనైనా కాకున్నా, స్థానిక సందర్భాన్ని బట్టి స్థానిక ప్రాంతములోని నైపుణ్యాలలోని స్పష్టమైన లోపాలను సరిచేసి శిక్షణను అలవరచుకోవడం తప్పనిసరి. అంతర్జాతీయ కార్మిక సంస్థ రూపొందించిన గ్రామీణ ఆర్థిక సాధికారత శిక్షణ [TREE], వివిధ ఖండాలలోని వైవిధ్య పరిస్థితుల్లోని శ్రమ విపణి డిమాండుకు తగ్గ సరఫరాను అందించడంలో సహాయపడటానికి ఈ పద్ధతిని విజయవంతంగా తీసుకెళ్ళింది. బంగ్లాదేశ్ లో, మహిళలు గృహసామగ్రి మరియుకంప్యూటర్ మరమ్మత్తుల వంటి సాంప్రదాయేతర వ్యాపారాలలో ప్రవేశించేందుకు ఇది సహాయపడింది. ఈ విధానము సాంకేతిక మరియు వ్యాపార మిశ్రితమై జెండర్ సమస్యలు మరియు జెండర్ సున్నితత్వంపై శిక్షకుల కుటుంబాలు, సమాజాలు మరియు భాగస్వామ్య సంస్థలకు శిక్షణ నందించింది.

**సబ్-సహారన్ ఆఫ్రికాలోని వ్యవసాయ క్షేత్ర పాఠశాలలు, తక్కువ చదువు ఉన్న రైతులకు ప్రయోజనాన్ని కలిగిస్తున్నాయి**

# యువత నైపుణ్యాలు: మెరుగైన భవిష్యత్తుకు మార్గాలు




యువతకు నైపుణ్యాల అభివృద్ధికై మద్దతు చర్యలను అత్యవసరంగా చేపట్టాల్సిన అవసరం ఉంది. ఈ నివేదిక అలా తీసుకోవాల్సి యున్న ముఖ్యమైన పది చర్యలను గుర్తించింది. వీటిని ఆయా దేశ పరిస్థితులకు అవసరాలకు అనుగుణంగా చేపట్టి క్రమబద్ధీకరించవచ్చు.

### 1 ఫౌండేషన్ నైపుణ్యాలు తక్కువగా లేదా అవి లేనివారికి విద్యకై రెండో అవకాశాన్ని ఇవ్వడం

అల్ప మరియు దిగువ మధ్యాదాయ దేశాలలో ప్రాథమిక విద్యను పూర్తి చేయని 200 మిలియన్ల మంది యువతకు విద్యకై మంచి సమన్వయముతో, తగినన్ని నిధులు ఉండే కార్యక్రమాలతో కూడిన రెండో అవకాశమును చాలా పెద్ద ఎత్తున చేపట్టాల్సియుంది. సాయమునందించు దాతల మద్దతుతో, ప్రభుత్వాలు దీనిని ఒక ప్రాధాన్యతగల విధానముగా తీసుకొని, ఫౌండేషన్ నైపుణ్యాలు లేకుండా గణనీయమైన పెద్ద సంఖ్యలో ఉన్న యువత సంఖ్యను తగ్గించగల లక్ష్యాలను నిర్దేశించే విధాన నిర్ణయంగా తమ విద్యా వ్యూహ ప్రణాళికల యందు చేర్చాలి. విద్యకు రెండో అవకాశం అవసరమై యున్న ప్రతికూలతల్లో ఉన్న యువత యొక్క సంఖ్యను గుర్తించి, దాని ఆధారంగా బడ్జెట్ కేటాయింపులను జాతీయ బడ్జెట్ ముందస్తు సూచికల్లో చేర్చవలసియుంటుంది.



© Sven Torfinn/PANOS

### 2 దిగువ సెకండరీ పాఠశాలకు ఉన్న అడ్డంకులను తొలగించుకోవడం

ఫౌండేషన్ నైపుణ్యాలు లోపించియున్న పెద్ద సంఖ్యలో గల యువత, ప్రతికూలతల్లో ఉన్న పిల్లలు మరియు యుక్తవయస్కులు కనీసం దిగువ సెకండరీ స్థాయి వరకైనా చదువుకొని ముందుకు పురోగమించకుండా చేస్తున్న అడ్డంకులను తొలగించే చర్యలను ఆయా దేశాలు చేపట్టాల్సిన అవసరం ఉంది. స్కూలు ఫీజులరద్దు, లక్షిత ఆర్థిక మద్దతు అందజేత, ప్రాథమిక పాఠశాల నుండి దిగువ సెకండరీకి అనుసంధానం చేయడం, కీలక నైపుణ్యాలు పొందునట్లు గా అందరు పిల్లలను తీర్చిదిద్దగల సమగ్ర పాఠ్యాంశ క్రమణికను రూపొందించడం, గ్రామీణ ప్రాంతాల్లో తగినన్ని ప్రభుత్వ పాఠశాలలు అందుబాటులో ఉండేలా చూడడం మొదలైన ముఖ్య చర్యలు దిగువ సెకండరీ పాఠశాల అందుబాటును మెరుగుపరచగలవు.

అందరు యువత 2030 నాటికలా దిగువ సెకండరీ పాఠశాల నుండి ప్రయోజనం పొంది, ఆమోదించదగ్గ నాణ్యతగల సార్వత్రిక దిగువ సెకండరీ విద్యకు వెళ్ళేదాన్ని లక్ష్యంగా చేసుకొని ప్రాపంచిక లక్ష్యాలను నిర్దేశించుకోవాల్సి యుంది. దీర్ఘకాలిక విద్యాప్రణాళికలు ఈ లక్ష్యసిద్ధికై తగు ఆర్థిక వనరుల్ని సమకూర్చుకొని తగు వ్యూహాలను రూపొందించుకోవాలి.

### 3 ఎగువ సెకండరీ విద్యను ప్రతికూలతల్లో ఉన్న వారికి మరింతగా అందుబాటులో తేవడం మరియు పనికి దానితో గల సంబంధాన్ని మెరుగుపరచడం

శ్రమ విపణి యొక్క అవసరాలకు తగ్గట్టుగా ఉన్న నైపుణ్యాలతో ఎగువ సెకండరీ విద్య మలచబడాలి. మొదటగా , సాంకేతిక మరియు వృత్తిపరమైన మరియు సాధారణ సబ్జెక్టుల మధ్య, సబ్జెక్టును ఎంచుకొనే సౌలభ్యాన్ని అందించి దానిని పని ప్రదేశానికి అనుసంధానించగల సమతుల్యతను సాధించాలి.

రెండవదిగా, సమస్యలను పరిష్కరించ గల సామర్థ్యము, మరియు సమాచార సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుకొనే నేర్పు విద్యార్థులలో మరింతగా వృద్ధి పరచునట్లుగానూ, అంతకంతకూ టెక్నాలజీ మీద ఆధారపడుతున్న శ్రమ విపణిలో అవసరమై యున్న నైపుణ్యాలను అభివృద్ధి పరచుకొనేట్లుగానూ, సెకండరీ పాఠశాల యొక్క పాఠ్యాంశ క్రమణికా సంస్కరణలు దృష్టిని లగ్నం చేయాలి.

మూడోదిగా, సెకండరీ విద్య నుండి బయటకు వచ్చే ప్రమాదములో ఉన్న విద్యార్థులకు సౌలభ్యకరమైన అవకాశాలను అందించాలి. . ప్రతికూలతల్లో ఉన్న యువత యొక్క నేర్చుకొనే అవసరాలను తీర్చడానికి దూర విద్యా కేంద్రాలను ఏర్పాటు చేయాలి. మళ్ళీ చదువులో ప్రవేశించడాన్ని ప్రోత్సహించే రీతిలో, ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నేర్చుకొన్న విద్యకూ మరియు పొందిన నైపుణ్యాలకూ తగిన గుర్తింపు నివ్వాలి, లేదా పని ప్రదేశములో గుర్తింపు పొంద దగ్గ సెకండరీ అర్హతా పత్రాలను అందించాలి.

### 4 పేద పట్టణ యువతకు మంచి ఉద్యోగాలకై నైపుణ్యాల శిక్షణను అందుబాటు చేయడం

సాంప్రదాయ అప్రెంటిస్ షిప్ వ్యవస్థను పటిష్టం చేయడానికి ప్రజాకార్యక్రమాలు,వృత్తి శిక్షకులచే శిక్షణను బలోపేతం చేస్తూ, అప్రెంటిస్ లు పనిచేసే పరిస్థితుల్ని మెరుగు చేస్తూ, పొందిన నైపుణ్యాలను ఒక జాతీయ అర్హతా ప్రమాణ సంస్థ ద్వారా ధృవీకరించునట్లుగాచేయాలి. సాంప్రదాయ అప్రెంటిస్ షిప్ ల భావ సమ్మతాన్ని మెరుగుపరుస్తూనే, అటువంటి విధానాలు ప్రస్తుత వ్యాపార మరియుపారిశ్రామిక ప్రమాణాలకు దీటుగా నిలబడ గలిగేటట్లుగా నిర్ధార పరచుకుంటూ అప్రెంటిస్ లు మంచి వేతనం పొందే ఉద్యోగాలు వారికి అందుబాటులో ఉండేటట్లుగా చూసుకోవాల్సిన అవసరం ఉంది.

ఏ వ్యూహమైనా, మంచి వృత్తిదారులు కావాలనుకొనే యువతకు నైపుణ్యాల శిక్షణను అందించగలగాలి, అయితే అంతటితో ఆగకుండా ముందుకు కొనసాగాలి. విజయవంతంగా వారి నైపుణ్యాల నుపయోగించి వ్యాపారాలు ప్రారంభించడానికై యువతకు నిధుల అందుబాటును సులభతరం చేయాలి.

### 5 పాలసీలను కార్యక్రమాలను నిర్లక్ష్యం చేయబడ్డ గ్రామీణ ప్రాంతాల్లోని యువతకు గురి పెట్టడం

ఉత్పాదకత మెరుగుపడడానికి ఉపకరించే వ్యవసాయ మెళుకువల తో సహా ఫౌండేషన్ నైపుణ్యాలను పొందడానికై చాలా మంది గ్రామీణ యువతకు రెండో అవకాశాన్ని కల్పించాలి. పొలం బడులు, మరియు రైతుల స్థానిక అవసరాలను తీర్చేందుకు ఏర్పాటు చేసుకొన్న సహకార సంఘాల ద్వారా శిక్షణ లాంటివి ప్రత్యేకంగా విజయవంత మయ్యాయి. చాలా మంది గ్రామీణ యువత కూడా వ్యవసాయ క్షేత్రాలకు బయట పని చేస్తూ ఉన్నందున, పారిశ్రామిక విషయాలపైనా మరియు ఆర్థిక యాజమాన్యము మీదా శిక్షణ ఇవ్వగలిగితే వారికి అవకాశాలు విస్తృతమవుతాయి. వ్యవసాయ భూములు లభించడం అరుదవుతున్న ఈ రోజుల్లో గ్రామీణ ప్రాంతాల్లోని యువత అక్కడే స్థిరపడాలంటే, వారిని ఈ విధంగా ప్రోత్సహించి అవకాశాలను అందించడం చాలా ముఖ్యం.

### 6 నైపుణ్యాల శిక్షణను అతి పేద యువతకు సామాజిక రక్షణగా అనుసంధానించడం

ఉత్పాదక ఆస్తుల బదిలీ వంటి సూక్ష్మ ఋణాలు లేదా సామాజిక రక్షణా కార్యక్రమాలను, ప్రాథమిక అక్షరాస్యత మరియు సంఖ్యా పరిజ్ఞానము మరియు జీవనోపాధి నైపుణ్యాల శిక్షణతో మిశ్రమం చేయడం వల్ల యువతను పేదరికంలో బంధించివేసే ప్రతికూలతల యొక్క బహుముఖరూపాలను విజయవంతంగా ఎదిరించడానికి సహాయపడినట్లవుతుంది.

### 7 ప్రతికూలతల్లో ఉన్న యువతుల శిక్షణావసరాలను ప్రాధాన్యతీకరించడం

యువతులు ఎదుర్కొంటున్న ప్రతికూలతలకు సంబంధించిన బహుముఖ కారణాలను ప్రధానాంశాలుగా చేసుకున్న లక్ష్యిత కార్యక్రమాలు సమర్థవంతమైనవిగా ఋజువయ్యాయి. యువతులకు సూక్ష్మ ఋణ సదుపాయము మరియు జీవనోపాధి ఆస్తులను అందించి, వారి పెట్టుబడులు ఆర్జన మొదలు పెట్టేవరకూ ఈ ఆస్తుల వల్ల మంచి లాభాలను పొందగలిగే నైపుణ్యాలతో సహా సహాయ ధనమును అందించాలి. అది, వారి స్వంత వనరులపై గొప్ప నియంత్రణ నిచ్చి వారి కుటుంబాలు మరిన్ని ప్రయోజనాలు పొందే మార్గాలను చూపిస్తుంది.


© Jon Yamamoto/UNESCO

### 8 యువతకు అవకాశాల పెంపునకై సాంకేతికత సామర్థ్యాలను కవచముగా చేయడం

పెద్ద సంఖ్యలో ఉన్న యువతకు నైపుణ్యాల శిక్షణ ఇచ్చేందుకై సమాచార సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించవచ్చు. కనీసం రేడియో వంటి ప్రాథమిక టెక్నాలజీ కూడా ప్రత్యేకించి మారుమూల గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఇచ్చే నైపుణ్యాల శిక్షణలో ఎంతో ముఖ్యమైన పాత్ర పోషించవచ్చు. యువతకు శిక్షణ అవకాశాలను పెంచేందుకు అటువంటి పద్ధతులను మరింతగా అన్వేషించాలి.

### 9 నైపుణ్యాల కార్యక్రమాల డేటా సేకరణ మరియు సమన్వయాన్ని బలోపేతం చేయడం ద్వారా ప్రణాళికల మెరుగుదల

ప్రభుత్వ నాయకత్వము నైపుణ్యాల శిక్షణ మరియు అనుబంధ కార్యక్రమాలలో పాల్గొంటున్న వివిధ రీతుల పాత్రధారుల సమన్వయంతో వారు జాతీయ ప్రాధాన్యతల్లో ప్రతిబింబించునట్లుగా అత్యంత ప్రతికూలతల నెదుర్కొంటున్న యువతనులక్ష్యంగా చేసుకొని పని చేయడం చాలా ముఖ్యం. అలా చేయడం వల్ల చేసే ప్రయత్నాలు విడగొట్టబడకుండా మరియు మరోసారి చేయకుండా అందరికీ సమానావకాశాలులభిస్తాయి.

జాతీయ ప్రభుత్వాలు మరియు అంతర్జాతీయ సమాజమూ నైపుణ్యాల అభివృద్ధి కార్యక్రమాల అందుబాటును పర్యవేక్షణ చేయడానికీ మరియు మరింత సమర్థవంతంగా ప్రణాళికలు రూపొందించడానికీ మరింత మెరుగైన, ఎక్కువ డేటా అవసరం ఉంది. యునెస్కో గణాంకాల సంస్థకు నివేదించడానికి దిగువ మరియు ఎగువ సెకండరీ విద్యకు సంబంధించిన మెరుగైన సమాచారం అవసరం. బడి మానేసినవారు, పూర్తిచేసినవారు, తీసుకొన్న సబ్జెక్టులు,సాంకేతిక మరియు వృత్తిపర అంశాల పాఠ్యాంశాలు జెండర్ పరంగా సబ్జెక్టుల ఎంపిక మొదలగు డేటా ఉండాలి.

నైపుణ్యాల అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి, నిర్ణీత పాఠశాల వ్యవస్థకు మించి రెండో అవకాశ కార్యక్రమాలు మరియు సాంప్రదాయ అప్రెంటిస్ షిప్ ల వంటి మెరుగైన డేటా కూడా శ్రమ విపణి సమాచారముతో అనుసంధానం చేయడానికి అవసరమవుతుంది. ఈ విషయంలో నిష్ణాతులైన అంతర్జాతీయ కార్మిక సంస్థ (ILO) జాతీయ ప్రభుత్వాలనుండి అటువంటి డేటాను సేకరించి వినిమయం చేసే బాధ్యతను తీసుకోవచ్చు. అంతర్జాతీయ సమాజము కూడా ఇటీవలి అభివృద్ధికర పరిణామాల మీద యువత మరియు వయోజనుల నైపుణ్యాలపై మరింత మెరుగైన పద్ధతి ప్రకారము కొలబద్దలను రూపొందించాలి.

యువతను, ముఖ్యంగా ప్రతికూలతల్లో ఉన్న వారిని ప్రణాళికల్లో పాలుపంచుకొనేలా చేయడం, ఇబ్బందులను గుర్తించడానికి మరియు తగిన పరిష్కారమార్గాలను కనుగొనడానికీ చాలా ముఖ్యం అవుతుంది. ప్రభుత్వాలు కూడా పనిప్రదేశాల్లో నైపుణ్యాల మెరుగుదల ప్రయత్నాలకు వ్యాపారులు మరియు ట్రేడ్ యూనియన్ల వారితో మరింత దగ్గరగా పని చేయాల్సిన అవసరం ఉంది.


© Sven Torfinn/PANOS

### 10 ప్రతికూలతల్లో ఉన్న యువత శిక్షణావసరాలకు వివిధ మార్గాలనుండి అదనపు నిధుల సమీకరణ

ముఖ్యంగా పేద దేశాలలో, వనరుల కోసం యువత అందరూ కనీసం దిగువ సెకండరీ పాఠశాల వరకైనా చదువును కొనసాగించి విద్యలో మంచి పునాదిని పొందేటట్లుగా రూఢిపరచుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. జాతీయ ప్రభుత్వాలు మరియు సాయమందించు దాతలు, మరింత పెద్ద మొత్తంలో రెండో అవకాశాలకు మద్దతునిచ్చే అంశం పై అదనపు నిధులు కనుగొనడానికి తగు ప్రాధాన్యత నివ్వాల్సియుంది. అభివృద్ధి చెందుతున్న దేశాల విద్యార్థులు దాతల దేశాల్లోచదువుకొనేందుకు గాను స్కాలర్ షిప్పులకూ మరియు విద్యార్థి ఖర్చులకూ ప్రస్తుతం దాతలు ఖర్చు చేస్తున్న US$3.1 బిలియన్ యుఎస్ డాలర్లలో కొంత మొత్తాన్ని పున: కేటాయింపులు జరిపితే, యువత అందరూ దిగువ సెకండరీ పాఠశాల విద్యను పూర్తి చేసుకొనేలా నిర్ధారించుకో వడానికి అవసరమైన US$8 బిలియన్ల యుఎస్ డాలర్లకు కొంతలో కొంత సాయం చేసినట్లవుతుంది.

ప్రతికూలతల్లో ఉన్న యువతకు నైపుణ్యాల అభివృద్ధి కార్యక్రమాలకు వారి ఫౌండేషన్ల ద్వారా మద్దతును ఇవ్వడానికి ప్రైవేటు రంగము ముందుకు రావాల్సియుంది. అయితే అటువంటి మద్దతు భారీ మొత్తాలలో అందుబాటులో ఉంచుతూ మరియు జాతీయ ప్రాధాన్యతలను చాలా దగ్గరగా సమన్వయం చేసుకుంటూ ఇవ్వాలసియుంది.

ప్రభుత్వాల నుండి మరియు సాయము నందించే దాతల నుండి మరియు ప్రైవేటు రంగము నుండి వచ్చే వనరులను కలగలిపిన శిక్షణ నిధులు, అనియత రంగములో ఉన్న వారితో సహా ప్రతికూలతల్లో ఉన్న యువతను చేరుకోవడంలో కొంత విజయాన్ని సాధించాయి. అంతే కాకుండా ప్రభుత్వాలు, చిన్న తరహా ఉత్పత్తి సంస్థలు, దాతలు, ట్రేడ్ యూనియన్లు, యువజన సంఘాలు మరియు శ్రద్ధాసక్తులు ఉన్న ఇతరుల సమన్వయముతో ఈ నిధులకు అదనంగా మరిన్ని ఆర్థిక వనరుల్ని సమీకరించదగిన అవకాశాలు మెండుగా ఉన్నాయి.

# యువత మరియు నైపుణ్యాలు
# విద్యను పనికి పెట్టడం

*‘అందరికీ విద్య భౌగోళిక పర్యవేక్షణా నివేదిక’* యొక్క పదియవ సంచిక, యువత అందరూ జీవితంలో శ్రేయస్కరంగా ఉండడానికి తగు నైపుణ్యాలను కలిగియుండేలా నిర్ధారించుకోవడం ఎంతగా ప్రాధాన్యమో తెలియజేస్తుంది. నివేదికలో తెలియబరచినట్లుగా, ఏది ఏమైనా, ప్రపంచం మొత్తం మీద ఈ తరంలో సుమారుగా 200 మిలియన్ల యువత వారికి అవసరమైన నైపుణ్యాలను పొందకుండానే బడి మాని వేస్తున్నారు. వారిలో చాలా మంది పట్టణ పేదరికంలోనో లేదా మారుమూల గ్రామీణ సమాజాల్లోనో, మరియు ప్రత్యేకించి యువతులు, ఉపాధి లేక, లేదా అతి తక్కువ వేతనాలతో బతుకులు వెళ్ళదీస్తున్నారు. వారి సామర్థ్యాలను సాధించుకోవడానికి వారికి రెండో అవకాశాన్ని ఇవ్వాల్సియుంది.

*యువత మరియు నైపుణ్యాలు:* ‘విద్యను పనిలో పెట్టడం’ అనే అధ్యాయం, యువత ఆత్మవిశ్వాసముతో ప్రపంచాన్ని పలకరించేలా వారికి ఒక మంచి జీవితాన్ని ప్రారంభించేందుకు ప్రభుత్వాలు ఎలా చొరవ చూపాలో వివరిస్తుంది. అందరికీ విద్య లక్ష్యాలను సాధించడానికి, ప్రస్తుతం ఉన్న నిధుల స్థితిని తెలియజేస్తూ, ప్రభుత్వాలు, దాతలు మరియు ప్రైవేటు రంగాలు కొత్తవనరుల్ని ఎలా సమీకరించుకోవాలో, వాటిని సమర్ధవంతంగా వినియోగించుకోవడానికి తాము ఎలాంటి పాత్ర పోషించాలో కూడా ఇది గుర్తిస్తుంది.

200 కంటే ఎక్కువ దేశాలు మరియు ప్రాంతాలలో అందరికీ విద్య లక్ష్యాలయిన ఆరింటినీ ఈ నివేదిక పర్యవేక్షణ చేస్తుంది. పురోగతి నిలకడగా ఉండటం వల్ల లక్ష్యాలను 2015 గడువులోగా చేరుకోవడానికి తగు ఆఖరి ఒత్తిడిని పెంచడం యొక్క అత్యవసరాన్నికూడా ఇది నొక్కి చెబుతోంది.

*“అందరికీ విద్య భౌగోళిక పర్యవేక్షణా నివేదిక”* లోని ఆధార సహిత విశ్లేషణ, విద్య విధాన నిర్ణేతలకూ, అభివృద్ధి కాముకులకూ, పరిశోధకులకూ, మీడియాకూ, మరింత శ్రేయోదాయకమైన మరింత సమానత్వమైన ప్రపంచాన్ని సాధించగల విద్య యొక్క మహత్తర శక్తి పట్ల శ్రద్ధాసక్తులు ఉన్న ప్రతి యొక్కరికీ ఆవశ్యకమైన సాధనంగా ఉపకరిస్తుంది.

*[నా అప్రెంటిస్ షిప్ లో ], నేను సెంటరుకు కంప్యూటర్ మరమ్మత్తులు నేర్చుకోవడానికి వెళతాను. ఆ సెంటరులో ఉన్నప్పుడు నేను చదివి, అభ్యాసం చేసి సర్టిఫికెట్ తెచ్చుకొన్న తర్వాత నేరుగా పని చేయగలను. నేను థియరీ మాత్రమే కాదు, ప్రాక్టీసు మరియు కంప్యూటర్ విడిభాగాలు అమర్చడం మరమ్మత్తులు చేయడం నేర్చుకొన్నాను.*

– యువకుడు, వియత్నాం

*నాకు ఎవరైనా బాగా చదువుకొన్న మంచి మార్గదర్శి లభించి, నాకు ఇష్టమైన వృత్తియందు మెరుగైన అవగాహనను కల్పించగలిగినట్లయితే, నేను తప్పకుండా మార్పు తేగలను. ఎవరైనా నాకు తగు పని మొదలు పెట్టగల నైపుణ్యాలను అందించగలిగితే, నాకు తెలుసు, నేను నా లక్ష్యాలను సాధించగలను.*

– యువతి, ఇథియోపియా

*కాలేజీలు మరియు స్కూళ్ళలోనూ, కేవలం ఒకరోజున బయటికి విడుదలచేసి ఏదో ఒక పని చేసి రవ్వంత అనుభవాన్ని సంపాదించుకోమంటే సరిపోదు. వారు అంతకంటే ఎక్కువ చేయాలి. బడిలో రెండు రోజులు, పనిలోమూడు రోజులు ఇలా చదువూ పనీ రెండింటినీ నేర్పి సమతూకం చేయాలి. ఆ విధంగా మీరు బడిలో ఉండాలి, మీకు కావాల్సిన దాన్నిమీరు నేర్చుకోవాలి, బయటకు వెళితే కొంత అనుభవం గడించడానికి వెళ్ళాలి.*

– యువతి, యునైటెడ్ కింగ్ డమ్

*విద్య కొరత ఉంది కాబట్టి మేము ఉద్యోగాలు సంపాదించుకోలేము మరియు మా జీవితాలను మెరుగుపరచుకోలేము . మాకు ఎదుగుదల లేదు.*

– యువకుడు, ఇండియా

*నేను నా విద్యను పూర్తి చేసుకోకపోయినప్పటికీ, నాకు మరో అవకాశం కావాలి. మేము పని చేసి దేశానికి కొంత మంచి చేయాలి.*

– యువతి, ఈజిప్ట్

*నేను మరొకరికంటే పై స్థాయిలో ఉండాలంటే, నేను చదువుకుంటూనే ఉండాలి, అయితే, ఆర్థిక కారణాల వల్ల నేను చదుకుంటూ ఉండలేను. నేను భారంగా మారకుండా బడిమానేసి నా కోసమైనా నేను సంపాదించాలనుకున్నాను, కానీ నాకు ఉద్యోగం దొరకలేదు- నేను ఎలా చదువుకుంటూనే ఉండగలను?*

– యువకుడు, మెక్సికో

UNESCO
United Nations Educational, Scientific and Cultural Organization
యునెస్కో ప్రచురణ

EFA GMR
EDUCATION FOR ALL GLOBAL MONITORING REPORT

9 789231 042409

www.unesco.org/publishing
www.efareport.unesco.org